తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
27.2.2024 మంగళవారం | సంపుటి : 10 సంచిక : 228 | పేజీలు : 12 వెల : రూ. 4/-
Follow :
తెలంగాణ Simultaneously Published from Karimnagar & Hyderabad. ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్











# 6 గ్యారంటీలపై చర్చకు సిద్ధమా?

## భారాస, భాజపాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

- గత సర్కారులో వందేళ్లలో పూడ్చనంత విధ్వంసం జరిగింది
- అభివృద్ధి పేరుతో అప్పుల ఊబిలోకి తెలంగాణ
- మేడిగడ్డను ఎలా బాగుచేస్తారో ఇప్పటికీ చెప్పని బీఆర్ఎస్ నేతలు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్‌బ్యూరో, ఫిబ్రవరి26 (జనంసాక్షి) :**
గత బిఆర్ఎస్ సర్కార్ తన పదేండ్లలో ఎన్నడూ లేనంతగా వందేళ్ల విధ్వంసం చేసిందని ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ నష్టాన్ని పూడ్చే ప్రయత్నంలో కసరత్తు చేస్తున్నామని అన్నారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం లో మాట్లాడుతూ.. 'మనం బ్యాంకులకు కట్టాల్సిన అప్పే రూ.70వేల కోట్లు ఉంది. మిగలు రాష్ట్రాన్ని అప్పుల సంక్షోభంలోకి నెట్టారు. ధనదాహానికి బలైన ప్రాజెక్టులను ఏం చేయాలో అర్థం కావడంలేదు. కుంగిన మేడిగడ్డను ఎలా బాగు చేయాలో సలహా ఇవ్వరు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనపై అసెంబ్లీలో ప్రత్యేక సమావేశాలు పెడ్తాం.. చర్చించేందుకు బిఆర్ఎస్ నేతలు సిద్ధమా? అని సవాల్ చేశారు. . గత ప్రభుత్వ తప్పిదాలను ప్రజలకు వివరిస్తున్నాం. ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. బిఆర్ఎస్, బిజెపి కలిసి కాంగ్రెస్ పై దాడి చేస్తున్నాయి. స్వార్థం కోసం బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని వారి విమర్శలను బట్టి అర్థం

» మిగితా 2లో

## సింగరేణి కార్మికులకు రూ.కోటి బీమా ప్రారంభం



- బ్యాంకులతోనూ ఎంఓయూ చేసుకున్నాం
- గత పదేళ్లలో కార్మికులకు సరైన న్యాయం జరగలేదు
- సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

2

## “ రైతు బంధు అందువల్లే ఇవ్వట్లేదు

రైతు బంధు సమయానికి ఇవ్వాలని ఉన్నా ప్రభుత్వ ఉద్యోగుల జీతాల కోసం ఆలోచిస్తున్నాం. తండ్రి కొడుకులు, మామ అల్లుళ్లు తప్ప వాళ్ల ఆరోపణలు ఎవరు సమర్థించడం లేదు. వాళ్ల పార్టీ లీడర్లు ఎవరూ వీరి మాటలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. నియామకాల విషయంలో మా ప్రభుత్వం పూర్తి బాధ్యతగా ఉంది. మాజీమంత్రి హరీష్ రావు సన్నాసి లాగా మాట్లాడుతున్నారు. స్టాప్ నర్సు, పోలీస్ శాఖ, సింగరేణిలో కారుణ్య నియామకాలపై మా సర్కార్ తగిన నిర్ణయం తీసుకుంది. దూలం లాగా పెరిగిన హరీష్‌కు దూడకు ఉన్న మెదడు కూడా లేదు" అని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

## నిర్దేశిత లక్ష్యంతో పన్ను వసూలు చేయాలి

### నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణా అరికట్టాలి

- వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ శాఖకు సొంత భవనాలు ఉండాలి
- సమగ్రమైన ఇసుక విధానంతో అక్రమాలను అడ్డుకోవాలి
- గనుల శాఖ విధించిన జరిమానాలు వసూలు చేయాలి
- ఏళ్లుగా తిష్టవేసిన అధికారులను బదిలీ చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## లేఅవుట్ల క్రమబద్ధీకరణకు గ్రీన్‌సిగ్నల్



- ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వంకీలక నిర్ణయం
- మార్చి 31లోగా దరఖాస్తుల క్లీయర్
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టుల్లో వాటికి నో పర్మిషన్

2

## ప్రియాంకా గాంధీ పర్యటన రద్దు

- నేడు 2 పథకాలను ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొననున్న ప్రియాంకా



2

## 28నుంచి ఇంటర్ పరీక్షలు

ఉదయం 9నుంచి 12 గంటల వరకు పరీక్షలు

పూర్తి ఏర్పాట్లు చేశామన్న బోర్డు కార్యదర్శి శృతి ఓజా



2

*ఇంటర్ పరీక్షల సందడి మొదలు కానుంది. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ప్రశాంతంగా పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇంటర్ బోర్డ్ సెక్రటరీ శృతి ఓజా తెలిపారు.*

## మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కెసిఆర్

అందుకే అవినీతి కేసులన్నీ చెల్లుచీటిలే

ఇండియా కూటమి నేతలు టార్గెట్‌గా కేసులు

కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్



2

# కాంగ్రెస్ గ్యారెంటీ అంటే పక్కా

- మాది మోడీ గ్యారెంటీ కాదు
- ఇందిరమ్మ అభయం ప్రకటనలో ఖర్గే

**అనంతపురం,ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ గ్యారెంటీ అంటే పక్కా అని, మోడీ గ్యీరెంటీలాగా కాదని ఏపీలో ఇందిరమ్మ అభయం పేరుతో మొదటి గ్యారెంటీను ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ. 5 వేలు ఇచ్చేలా గ్యారెంటీని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు ఇస్తామన్నారు. సోమవారం నాడు అనంతపురం పట్టణంలో ఏపీ పీసీసీ న్యాయ సాధన సభ పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సభలో మల్లికార్జున్ ఖర్గే, ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల, కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.... తాను ఇక్కడకు వచ్చింది శ్రీమంతుల కోసం కాదని.. ఆంధ్ర రాష్ట్రంలోని పేదలకు ఒక పథకం గురించి చెప్పడానికి తాను వచ్చానని తెలిపారు. ఇందిరమ్మ 'అభయం' గ్యారెంటీ ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ గ్యారెంటీ ఇచ్చిందంటే అమలు చేసి తీరిందని స్పష్టం చేశారు. 'ఈ గ్యారెంటీ మా గుండెల్లో ఉంటుందని ..




మీ గుండెల్లో కూడా ఉండాలి' అని చెప్పారు. వైఎస్సార్ హయాంలో నేరుగా ప్రధాని, సోనియాలతో మాట్లాడే వారని.. నేరుగా తలుపు తట్టే వారని... రాష్ట్ర హక్కులను సాధించే వారని చెప్పారు. ఇప్పటి ముఖ్యమంత్రులు మోదీనీ ఎన్ని సార్లు కలిశారు..? ఏపీకు ఏం తీసుకు వచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే...ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపు నిచ్చారు. పోరాడుదాం... సాధిద్దామని.. ఈ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడానికి కాంగ్రెస్ సిద్ధమని మల్లికార్జున

» మిగితా 2లో

# కోట్లు కాజేశారు!

*రైతుబంధు, రైతుబీమా పేరుతో మోసం*

- వెలుగులోకి మరో కుంభకోణం
- 20మంది రైతులు మరణించినట్లు నకిలీ పత్రాల సృష్టి
- దాదాపు 2కోట్లు కొట్టేసిన వ్యవసాయాధికారి
- ఎల్ఐసి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు
- ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సిపి వెల్లడి




2



2

## అంతర్జాతీయ ఎగుమతుల హబ్‌గా భారత్

- టెక్స్‌టైల్ రంగంలో భారీగా విదేశీ పెట్టుబడులు
- భారత్ టెక్స్ 2024ను ప్రారంభించిన ప్రధాని మోడీ
- రైల్వేల అభివృద్ధితో ప్రజల ఉన్నతి
- దేశవ్యాప్తంగా రైల్వేల ఆధునీకరణకు మోడీ శ్రీకారం
- హైదరాబాద్ కార్యక్రమంలో గవర్నర్, డిప్యూటి సిఎం



## ఖమ్మం నుంచే పోటీ చేస్తా

గత ఎన్నికల్లో నాకు అన్యాయం చేశారు

కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ప్రకటన

రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఎంపీ టికెట్ల కోసం చాలా మంది నాయకులు పోటీ పడుతున్నారు. ఆయా ఎంపీ నియోజకవర్గాల్లో ఆశావహులు టికెట్ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

2




## నేడే రాజ్యసభ ఎన్నికలు

- తెలుగు రాష్ట్రాల్లో సహా మొత్తం 41 స్థానాలు ఏకగ్రీవం
- 15 సీట్లకే ఎన్నికలు



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
27 ఫిబ్రవరి 2024

# నిర్దేశిత లక్ష్యం మేరకు పన్ను వసూలు సాధించాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖ పన్ను వసూళ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్ను లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకుపైగా చెల్లించేదని, దాని గడువు ముగియడంతో ఆ నిధులు రాకపోవడంతో రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కలు తేడాలు ఉంటున్నాయని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి డిస్టిలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో రహదారులపై కంకర కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారని, అలా కాకుండా నగరంలో వివిధ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాలను అందుకు వినియోగించాలని పేర్కొన్నారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్ ఉండాలని, అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వవద్దని ముఖ్యమంత్రి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ పలు గనులపై గతంలో జరిమానాలు విధించారని, కేసులు నమోదు చేశారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విధించిన జరిమానాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. గతంలో జరిమానాలు విధించి తర్వాత వాటిని తగ్గించారని, అందుకు కారణాలు ఏమిటో తెలియజేయాలని, దానిపై నివేదిక సమర్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. టీఎస్ ఎండీసీతో పాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి తిష్ట వేశారని, కొందరిపై ఆరోపణలున్నాయని, వారిని వెంటనే బదిలీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికులకు రూ.కోటి బీమా ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)** సింగరేణి కార్మికులు ఉద్యమంలో కీలకంగా ఉన్నారని, వారికి ప్రమాద బీమాను కోటి రూపాయలకు పెంచుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. బ్యాంకులతో ఎంఓయూ చేసుకున్నామని తెలిపారు. గత పాలకులు సింగరేణిని ప్రైవేటుపరం చేసే కుట్ర చేశారని ఆరోపించారు. సింగరేణి కార్మికులకు రూ. కోటి ప్రమాద బీమా పథకాన్ని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎంవోయూపై సింగరేణి సీఎండీ బలరాం, బ్యాంకర్లు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి సంస్థ కూడా కీలక పాత్ర పోషించిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కానీ బీఆర్ఎస్ పాలనలో గత పదేళ్లు సింగరేణి కార్మికులకు సరైన న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. 2014లో మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కానీ రాష్ట్రాన్ని కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు తమ వంతు పాత్ర పోషించారని కొనియాడారు. 43 వేల మంది కార్మికులకు రూ. కోటి ప్రమాద బీమా పథకం వర్తిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా రూ.40 లక్షల బీమా పథకం అమలు చేస్తామన్నారు. సింగరేణి కార్మికులకు మొత్తంగా రూ.1.20 కోట్ల పరిహారం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఇప్పటివరకు సైనికులకు మాత్రమే ఉందని, ఇప్పుడు సింగరేణి కార్మికులకు అంత మొత్తంలో ప్రమాద బీమా అమలు చేస్తున్నామని సింగరేణి ఎండీ బలరామ్ అన్నారు. పెద్ద మొత్తంలో సింగరేణి కార్మికులకు బీమా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు.

# లేఅవుట్ల క్రమబద్ధీకరణకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, ఫిబ్రవరి26 (జనంసాక్షి) :** ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లే అవుట్ల క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. గతంలో లేవుట్ల క్రమబద్ధీకరణకు అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. వాటిని పరిశీలించిన ప్రభుత్వం.. 31 వరకు వీలు కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర అవుట్స్ క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల మంది దరఖాస్తుదారులకు లాభం చేకూరనున్నది. 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31లోపు క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. లేఔట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు వీలు కల్పించింది. దాంతో 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. దేవాయల, వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములు తప్పా, ఇతర భూముల రెగ్యులరైజేషన్ కు అడ్డంకులు తొలగినట్లయింది. లేఔట్ల భూములను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విధానాన్ని తీసుకొచ్చింది. తంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ వల్ల స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరింది. అనుమతి లేకుండా చేసిన లే అవుట్లలో కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరించుకునేందుకు సర్కార్ మరోసారి అవకాశం కల్పించింది. అనధికార లే ఔట్‌లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇళ్లు నిర్మాణానికి అనుమతులు రాక, అటు అమ్ముకునేందుకు వీలు లేకుండా ఉండేది. ఈ క్రమంలో ఆ లే ఔట్లలో ఉన్న ఎలాట్లను క్రమబద్ధీకరించ డానికి గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం తీసుకొచ్చింది. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం ప్రకటించడంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షల ధరఖాస్తులు వచ్చాయి. ఈ విషయంపై కొందరు కోర్టులను ఆశ్రయించడంతో కొంత కాలం నుంచి ఈ ప్రక్రియకు బ్రేక్ పడింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం లే ఔట్ల కోసం ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 31లోగా క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించింది.

ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, చెరువు శిఖం భూములలో ఉన్న లే అవుట్లకు అనుమతి ఇవ్వకూడదని, వాటిని స్కీంలో నుంచి తొలగించారు. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సైతం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు అనుమతించలేదు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి లే ఔట్‌లను వేయడంతో ప్రభుత్వ భూములను, చెరువు శిఖం భూములను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవలం అనుమతి లేని లే ఔట్లను మాత్రమే ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజేషన్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# అంతర్జాతీయ ఎగుమతుల హబ్‌గా భారత్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** భారత్‌ను అంతర్జాతీయ ఎగుమతుల హబ్‌గా మారుస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మంటపంలో భారత్ టెక్స్ 2024ను ప్రారంభిస్తూ ప్రధాని మాట్లాడారు. రాబోయే పాతికేండ్లలో భారత్‌ను తాము వికసిత్ రాజ్యంగా ఆవిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. పేదలు, యువత, రైతులు, మహిళల సంక్షేమం లక్ష్యంగా వికసిత్ భారత్ స్వప్నం సాకారమవుతుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యల ఫలితంగా భారత టెక్స్‌టైల్ రంగంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరిగిందని చెప్పారు. 2014తో పోలిస్తే ప్రస్తుతం టెక్స్‌టైల్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) రెట్టింపయ్యాయని ప్రధాని మోదీ వెల్లడించారు. అందువల్ల ఈ కార్యక్రమం మనందరికీ ఎంతో ముఖ్యమైందని మోదీ పేర్కొన్నారు. తాను ఎలాంటి సమాజాన్ని చూడాలనుకుంటున్నారో ప్రధాని ఈసందర్భంగా వెల్లడించారు. ప్రభుత్వ జోక్యం తక్కువగా ఉన్న సమాజాన్ని సృష్టించడమే తన లక్ష్యమని తెలిపారు. ఇది ప్రజల శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందన్నారు. అందుకు పదేళ్లుగా పోరాడు తున్నానని.. రానున్న ఐదేళ్లల్లో ఈ జోక్యాన్ని పూర్తిగా తగ్గిస్తానని మోదీ హామీ ఇచ్చారు. రైల్వేను అభివృద్ధి చేస్తే.. అది ప్రజల ఉన్నతికి దోహదపడుతుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద రైల్వేస్టేషన్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో 15 రైల్వేస్టేషన్లను రూ.230 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నట్లు చెప్పారు. బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. బేగంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో కలిసి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు విమానాల మాదిరిగా దూసుకుపోతున్నాయని గవర్నర్ అన్నారు. మన రాష్ట్రానికి పలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు వచ్చాయని, భవిష్యత్‌లో మరిన్ని వస్తాయన్నారు.కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ బీజేపీ నేతలు పాల్గొన్నారు. తర్వాత మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల రైల్వేస్టేషన్‌లో అమృత్ భారత్ పథకంలో భాగంగా అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తదితర నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీ అంటే పక్కా

ఖర్గే తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు గత 10 ఏళ్లుగా తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి కూడా ఆంధ్రకు రాలేదని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశం గర్వించే వైఎస్ రాజశేఖర్ లాంటి గొప్ప నాయకుడిని అందించిందని మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. మహానాయకుడు బిడ్డ వైఎస్ షర్మిలరెడ్డిని ఈ రాష్ట్రానికి సోనియాగాంధీ అధ్యక్షురాలిగా చేశారని చెప్పారు. షర్మిల న్యాయకత్వాన్ని బలపరుద్దామని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు కాంగ్రెస్ జపం చేస్తున్నారని.. దేశంలో కాంగ్రెస్ లేనే లేదని అంటున్నాడన్నారు. అలాంటప్పుడు తమ ప్రభుత్వాలను ఎందుకు కూలుస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు కొంటున్నారు..? అని నిలదీశారు. ఈ దేశంలో ఈ దేశ రాజ్యాంగానికి ముంపు ఉందన్నారు. మోదీ అనే నియంత పాలనలో దేశ పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. మోదీకి కాంగ్రెస్ అంటే భయం పట్టుకుందని ఆరోపించారు. అందుకే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మీద తిట్ల దండకం, సోనియాగాంధీని కూడా విమర్శిస్తున్నారని మండిపడ్డారు. చివరకు తనను కూడా వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు సూర్యుడిని కూడా తానే తెచ్చానని మోదీ చెబుతాడని ఎద్దేవా చేశారు. ఏపీకు ఒకనాడు షర్మిల ముఖ్యమంత్రిగా అవుతారని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నటికీ రైతుల పక్షం, పేదల పక్షం, మహిళల పక్షమేనని వివరించారు.

మోదీ మాత్రం మన డబ్బులను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని విరుచుకుపడ్డారు. మోడీ కార్పొరేట్ పక్షమని.. ఈ దేశాన్ని మోసం చేస్తున్నారని మల్లికార్జున్ ఖర్గే దుయ్యబట్టారు. ఈ దేశంలో 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు రావాలని.. మోదీ ఎందుకు ఇవ్వలే?దని మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు. ఏపీలో రెండు కోట్ల ఉద్యోగాలను కేంద్రం ప్రకటించాలని.. రాష్ట్రానికి ఉద్యోగాలు వచ్చాయా.. ? అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఒక్క ఉద్యోగం రాకపోయినా మోదీకి జగన్ వంగి వంగి దండాలు పెడుతున్నారని దెప్పిపొడిచారు. ఈ దేశంలో మోదీ అన్ని రకాల పన్నులు వేశాడని అన్నారు. పెట్రోల్ ధరలు భారీగా పెంచాడని అన్నారు. ఆంధప్రదేశ్‌కి మోదీ ప్రత్యేక హోదా అంశాన్ని ఎగ్గొట్టారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకుండా అడ్డుకున్నారన్నారు. కనీసం నిధులు కూడా ఏపీకు ఇవ్వలేదని చెప్పారు. మోదీ అధికారంలోకి వస్తే విదేశాల్లో ఉన్న బ్లాక్‌మని తెస్తానని చెప్పారని.. తెచ్చారా అని నిలదీశారు. ఒకొక్కరికీ బ్యాంకులో రూ.15 లక్షలు వేస్తా అన్నారని.. ఒక్కరూపాయి కూడా ఈ దేశానికి ఎందుకు తేలేదని ప్రశ్నించారు. ఒక్కరి అకౌంట్‌లో అయినా కనీసం ఒక్క రూపాయి కూడా పడలేదని వివరించారు. రైతుల ఆదాయం రెండింతలు పెంచుతానని మోదీ అన్నారు. ..పెరిగిందా ? అని నిలదీశారు.

తెలంగాణ ప్రభుత్వము
మిషన్ భగీరథ శాఖ కార్యాలయము
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
e-NIT No : DB/Tenders/Jangaon/01/2023-24, Dt:23.02.2024
యస్ సి కాంట్రాక్టర్లకు రిజర్వు చేయబడింది ( మొదటి పిలుపు)
యేనబావి గ్రామం లింగాల ఘనపూర్ మండలం జనగామ జిల్లాలో 6-30 లక్షల అంచనా విలువతో పనులు మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సౌకర్యము కల్పించుటకు ఆసక్తి కలిగిన ఎస్సీ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. తేది 26-02-2024 నుంచి 02-03-2024 మ. 3-00 గంటల వరకు టెండర్ షెడ్యూలు లభించును.
పూర్తి వివరములకు https //tender.telangana. gov. in/ వెబ్సైట్ చూడండి.
సం/- కార్యనిర్వహణ ఇంజనీర్. మిషన్ భగీరథ (GRID) డివిజన్ జనగామ.
DIPR No.2816-DP/CL/ADVT/1/2023-24

# ప్రియాంకా గాంధీ పర్యటన రద్దు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి మరో రెండు గ్యారెంటీలను ప్రారంభించనుండగా.. అనివార్య కారణాల వల్ల ప్రియాంక గాంధీ పర్యటన రద్దయింది. రాష్ట్రానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ రావాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం చేవెళ్లలో బహిరంగ సభ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. మొదట ప్రియాంక గాంధీ చేతుల మీదుగా చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించాలని రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అయితే ఆమె టూర్ అకస్మాత్తుగా అనివార్య కారణాలతో రద్దయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో ఇచ్చిన రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రెండు గ్యారంటీలను అమలుచేయనున్నారు. 200 యూనిట్లలో లోపు విద్యుత్ వినియోగించే ఇండ్లకు ఫ్రీ. సాధారణంగా ఇండ్లకు వచ్చే బిల్లింగ్ ఆపరేటర్లు బిల్ చేసి 200 యూనిట్లలోపు నమోదైతే ఆటోమేటిక్‌గా జీరో బిల్ వచ్చేలా బిల్ జనరేటెడ్ మెషిన్లను సెట్ చేస్తున్నారని తెలుస్తోంది. ఈ పథకం రేపు లాంచ్ అయితే మార్చి నెలలో 200 యూనిట్లలోపు కరెంటు వాడిన వినియోగదారులకు జీరో బిల్లు వస్తుంది. గ్యాస్ వినియోగదారుల్లో నెలకొన్ని గందరగోళంపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అర్హులైన లబ్దిదారుకు రూ 500 కే సిలిండర్ అందేలా చర్యలు తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తున్న రాయితీని కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# నేడే రాజ్యసభ ఎన్నికలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** రాజ్యసభ ఎన్నికలకు మంగళవారం జరగనున్నాయి. మొత్తం దేశంలోని 15 రాష్ట్రాల్లోని 56 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా.. అందులో 12 రాష్ట్రాల్లోని 41 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఇక మిగిలిన 3 రాష్ట్రాల్లోని 15 స్థానాల్లో మాత్రమే అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల విత్ డ్రా చివరి తేదీ నాటికి 41 మంది ఏకగ్రీవం అయినట్లు రాజ్యసభ సెక్రటేరియట్ ప్రకటించింది. ఈ 41 మంది ఏకగ్రీవం అయిన వారిలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ఉన్నారు. వీరే కాకుండా ఇటీవలె కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్ మురుగన్ పెద్దల సభకు ఏకగ్రీవం అయ్యారు. ఇక మొత్తం 41 మంది ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నుంచి అత్యధికంగా 20 మంది ఉన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరుగురు, తృణముల్ కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు, వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి ముగ్గురు, ఆర్జేడీ నుంచి ఇద్దరు, బీజేడీ నుంచి ఇద్దరు, ఎన్సీపీ, శివసేన, బీఆర్ఎస్, జేడీయూ పార్టీల నుంచి ఒక్కక్క అభ్యర్థి రాజ్యసభకు పోటీ లేకుండానే ఎన్నికయ్యారు. ఇక మిగిలిన 15 స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరగనున్నాయి. ఈ 15 స్థానాలు 3 రాష్ట్రాల్లో ఉన్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 6 ఖాళీలు ఏర్పడనుండగా.. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల విత్ డ్రా సమయానికి పోటీలో ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే బరిలో నిలవగా.. వారినే విజేతలుగా అధికారులు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో ముగ్గురు, తెలంగాణలో ముగ్గురు ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ స్థానాల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 2 స్థానాలు, బీఆర్ఎస్ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరీ, యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్‌లు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ పార్టీ తరఫున మరోసారి వద్దిరాజు రవిచంద్రకు అవకాశం దక్కింది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని 3 రాజ్యసభ స్థానాలను అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసింది. వైసీపీ తరఫున రాజ్యసభ సభ్యులుగా గొల్ల బాబూరావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డిలు నామినేషన్లు దాఖలు చేయగా.. వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరోవైపు.. టీడీపీ ఆవిర్భావం తర్వాత తొలిసారి రాజ్యసభలో ఆ పార్టీ ప్రాతినిథ్యం కోల్పోయింది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విముఖత చూపడంతో ఆ పార్టీ తరఫున ఎవరు నామినేషన్ వేయలేదు. ప్రస్తుతం అసెంబ్లీలో టీడీపీకి ఉన్న బలంతో రాజ్యసభ అభ్యర్థిని గెలిపించుకునే పరిస్థితి లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఖమ్మం నుంచే పోటీ చేస్తా

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ ఇటీవలే ప్రకటించారు. దీంతో ఏ స్థానానికి ఎవర్ని ప్రకటిస్తారనేది కాంగ్రెస్ పార్టీలో చర్చానీయాంశంగా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి హనుమంతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం ఎంపీగా పోటీ చేసి తీరుతాను అని వీహెచ్ తేల్చి చెప్పారు. ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నాను. ఖమ్మం ప్రజలకు జరిగిన ప్రతి అన్యాయంపై పోరాడాను. ఖమ్మం నుంచి పోటీ చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ కోసం తన కంటే ఎక్కువ కష్టపడ్డ వాళ్లు ఉన్నారా..? సీఎం రేవంత్ రెడ్డిపై తనకు నమ్మకం ఉంది. కొత్తవాళ్లు టికెట్లు అడిగితే తన లాంటి సీనియర్ల పరిస్థితి ఏంటీ..? గత ఎన్నికల్లో కూడా తనకు అన్యాయం జరిగిందని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఎంతో మంది నాయకులను తయారు చేశాను. చిన్న వయసులో ఉన్నానని నాకు సీఎం పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారు. రేవంత్‌కు నేను సపోర్ట్ చేశాను. ఇకపై కూడా చేస్తాను' అని ఆయన అన్నారు. మోదీకి సముద్రం లోపలికి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైం లేదని విమర్శించారు. ఏం ఉద్ధరించారని సంకల్ప యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. రాముడ్ని తామే పుట్టించామని సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారన్నారు. దేవుడి పేరుపై ఓట్లు సంపాదించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ నేతలు భాష మార్చుకోవాలని హితవుపలికారు. ఇప్పటికైనా ప్రధాని మణిపూర్ వెళ్లాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని గుడికి రానివ్వడం లేదు. గుడులు మీ అయ్య జాగీర్లా? అంటూ వీహెచ్ విరుచుకుపడ్డారు. అయితే ఖమ్మం ఎంపీ టికెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నందిని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తాను ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని సహచరులతో చెప్పినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఆమెకు టికెట్ ఖరారు కావడంతోనే రేణుకా చౌదరిని రాజ్యసభకు నామినేట్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో వీహెచ్‌కు ఖమ్మం ఎంపీ టికెట్ వస్తుందో.. రాదో వేచి చూడాల్సిందే.

# మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కెసిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేసేందుకే బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. అందుకే కూటమి నేతలపై కేసులు పెడుతున్నారని అన్నారు. కెసిఆర్‌పై పదేళ్లలో ఒక్క కేసు పెట్టలేదన్నారు. కవిత కేసు కూడా కేవలం ఐ వాష్ లాంటిదన్నారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రానికి సీఎంగా రేవంత్ రెడ్డి సరైనోడని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ముద్దుబిడ్డ మాజీ సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి మద్దతిచ్చే పార్టీల నేతలే టార్గెట్‌గా మోదీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఉద్ధవ్ ఠాక్రే, హేమంత్ సోరెన్, ఎన్సీపీ, విపక్ష నేతలే టార్గెట్‌గా బీజేపీ దాడులు చేస్తోందని మండిపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయిందని అన్నారు. బీఆర్ఎస్‌ను బెదిరించేందుకే ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాంను సాకుగా వాడుకుంటున్నారని అన్నారు. లిక్కర్ స్కాంలో మొదట వేటు వేయాల్సింది లెఫ్టినెంట్ గవర్నర్ పైనే అని చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను కాపాడింది ఎవరు? ఆయనను ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న కారణంగానే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. లీడర్ లేని పార్టీగా బీఆర్ఎస్ తయారైందని చెప్పారు. కేసీఆర్‌కు అనుకూలంగా ఉండే కిషన్ రెడ్డిని తెలంగాణ అధ్యక్షుడిగా నియమించారని చెప్పారు. బిజీగా ఉన్నానని చెబితే కవితకు ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి మినహాయింపు ఇచ్చినట్లు, హేమంత్ సోరెన్, సోనియా గాంధీ లాంటి మిగతా నాయకులకు ఎందుకు ఇవ్వరు? అని నిలదీశారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అవినీతిని కాపాడింది బీజేపీనేనని చెప్పారు. అవినీతి పరులను ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు ఇచ్చిన వారిని కూడా వదలమని మందలించారు. తెలుగు రాష్ట్రాలకు బీజేపీ చేసిందేం లేదన్నారు. కాంగ్రెస్ వైపు ప్రజలున్నారని.. బీజేపీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తన భవిష్యత్తు ఏఐసీసీ అధిష్ఠానం, సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేతుల్లో ఉందని తెలిపారు. కాంగ్రెస్ తనను ఒక అస్త్రంగా వాడుకుంటుందేమోనని.. తనకు మంచి అవకాశం వచ్చే ఛాన్స్ ఉందని అద్దంకి దయాకర్ అన్నారు.

# 28నుంచి ఇంటర్ పరీక్షలు


**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 9, 80, 978 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారని చెప్పారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ 4,78, 718 మంది, ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్స్ 5,02, 260 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారన్నారు. పూర్తి స్థాయిలో స్టూడెంట్ ఫ్రెండ్లీగా ఏర్పాట్లు జరిగాయన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు. కష్టపడి చదివారు... విద్యార్థులు మానసిక ఒత్తిడి తీసుకోకుండా ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలతో పరీక్షల నిర్వహణపై రివ్యూ చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంద శాతం సిలబస్ పూర్తి చేశామన్నారు. ఒక్క నిమిషం నిబంధన అమలు కంటే అందరూ 9 గంటలలోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని.. 9 తరువాత అనుమతి లేదని తెలిపారు. 475 మంది ఇంటర్ పరీక్షల గురించి టెలి మానస్‌కి కాల్స్ చేశారన్నారు. ఈసారి కూడా ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ టీచర్స్ ఇంటర్ బోర్డు పరీక్షల నిర్వహణకు తీసుకుంటున్నామని శృతి ఓజా వెల్లడించారు.

# కోట్లు కాజేశారు...!

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** గొర్రెల పంపిణీ స్కామ్ మరువక ముందే రాష్ట్రంలో మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రైతుబంధు, రైతుబీమా డబ్బులు కాజేసిన కొందుర్గ్ మండల వ్యవసాయ అధికారి గోరేటి శ్రీశైలంను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. కొందుర్గు మండలంలోని వెంకిర్యాల,తంగళ్ళపల్లి, అగిర్యాల,చిన్న ఎల్కిచేర్ల గ్రామాలకు ఇంచార్జిగా ఉన్న శ్రీశైలం.. బతికున్న20 మంది రైతులను చంపేసి వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి బీమా తీసుకున్నారని తెలిపారు. రెండు వేల మంది అమాయక రైతుల డేటా ను సేకరించినట్లు గుర్తించామని అవినాష్ మొహంతి తెలిపారు. గత తెలంగాణ ప్రభుత్వం మరణించిన రైతులకు బీమా కింద రూ.5 లక్షలు, రైతుబంధు కింద పెట్టుబడి కోసం ఎకరాకు ఏటా రూ.10 వేల చొప్పున సాయం అందిస్తోంది. అయితే దీన్నే అవకాశంగా మలుచుకున్న కొందర్గు మండల వ్యవసాయ శాఖలోని అధికారులు తమ పరిధిలోని 20 మంది రైతుల వివరాలను సేకరించి వారు మరణించినట్లుగా తప్పుడు నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమాకు దరఖాస్తు చేసుకుని దాదాపుగా కోటీ రూపాయిలు స్వాహా చేశారు. రైతు బీమా కింద ఇచ్చే పరిహారాన్ని ఎల్ఐసీ చెల్లిస్తుంది. ఆ క్లెయిమ్‌ల చెల్లింపులకు సంబంధించి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తుంది. ఆ క్రమంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో రూ.కోటికి పైగా బీమా పరిహారం పక్కదారి పట్టినట్లు గుర్తించింది. ఆ విషయంపై ముంబయిలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఇచ్చిన సమాచారంతో అధికారులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ కేసు విచారణ క్రమంలోనే రైతుబంధు నిధులు రూ.కోటి పక్కదారి పట్టినట్లు వెలుగులోకి వచ్చింది. మొత్తం రూ.2 కోట్లు కొట్టేసిన ఈ వ్యవహారంలో అధికారి గోరేటి శ్రీశైలంతో పాటు ఓదెల వీరస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోరాష్ట్రంలో సంచలనం సృష్టించిన రైతు బంధు, రైతు బీమా కుంభకోణం కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీశైలం సహా క్యాబ్ డ్రైవర్ ఓదెల వీరాస్వామిని అదుపులోకి తీసుకున్నారు. 20 మంది రైతులు మరణించినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి బీమా డబ్బులు స్వాహా చేశారని పోలీసులు వెల్లడించారు. ఈ కుంభకోణంపై ఆర్థిక నేరాల విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. 20 మంది రైతులకు సంబంధించి నకిలీ పత్రాలతో రైతు బీమా, 130 మంది పేరిట రైతుబంధు నిధుల మళ్లింపు జరిగింది. నిందితుడు తన మిత్రుడితో 7 బ్యాంకు ఖాతాలు తెరిపించాడని సీపీ వివరించారు.

# ఆరు గ్యారంటీలపై చర్చకు సిద్ధమా..?



చేసుకోవచ్చన్నారు. తెలంగాణను అంధ్రావాళ్ల కంటే ఎక్కువ విధ్యంసం చేసిన ఘనత కెసిరఆర్ దే. ఇంకా బిఆర్ఎస్ నేతలు అబద్దాలు చెప్పి.. ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు.. బిజెపి పాలనకు తేడా ఏముంది?. రాష్ట్ర ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సహకరించడంలేదు. హైదరాబాద్ వరదల్లో మునిగితే.. కిషన్ రెడ్డి ఏం తీసుకొచ్చాడు. మూడోసారి మోడీని ఎందుకు ప్రధానిని చేయాలి.. ఢిల్లీ సరిహద్దుల్లో మరోసారి రైతులను కాల్చి చంపడానికా?' అని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ ఏం మాట్లాడుతుందో వాటికి బీజేపీ వత్తాసు పలుకుతుందని ఎద్దేవ చేశారు. పదేళ్లుగా రెండు పార్టీలు కవల పిల్లలుగా ఉన్నాయని, కేసీఆర్ చేసిన విధ్వంసంలో బీజేపీ పాత్ర లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాశనం చేస్తుంటే కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోని బీజేపీ ఎప్పుడైనా ప్రశ్నించిందా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే 25 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. మోదీ ఇచ్చిన హామీలు, స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తీసుకొచ్చే అంశం.. రైతులకు హామీలు, రెండు కోట్ల ఉద్యోగాలు ,మోదీ 2014, 2019 ఎన్నికల హామీలపై చర్చిద్దామా అంటూ కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలపై ఏమైనా కేంద్రంతో చర్చించారా.. ప్రస్తావించారా.? అంటూ కిషన్ రెడ్డిపై మండిపడ్డారు. కనీస మద్దతు ధర అడిగితే కాల్చి చంపుతున్నది మోదీ ప్రభుత్వం కాదా.. ఢిల్లీ సరిహద్దులో రైతులతో యుద్ధం చేస్తుంది ఎవరని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణకు ఏం తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, కిషన్ రెడ్డికి ఏమీ తేడా లేదన్నారు. ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను మోసం చేశారు, నష్టం చేశారు, కిషన్ రెడ్డికి ప్రశ్నించే అర్హత లేదన్నారు.

# పచ్చదనంతోనే మానవ జీవితానికి పరిపూర్ణత

- మంచి పర్యావరణంతోనే మానవ మనుగడ
- అడవుల రక్షణ కోసం అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి
- అటవీశాఖపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** పచ్చదనంతోనే మానవ జీవితానికి పరిపూర్ణత అని, మంచి పర్యావరణంతోనే మానవ మనుగడ సాధ్యమని రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అటవీశాఖ ప్రధాన కార్యాలయం అరణ్య భవన్ వేదికగా అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అరణ్యభవన్‌కు వచ్చిన మంత్రికి అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సుదీర్ఘంగా కొనసాగిన ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్, పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎం.సీ. పర్గెయిన్, విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూసింగ్ మేరు, అన్ని జిల్లాలకు చెందిన కన్జర్వేటర్లు, అటవీ అధికారులు హాజరయ్యారు. సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమది ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉండే ప్రభుత్వమని, అధికారులు, సిబ్బంది తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకోవచ్చని అన్నారు. క్షేత్రస్థాయి అధికారుల చెప్పిన విషయాలను ఓపికగా విన్న మంత్రి తన తండ్రి ప్రభుత్వ ఉద్యోగిగా రోడ్లు, భవనాల శాఖలో పనిచేశారని, ప్రభుత్వ ఉద్యోగుల కష్టసుఖాలు తనకు తెలుసు అన్నారు. అదే సమయంలో ప్రతీ అధికారి కుటుంబంతో సహా పనిచేసే ప్రదేశంలోనే నివాసం ఉండాలన్నారు. అడవులు రక్షణ అనేది అన్నింటికంటే ముఖ్యమైన విధి అని, రానున్న రోజుల్లో అత్యంత సవాల్ తో కూడిన ఈ బాధ్యతలను అందరూ సమర్ధవంతంగా నెరవేర్చాలన్నారు. ఇటీవల కాగజ్‌నగర్‌లో పులుల మరణం తనను కలిచివేసిందని, రానున్న రోజుల్లో అలాంటి సంఘటనలు జరగకూడదని అన్నారు. అడవుల రక్షణపై కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అటవీ రక్షణ కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా జరగాలని అన్నారు. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటామని చెప్పినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. తెలంగాణ స్థానిక జాతులు చెట్ల విత్తనాలు సేకరించి, మెరుగైన మొక్కలను నర్సరీల్లో పెంచాలన్నారు. చింత, జామ, నేరేడు, రేగు, సీతాఫలం, మునగ లాంటివి పెంచటం వల్ల అటవీ జంతువులు బయటకు రాకుండా ఉంటాయన్నారు. హరితహారం వచ్చే సీజన్‌పై జిల్లా సమీక్షా సమావేశాలు జరిపి లక్ష్యాలతోపాటు, అవసరమైన మెటీరియల్ ను సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో మిగతా పట్టణ ప్రాంతాలతోపాటు ట్రై సిటీస్‌గా ఖ్యాతిగాంచిన వరంగల్, హన్మకొండ, ఖాజీపేట మూడు నగరాల్లో పచ్చదనం పెంపు, పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తాము, అదే సమయంలో చట్ట వ్యతిరేకంగా అడవుల ఆక్రమణ చేపడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అడవుల ఆక్రమణను సహించమని, గుత్తికోయ ప్రభావిత ప్రాంతాల్లో తదుపరి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఇతర శాఖల మద్దతు కూడా తీసుకోవాలని సూచించారు.

కొత్తగా అటవీ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బందికి ఆయుధాల విషయం ప్రభుత్వ పరిధిలో ఉందని, చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అడవులకు సంబంధించి కోర్టు వివాదాలను త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీశాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కూడా సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. స్మగ్లర్లపై కఠిన చర్యల కోసం పీడీ యాక్ట్ పెట్టేందుకు పోలీస్ శాఖ సహకారం తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో బాగా పనిచేసే అధికారులు, సిబ్బందిని మరింతగా ప్రోత్సహించేందుకు, అవార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ ను మంత్రి ఆదేశించారు. వేసవిలో అటవీ అగ్ని ప్రమాదాల నివారణ, జంతువులకు నీటి వసతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పెంపుడు పశువులు అడవుల్లోకి పోకుండా, అటవీ శివారుల్లో "పల్లె పశువుల వనాల" ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అన్నారు. అడవుల్లో ప్లాస్టిక్ నియంత్రణ నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, అలాగే మంచి ప్రాంతాలను గుర్తించి ఎకో టూరిజం అభివృద్ధి ద్వారా ప్రజలకు పర్యావరణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి తెలిపారు. ఎకోటూరిజంలో స్థానిక గిరిజనులకు, చెంచులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని అన్నారు. కంపా నిధుల వినియోగం, అడవుల పునరుద్ధరణ, హరితనిధి, పోడు భూములకు పట్టాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కుల పురోగతి, ఫారెస్ట్ కాలేజీ, ప్రత్యామ్నాయ అటవీకరణ కోసం కేటాయించిన భూముల నోటిఫికేషన్లు తదితర అంశాలను సమీక్షా సమావేశంలో భాగంగా మంత్రి కొండా సురేఖ చర్చించారు.

## ముఖ్యమంత్రితో చిన్నారెడ్డి భేటీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో చిన్నారెడ్డి కుమారుడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జీ. ఆదిత్య రెడ్డి కూడా ఉన్నారు.రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ గా నియమితులైన చిన్నారెడ్డికి ప్రజావాణి బాధ్యతలను కూడా అదనంగా అప్పగించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

## 'వైల్డ్ ఫ్లేవర్స్' తేనేను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ




అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రం లో తయారు చేసిన ఆర్గానిక్ (సేంద్రియ) తేనెను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆవిష్కరించారు. సేంద్రియ ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనేటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది. ఈ సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేసిన తేనెను 'వైల్డ్ ఫ్లేవర్స్' బ్రాండ్ పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది. ములుగు ఫారెస్ట్ కాలేజ్ లో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియల్, ఫారెస్ట్ కాలేజీ డీన్ ప్రియాంక వర్గీస్, తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ ఔదార్యం



మంత్రి కొండా సురేఖ మరోసారి తన మానవీయ హృదయాన్ని చాటుకున్నారు. సచివాలయంలో సోమవారం రాత్రి తన రోజువారి షెడ్యూల్‌ను ముగించుకొని ఔట్ డోర్ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలు దేరుతుండగా తన కోసం రైసా బేగం అనే ముసలావిడ తన కొడుకు సమీర్ తో కలిసి వేచి చూస్తున్న విషయాన్ని తెలుసుకొని, తన ఛాంబర్ లోకి పిలిపించుకొని మాట్లాడారు. హృదయవిదారకమైన తన పరిస్థితిని తెలుసుకొని, ఆవిడ చెప్పిన విషయాలను సావధానంగా విని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమస్యను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఫోన్‌లో అప్పటికప్పుడే ఆదేశించారు.




## పేదింటి అమ్మాయి పెళ్లికి ఐవీఎఫ్ చేయూత!


**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ఆధ్వర్యంలో తల్లీ, తండ్రి లేని నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ పెళ్లికి మంగళసూత్రం, మెట్టెలు, చీరె, గాజులు అందించారు. లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన అబ్బాయి నిజామాబాద్‌కు చెందిన అమ్మాయి, నిరుపేద కుటుంబం, వైశ్య కమ్యూనిటీ కి చెందిన రాధిక వివాహం కోసం ఉదయం హైదరాబాద్‌లోని ఉప్పల శ్రీనివాస్ నివాసానికి వచ్చి కలిసిన సందర్భంగా వారికి తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా మంగళ సూత్రం, మెట్టెలు,చీర, గాజులు విరాళంగా ఇచ్చారు. ఈ విరాళం ఒక్క ఆర్యవైశ్యులకు మాత్రమే కాకుండా అన్ని కులాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి పుస్తె, మెట్టెలు సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కూతురు,వారి బంధువులు మాదిశెట్టి సదానందం గుప్త,యాద శ్రీనివాస్, తోట శ్రవణ్‌కుమార్, సందీప్ గుప్తా, వర్మ, నవీన్ తదితరులు ఉన్నారు.

## కానిస్టేబుల్ నాగేంద్రబాబుకు అభినందనలు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 26 (జనం సాక్షి) :** ఈనెల12వ తేదీ నుండి16 వరకు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన 67 వ "ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్"లో పోలీస్ ఫోటోగ్రఫీ, పోలీస్ వీడియోగ్రఫీ నందు ప్రతిభ కనబరిచిన మామునూరు వరంగల్ లోని నాలుగో బెటాలియన్ కానిస్టేబుల్ నాగేంద్రబాబుని నాలుగో బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి అభినందించారు. పోలీస్ డ్యూటీ మీట్ నందు ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ లలో జాతీయస్థాయిలో ట్రోఫీలు సాధించినందుకు కమాండెంట్ అభినందించారు. డ్యూటీ మీట్లో తెలంగాణకు మొత్తంగా 12 పథకాలు, ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర డిజిపి ప్రశంసించారు.

## కుక్కల దాడిలో 16 గొర్రెలు మృతి



**దంతాలపల్లి ఫిబ్రవరి 26(జనం సాక్షి) :** కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని బొడ్లాడ గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే బొడ్లాడ గ్రామానికి చెందిన గౌరు వీరయ్య యాదవ్ తన ఇంటి ఆవరణంలో గొర్రెల షెడ్డు వేసుకొని 70 గొర్రెలను పెంపకం చేస్తున్నాడు . రోజు మాదిరిగానే గొర్రెలను షెడ్డులో ఉంచాడు, ఆదివారం ఉదయం వచ్చేసరికి గొర్రెలు మృతి చెంది ఉన్నాయి. కుక్కలు దాడి చేయడంతో 16 గొర్రెలు మృతి చెందాయని బాధితుడు వీరయ్య తెలిపారు. సుమారు రెండు లక్షల కు పైగా నష్టం వాటిల్లిందని వాపోయారు. నష్టపోయిన వీరయ్య ను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## '65 మిలియన్' సంవత్సరాల శిలాజాలు లభ్యం

- వెలికితీసిన ప్రముఖ పురావస్తు పరిశోధకులు సముద్రాల సునీల్
- సిరామిక్ పైప్‌లకు వినియోగించే మట్టిలో అరుదైన శిలాజాలు
- రాంపూర్ వేదికగా అద్దంకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరిశోధనలు

ఎండీ మునీర్, సీనియర్ జర్నలిస్టు



గత చరిత్రకు నిదర్శనాలుగా నిలిచే దాదాపు 65 మిలియన్ సంవత్సరాల క్రితం అంతరించిపోయిన పాజియోఫిలమ్, పిలోఫిలమ్, టీనియోప్టెరిస్, మొక్కల శిలాజాలు రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లా, సిరిపూర్ కాగజ్ నగర్ మండలం, రాంపూర్ గ్రామంలో బయటపడ్డాయి. రాంపూర్ గ్రామంలో అద్దంకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ పురావస్తు పరిశోధకులు సముద్రాల సునీల్ ఈ అరుదైన శిలాజాలను వెలికితీశారు. స్థానికంగా తయారు చేసే సిరామిక్ పైప్‌లకు వినియోగించే మట్టిలో ఈ శిలాజాలు వెలువడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురావస్తు పరిశోధకులు సముద్రాల సునీల్ మాట్లాడుతూ., సుమారు 6.5 కోట్ల సంవత్సరాల క్రితం ఈ ప్రదేశం చిత్తడి నేలలతో చెరువు ప్రాంతంగా వుండేదని తెలుస్తుంది. ఈ వృక్ష జాతులకు చిత్తడి నేలలు, సరస్సులు, నదీతీరా జలమార్గాల అంచులు అనుకూలమైన వాతావరణంగా వుండేదని లభ్యమైన వృక్ష శిలాజాలను బట్టి తెలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ శిలాజాలు క్లస్టర్ విశ్లేషణ ఆధారంగా అరౌకారియాసికి సంబంధించినవి కావొచ్చని వివరించారు. కేవలం ఈ మొక్క శిలాజాలే కాకుండా ఈ ప్రాంతంలో మరికొన్ని రకాల జంతువుల శిలాజాలు కూడా దొరికాయని, వాటిపై మరిన్ని పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. అద్దంకి ఫౌండేషన్ సహాయంతో ఆసిఫాబాద్ జిల్లాలో మరికొన్ని ప్రాంతాల్లో కూడా పరిశోధిస్తున్నట్లు, అరుదైన ఎంతో ఘన చరిత్రను నేటి తరానికి అందించే విలువైన శిలాజాలను వెలికితీయనున్నామని సునీల్ అన్నారు. ఈ పాజియోఫిలమ్ మొక్కలు లేట్ జురాసిక్ కాలం నుంచి క్రెటేషియస్ యుగం చివరి వరకు జీవించి వుండేవని మహారాష్ట్రకు చెందిన గోండ్వానా యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ నుస్రత్ బాబర్ తెలిపారు. ఈ పరిశోధనలో పురావస్తు పరిశోధకుడు సముద్రాల సునీల్‌తో పాటు అద్దంకి ఫౌండేషన్ చైర్మన్ అద్దంకి కిరణ్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఎడవల్లి కృష్ణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు ఎడవల్లి కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసంలో సోమవారం కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

### మోడీ ప్రభుత్వ ధమనకాండకు నిరసనగా

# జనగామలో దిష్టిబొమ్మ దహనం



**జనగామ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని ఢిల్లీలో లక్షలాదిమంది రైతులు చేస్తున్న ఆందోళన కారులపై బిజెపి మోడీ ప్రభుత్వం విపరీతమైన లాటి చార్జ్ చేయడమే కాకుండా, భాష్పవాయు ప్రయోగాలతో పాటు,కాల్పులు జరపడం వల్ల ఒక యువరైతు మరణించడాన్ని, నిరసిస్తూ తీపి ఇప్పటి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మంది కార్యకర్తలతో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మోడీ విధానాలను సిపిఐ పార్టీ చాలా తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. మోడీ ప్రభుత్వం గత సంవత్సరము లక్షలాది మంది రైతులు ఢిల్లీ నగరంలో చుట్టుముట్టిన సందర్భంగా ఒక సంవత్సరం పాటు ఢిల్లీలో శాంతియుతంగా ధర్నాలు చేస్తున్న క్రమంలో అప్పటికే సుమారు 800 మంది రైతులు మరణించడం, తృప్తి పడని బిజెపి ప్రభుత్వం తాత్కాలికంగా మూడు చట్టాలను రద్దు చేసిన,నేటి వరకు వాళ్ళకి ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని నెరవేర్చని ప్రభుత్వం, తిరిగి రైతులు గతంలో ప్రభుత్వం ఇచ్చిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని శాంతియుతంగా ఆందోళన చేయడానికి అనేక రాష్ట్రాల నుంచి లక్షలాది మంది రైతులు ఢిల్లీ నగరం చేరుకోగా న్యాయమైన రైతులసమస్యను పరిష్కరించ వలసినటువంటి మోడీ ప్రభుత్వం రైతులపై భస్పవాయు గోలీలు ప్రయోగించడం దారుణమన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని చిత్తూ చిత్తుగా ఓడించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని రాజారెడ్డి అన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు మ్మ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్ధన చొప్పరి సోమయ్య, జువారి రమేష్,కావటి యాదగిరి రావుల సదానందం పాతూరు ప్రశాంత్, చలోజు మల్లేశం గుంటి కుమారస్వామి, తోట రమేష్, గూడెల్లి రాజు, చామకూర యాకుబ్,మోటి శ్రీశైలం దయ నగేష్, గుగులోత్ సఖి,తిప్పర బోయిన సిద్దులు పాల్గొన్నారు.

## నేడు హన్మకొండకు మేడారం హుండీలు



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి26(జనంసాక్షి) :** మేడారం సమక్క-సారలమ్మ మహా జారత దిగ్విజయంగా ముగిసింది. దీంతో అధికారులు నేడు మేడారం నుంచి హుండీ లను హన్మకొండకి తరలిం చనున్నారు. హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఈనెల 29 నుంచి హుండీ లను లెక్కించనున్నారు. మేడారం జారతలో మొత్తం 512 హుండీలను అధికా రులు ఏర్పాట్లు చేశారు. పది రోజుల పాటు లెక్కింపు కొనసాగనుంది.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
27 ఫిబ్రవరి 2024

## చంద్రశేఖర్ ఆజాద్

# స్వాతంత్ర్య పోరాటంలో అగ్నిజ్వాల



200 సంవత్సరాల బ్రిటిష్ నియంతృత్వ నిరంకుశ పరిపాలన నుండి భారతీయులను విముక్తి పరుచుటకై భారత దేశ స్వతంత్ర ఉద్యమంలో ఎగిసి పడిన ఎన్నో విప్లవ కెరటాలు ఎన్నో విప్లవజ్వాలలో దేశాన్ని స్వతంత్ర ఉద్యమం వైపు నడిపించాయి. ముఖ్యంగా 1857 మొదటి స్వతంత్ర ఉద్యమం పోరాటం తరువాత 1885 జాతీయ కాంగ్రెస్ పార్టీని హామీ వచ్చేసి అతివాదులు మితవాదులుగా అనేకమంది స్వతంత్ర సమరయోధులు భారతదేశాన్ని దాస్య సంకెలాల నుండి విముక్తి పరుచుటకై పోరాటం చేసిన మహనీయులు ఎందరో వారిలో ప్రముఖులు దేశానికి స్వేచ్ఛ స్వతంత్రం కావాలని అది వచ్చేంతవరకు పోరాటం ఆగదని ఓ విప్లవ అగ్ని కెరకంగా పడిన విప్లవ స్వతంత్ర ఉద్యమ నాయకుడు చంద్రశేఖర్ ఆజాద్. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రముఖ విప్లవకారుడు. 1906 జూలై 23న భాగల్‌పూర్‌లో జన్మించిన ఆయన, చిన్నతనంలోనే దేశభక్తి భావాలతో నిండిపోయారు. గాంధీజీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరి ఉద్యమంలో పాల్గొని 1921 సంవత్సరములో తన15 ఏళ్ల వయసులోనే జైలు శిక్ష అనుభవించాడు. కోర్టులో న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు నా పేరు ఆజాద్ నా తండ్రి పేరు స్వాతంత్రము నా ఇల్లు జైలు అని చాలా పదునైన సమాధానాలు ఇచ్చారు. చంద్ర శేఖర్ తండ్రి సీతారాం తివారి ఒక సంస్కృత పండితుడు. చిన్నప్పటి నుంచే చంద్ర శేఖర్ చాలా తెలివైనవాడు. అయితే, సంస్కృతం చదవడం పట్ల ఆయనకు ఎప్పుడూ ఆసక్తి లేదు. 1921లో, గాంధీజీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమం చంద్ర శేఖర్‌ను ఎంతగానో ప్రభావితం చేసింది. చంద్ర శేఖర్ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. 1922లో, భారతీయ జాతీయ కాంగ్రెస్ యొక్క అధ్యక్షుడిగా ఎన్నికైన సి.ఆర్.దాస్ స్థాపించిన హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ లో చేరారు. 1925వ సంవత్సరం ఆగస్టు 9వ తేదీన బ్రిటిష్ ప్రభుత్వం రైలు దోపిడీపీ పాల్పడ్డారు రాంప్రసాద్ బిస్మిల్ ప్రేరణతోటి విప్లవ భావాలను పెంపొందించుకొని ఆ తరువాత కొంతకాలం రహస్య జీవనాన్ని గడిపారు ఉత్తరప్రదేశ్ లోని పోర్చారణ్యంలో సతార్ నది పక్కన ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో కుటీరంగా ఏర్పాటు చేసుకొని శంకర బ్రహ్మచారి స్వామీజీగా ఉంటూ కొంతకాలం పరోక్షంగా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఆ తర్వాత 1928 సెప్టెంబర్ లో భగత్ సింగ్ తో కలిసి హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థతో ఏకమై స్వతంత్ర ఉద్యమంలో అత్యంత ఉధృతంగా పాల్గొన్నారు. 1928 సంవత్సరంలో సైమన్ గో బ్యాక్ ఉద్యమంలో భాగంగా లాలా లజపతి రాయిని కొట్టి చంపినటువంటి స్కాట్ అనే బ్రిటిష్ అధికారిపై అత్యాచారానికి ప్రయత్నం చేసి తన పక్కనున్నటువంటి కాల్చి చంపారు ఆజాద్ చంద్రశేఖర్. హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే ఒక విప్లవకర సంస్థ, ఇది బ్రిటిష్ పాలన నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి సాయుధ పోరాటాన్ని ప్రోత్సహించింది. చంద్ర శేఖర్ త్వరలోనే హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్లో ముఖ్య నాయకులలో ఒకరిగా ఎదిగారు. 1928లో, చంద్ర శేఖర్ భగత్ సింగ్‌తో కలిసి పనిచేయడం ప్రారంభించారు. 1928లో లాహోర్‌లో జాన్ సాండర్స్ హత్యలో వీరిద్దరూ పాల్గొన్నారు. చంద్ర శేఖర్ తనను తాను "ఆజాద్" అని పిలుచుకోవడం ప్రారంభించారు. దీని అర్థం "స్వేచ్ఛా".

1929 మే రెండవ తారీఖున చంద్రశేఖర ఆజాద్ ఝూన్సీలో ఉన్నాడని తెలుసుకున్న బ్రిటిష్ పోలీసులు ఝూన్సీ నగరం మొత్తాన్ని గాలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది ఆ తర్వాత పార్లమెంటుపై దాడి కేసులో అరెస్టు అయిన భగత్ సింగ్ రాజ్గురి సుఖదేవులను జైలు నుంచి విడిపించడానికి 1931 సంవత్సరంలో ఆజాద్ చంద్రశేఖర్ జోహార్ లాల్ నెహ్రూ ని కలిసి భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులను పార్లమెంటు దాడి కేసు నుంచి విడిపించవలసిందిగా విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం రాలేదు. అదే రోజు 1931 ఫిబ్రవరి 27న, చంద్ర శేఖర్ ఆజాద్ అలహాబాద్‌లోని అల్ఫ్రెడ్ పార్క్‌లో బ్రిటిష్ పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు బ్రిటిష్ అధికారులను కాల్చి చంపారు తన తుపాకీలో ఒకే గుండు ఉండటంతో బ్రిటీష్ వారి చేతుల్లో చావటం ఇష్టం లేక తన దగ్గర ఉన్నటువంటి తుపాకీతో తన్ను తాను కాల్చుకొని దేశం మాత స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించుకున్న మహనీయుడు ఆజాద్ చంద్రశేఖర్. నేటి యువత మన యువ స్వతంత్ర సమరయోధుల జీవిత ఆశయాలను తెలుసుకొని దేశ అభివృద్ధిలో దేశ అభ్యున్నతలో భాగస్వామ్యాలు కావలసిన అవసరం, ఆవశ్యకత నేటి యువతపై ఉందని తెలియజేస్తూ ఫిబ్రవరి 27 ఆజాద్ చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న.



**పి గోపాలకృష్ణ**
**దేవరకొండ**
**8499066019**

# 'ఎస్టీ'ల్లో ఆదివాసీల భాగస్వామ్యమేది?

***తెలంగాణ లో ఆదివాసీల భాగస్వామ్యం జనాభా లెక్కన ఉండడం లేదని, ఎస్టీ లలో అన్యాయం జరుగుతున్నది, అనే భావన వారిలో నాటుక పోతున్నది. ఆదివాసీలు దేశ జనాభా లో 8.6 శాతం ఉన్నారు. నిజానికి దేశంలో ఆదివాసీ జిల్లాలు, ప్రాంతాలు కలిపి ఒక ఆదివాసీ, దండకారణ్య రాష్ట్రం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఎక్కడికక్కడ చీల్చి ఇతర చిన్న చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేశారు.దేశంలో పది కోట్ల 40 లక్షల వరకు 2011 జనాభా లెక్కన ఆదివాసీలు ఉన్నారు. మొత్తం ఖనిజ సంపద అంతా వారు ఉండే ప్రాంతాల్లోనే ఉంది. ఖనిజాలను దోపిడీ చేసుకోడానికి వారి గూడాలను, గ్రామాలను, వారి జీవన ఆధారం అయిన అడవిని వారికి కాకుండా చేసారు. చేస్తున్నారు. వారిని ఊరు, ఊరు, ప్రాంతం, ప్రాంతం బతుకు కోసం పరుగులు తీసే పరిస్థితి ని తీసుకొచ్చారు. సోకాల్డ్ అభివృద్ధి పేరిట ఆదివాసీల జీవన ఆధారం ను వారికి కాకుండా చేశారు. మినరల్స్ కోసం వారి నుంచి రాజ్యాంగం ఇచ్చిన జీవించే హక్కును హరించే పరిస్థితి వచ్చింది.***





అటు లద్దాఖ్ లో, ఇటు చెత్తిస్ గడ్ హాస్ దేవ్ అడవుల్లో తమ బతుకు కోసం పర్యావరణం ను కాపాడుకోడానికి ఆదివాసీలు పోరాడుతున్నారు.ఇటు తెలంగాణ లోని గోదావరి తీరం లో బొగ్గు నిక్షేపాలు ఉన్న ప్రాంతాలు కూడ ఆదివాసీలు ఉన్న మెజారిటీ ప్రాంతాలే అంటే అతిషయోక్తి కాదు.పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ లో కాంగ్రెస్ కు అన్ని సీట్లు కైవసం అయ్యే పరిస్థితి ఉన్నది.ముఖ్యంగా ఆదిలాబాద్,లో కాంగ్రెస్ గాలి చాలా స్పష్టంగా కనిపిస్తున్నది.అయితే ఇక్కడ ఆదిలాబాద్ లో ఆదివాసీల లకు కాంగ్రెస్ టికెట్ ఖాయం అయితే తప్ప కాంగ్రెస్ కు విజయం సిద్దించే పరిస్థితి ఉండదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ లో ఆదివాసీకి టికెట్ ఇచ్చి ఉంటే కాంగ్రెస్ అక్కడ విజయం సాధించేది. నిజానికి ఎస్టీ లకు లభిస్తున్న రిజర్వేషన్ లలో ఆదివాసీల భాగస్వామ్యం కనీసం 50 శాతం కూడ తెలంగాణ లో ఉండడం లేదు. రాజకీయాల్లో, ఉద్యోగాల్లో, అన్ని రంగాల్లోను ఇదే పరిస్థితి ఉన్నది. రాష్ట్రం లో ప్రస్తుతం ఆదివాసీ అయిన ములుగు ఎమ్మెల్యే సీతక్క మంత్రి గా ఉన్న నేపథ్యంలో ఆదివాసీల భాగస్వామ్యం మీద దృష్టిని సారించాలని, ఆదివాసీలు కోరుతున్నది. చాలా కాలంగా జరుగుతున్న ఈ అన్యాయం వల్లనే, ఆసిఫాబాద్ లాంటి ప్రాంతం లో మొన్న, అంతకు ముందు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆదివాసీని అక్కడి ఓటర్లు గెలిపించారు. ఆసిఫాబాద్ ఒక పక్కా ఉదాహరణగా పేర్కొనవచ్చు! 2019 లో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం బీజేపీ కి దక్కడానికి కూడ అభ్యర్థి ఆదివాసీ కావడమే! ఎలాగూ గాలి ఉందని, కాంగ్రెస్ ఎవరిని బడితే వారిని అభ్యర్తి ని ప్రకటిస్తే కుదురదు! ఖానాపూర్ లో మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడానికి కూడ అభ్యర్థి ఆదివాసీ కావడం కూడ ప్రధాన అంశం అనేది గుర్తించాలి. రాష్ట్రం లోని చాలా చోట్ల ఆదివాసుల్లో ఎస్టీ ల్లో తమ భాగస్వామ్యం తగ్గిపోతున్నది అనే అభిప్రాయం ఉన్నది. ఆదిలాబాద్ పార్లమెంట్ టికెట్ కేటాయింపు విషయంలో విషయంలో కాంగ్రెస్ పార్టీ, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కేటాయించిన మాదిరి తప్పు చేయకుంటే మంచిది.అనే భావన ఉన్నది. తెలంగాణ లోని రాజకీయ పార్టీ లలో, ఉద్యోగాలలో తమ భాగస్వామ్యం న్యాయంగా ఉండాలనే డిమాండ్ లో న్యాయం చాలా స్పష్టంగా లెక్కలు తీస్తే కనిపిస్తుంది!కాంగ్రెస్ నేత న్యాయ యాత్ర లో జనాభా లెక్కన పాలనలో, ఉద్యోగాల్లో, ఇతర అన్ని రంగాల్లో, చివరికి జర్నలిస్టుల లోను, రిజర్వేషన్ ల లో భాస్వామ్యం మీద ప్రతీ చోట మాట్లాడుతున్న నేపథ్యంలో దేశం అంతా బుద్ది జీవుల్లో ఈ చర్చ కొనసాగుతున్నది. విద్వేష రాజకీయాల కు బలి అవుతున్న వారిలో ఆదివాసీలు, దళితులు, మైనారిటీలు ముందు వరుసలో ఉన్నారు!రాహుల్ న్యాయ యాత్రలో చాలా విషయాలు తెర మీదికి వస్తున్నాయి. అందరికీ అవి తెలిసినవే అయినా, తెలియనట్టు ఉండడం కూడ అతి పెద్ద దిద్దుకోలేని తప్పు అవుతుంది. భవిష్యత్తును దెబ్బ తీస్తుంది. భవ్యత్తు తరాలు క్షమించవు! అనేది గుర్తెరుగుతే మంచిది!బంజారా (లంబాడి) లను కూడ ఎస్టీ జాబితా లోకి తీసుకున్నారు. ప్రభుత్వం వారికి రిజర్వేషన్ కల్పించడం లో ఎలాంటి అభ్యంతరం లేదు.వారి భాగస్వామ్యం వారికి ఉన్నది. ఆ విషయం లో వివాదం ఇక్కడ లేదు.అయితే దేశానికీ స్వాతంత్ర్యము వచ్చిన నాటి నుంచి కూడ ఆదివాసీలు రిజర్వేషన్ లలో భాగస్వామ్యం కల్పించే విషయం లో చాలా అన్యాయం కు గురి అవుతున్నారు. ఆ దిశన ప్రభుత్వం, రాజకీయ పార్టీ లు యోచించాలి! భవిష్యత్తు లో విషయం సమస్యాత్మకంగా మారకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉన్నది!



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

## చారిత్రాత్మకమైన ఆర్ట్స్ కళాశాల

# సుదీర్ఘ పరిపాలకుడు బన్న ఐలయ్య!

***ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి విద్య, ఉన్నత విద్యా కేంద్రంగా పేరుగాంచిన కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల శత వసంతాలు జరుపుకుంటున్న చారిత్రాత్మకమైన కళాశాలకు సుమారు ఏడు సంవత్సరాలు సుదీర్ఘంగా ప్రిన్సిపల్ గా పనిచేసిన ప్రముఖ సాహిత్యవేత, విమర్శకుడు, విద్యా మేధావి ఆచార్య బన్న ఐలయ్య పరిపాలనదక్షతతో కళాశాల సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం పాటుబడిన వ్యక్తులలో బన్న ఐలయ్య మొదటి వరుస కోవలోని వ్యక్తి!.***



సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతం నుండి ఒక అడుగు ముందుకేసి కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం లో ఆచార్యుడిగా పనిచేస్తూ విభాగం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసిన గొప్ప వ్యక్తి ఐలయ్య. విశ్వవిద్యాలయంలో పలు పరిపాలన పదవులను సమర్థవంతంగా నిర్వహించగల శక్తియుక్తులు గల వ్యక్తులలో ఆచార్య బన్న ఐలయ్య ఒకరు. తన ఉద్యోగ జీవన ప్రస్థానంలో విభాగం అధిపతి నుండి పరీక్షల నియంత్రణ అధికారిగా, బోర్డ్ ఆఫ్ స్టడీ చైర్మన్గా, ఆర్ట్స్ డీన్గా, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ గా సుదీర్ఘ సేవలందించిన గొప్ప వ్యక్తి బన్న ఐలయ్య. అంతేకాకుండా సాహిత్య రంగంలో తనకు తానే సాటి అన్నట్లుగా, కవి విమర్శకుడు, రచయితగా యావత్ తెలంగాణలో సీనియర్ ఆచార్యులుగా వెలుగొందిన వ్యక్తి బన్న ఐలయ్య. విద్యార్థిగా ఎన్నో కష్టనష్టాలకు ఓనర్జీ పట్టు వదలని విక్రమార్కుడి లాగా ఎన్ని కష్టాలు ఎదురైన ఎదురోడి పోరాడి ఉన్నత శిఖరాలకు చేరుకున్న సాహిత్య శిఖరం బన్న ఐలయ్య. కేంద్ర తెలుగు సాహిత్య అకాడమీ గౌరవ సభ్యునిగా నియమింపబడ్డారు. కేవలం సాహిత్య కారుడు కాకుండా పరిపాలన దక్షత గల వ్యక్తులలో బన్న ఐలయ్య ముఖ్యుడని చెప్పవచ్చు.

ఐలయ్య కలము నుండి జాలు వారిన ముఖ్యమైన సాహిత్య బండగారం మేజర్ రీసర్చ్ ప్రాజెక్ట్ యు జి సి స్పాన్సర్డ్ చేసిన తెలుగు సాహిత్యం పై మాత్మ గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభావం అనే అంశంపై నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మైనర్ రీసెర్చ్ ప్రాజెక్టుల్లో కన్యాశుల్కం, వరవిక్రయం వైవిధ్యం, ఆధునిక తెలుగు కవిత, దళిత్ కవిత్వం, ప్రాజెక్టులను యుజిసి మంజూరు చేసింది. బన్న ఐలయ్య తన రచనలలో ముఖ్యమైనవి 15 పుస్తకాలు రాయడం, ఇందులో క్రిటిసిజం 13, పోయెట్రీ రెండు, 31 పుస్తకాలను ఎడిట్ చేయడం, వివిధ అంశాలపై కొంతవరకు వ్యాసాలు రాయడం జరిగింది. వివిధ సెమినార్లలో(సదస్సులలో) 82 పరిశోధన పత్రాలను సమర్పించారు 29 అవార్డులను పొందారు. బన్న ఐలయ్య నాయకత్వంలో 8 సెమినార్లను నిర్వహించడం జరిగింది, సింపుల్ వర్క్ షాప్ లు నాలుగు, అకాడమిక్ స్టాఫ్ కాలేజ్ రిసోర్స్ పర్సన్ గా ఆరు సదస్సులో పాల్గొన్నారు, స్మార్క్ ఉపన్యాసాలు మూడు, ఎక్స్టెన్షన్ లెక్చర్లు 20, రేడియో ప్రసంగాలు 42, పోయెట్రీ బ్రాడ్ కాస్ట్ ఇన్ ఏఐఆర్ 12, ఎఫ్ఎం టీవీ ప్రసంగాలు 18 కవి సమ్మేళనం 45, బిరుదులు సాహిత్య పరిషక సుధాకర( బహూకరణ సాహిత్య పరిషత్ కరీంనగర్), సాహిత్య జ్యోతి బౌకరణ తెలుగు భాష పరిరక్షణ సమితి( జగిత్యాల్), జనరల్ కౌన్సిల్ మెంబర్ ఇన్ కేంద్ర సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ, జీవితకాల సభ్యత్వం కలిగిన తెలంగాణ సాహిత్య పరిషత్( హైదరాబాద్), ఆచార్య ఐలయ్య పర్యవేక్షణలో 22 పిహెచ్డి డిగ్రీలు, 25 ఎన్ఫిల్డ్ డిగ్రీలు ఐలయ్య ఆధ్వర్యంలో రూపొందించబడ్డాయి.15 పుస్తకాలకు ఎడిటర్ గా వ్యవహరించారు.

పరిపాలన పదవులు: చారిత్రాత్మకమైన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రధాన పరిపాలకుడిగా 2021 నుండి 2024 ఫిబ్రవరి వరకు, కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ గా 2021 22 లో పని చేశారు, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, డైరెక్టర్ ఎస్సీ ఎస్టీ సెల్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా పని చేశారు. అదేవిధంగా కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అధిపతిగా, బోర్డర్స్ స్టడీస్ చైర్మన్గా, శాతవాహన విశ్వవిద్యాలయం తెలుగు విభాగం బి ఓ ఎస్ గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబెర్ గా, ఎస్సీ ఎస్టీ సెల్ స్టాండింగ్ కమిటీ మెంబర్, బోర్డర్ చైర్ పర్సన్ పీజీ కోర్సెస్ కేయు, మెంబర్ అడ్వైజర్ కమిటీ సంస్కృత్, వివిధ కళాశాలల కు గవర్నింగ్ బాడీ మెంబర్గా, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గవర్నమెంట్ చైర్మన్ గా పని చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కమిటీలలో మెంబర్గా పని చేశారు. ఇందులో సబ్జెక్టు ఎక్స్పర్ట్ గా, కేంద్ర సాహిత్య అక్కడ మీ మెంబర్గా, జనరల్ కౌన్సిల్ మెంబర్గా, కాళోజీ పురస్కారం కమిటీ సభ్యులుగా, సుమారు 14 రాష్ట్ర ప్రభుత్వ కమిటీలలో పని చేశారు. అంతేకాకుండా వివిధ సాహిత్య, సామాజిక ఏడు కమిటీలలో సభ్యులుగా కొనసాగారు. ఒక మాటలు చెప్పాలంటే ఆచార్య బన్న ఐలయ్య తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల తెలుగు విభాగంలో సీనియర్ ఆచార్యులుగా పని చేశారు.

2. ప్రొఫెసర్ బన్న ఐలయ్య మూడున్నర దశాబ్దాల పాటు భాషా సాహిత్యం బోధనలో పరిశోధనలో నిబద్ధతతో నిమగ్నమయ్యారు. పరిశోధక విద్యార్థులను ప్రాణ మిత్రులుగా భావించి ఆదరించారు. విశ్వవిద్యాలయ ఆచార్యులుగా కొంగుబంగారంగా అధికారులకు తలలో నాలుకల విలసిల్లారు. చాలావరకు సాంప్రదాయ సాహిత్య పరిశోధనకు ఆ విలువలకు అలవాలమైన కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆధునిక దృష్టిలో శాస్త్రీయ బావలతో కూడిన రచనలను చేసిన గొప్ప వ్యక్తి ఐలయ్య. అస్తిత్వ ఉద్యమాల సాహిత్య పరిశోధకులకు తధానుగునమైన పాఠ్యప్రణాళిక కు ఐలయ్య పెద్దపీట వేశారు. దళిత బహుజన తెలంగాణ ఉద్యమ దృక్పథంతో సాహిత్యాన్ని మూల్యాంకనం చేసిన తాజా పరిశోధన పద్ధతులను విద్యార్థులకు బోధించారు. ప్రజాస్వామ్య బద్ధమైన ఉద్యమాల జాడలో సామాజిక సాహిత్య కార్యకర్తగా తన వంతు పాత్రను పోషించారు. ఉత్తమ గురువు గానే కాకుండా ప్రభావశీలమైన కవిగా ఆయన విమర్శకుల మెప్పు పొందారు. తెలంగాణ జీవితాన్ని ఉద్యమ ప్రభావాన్ని ఆయన ఎంతో దార్శనిక దృష్టితో విషాధికరించారు. తొలి దశ తెలంగాణ ఉద్యమ వెలుగులో ప్రజా కవి కాళోజీ కవిత్వ స్వరూప స్వభావాలను సముచితంగా వివేసించారు. వేరువేరు కాలాల్లో రెండు విభిన్నమైన సామాజిక సమస్యల కేంద్రంగా వెలుబడిన కన్యాశుల్కం, వరవిక్రయం నాటకాల్లోని రచన వైవిధ్యాలను సూక్ష్మ పరిశోధనలతో పరామర్శించారు. ఐలయ్య వందకు పైగా పరిశోధన వ్యాసాలకు సారిధ్యం వహించారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిన కవులుగా రచయితలుగా తీర్చిదిద్దారు పరిశోధకునిగా మాత్రమే కాకుండా సంపాదకుడుగా కూడా ఐలయ్య కృషి చేశారు. తెలుగు సాహిత్య పరిశోధనకు విమర్శ ఉపయోగపడే పలు గ్రంథాలను సంకలనాలను తన సంపాదకత్వంలో ప్రచురించారు. పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు తెలంగాణ సోయితో తెలుగు పాఠ్య గ్రంథాలను రూపొందించడంలో ఆయన పుస్తకాలను సంపాదకుడిగా ఐలయ్య అత్యంత కీలక పాత్ర పోషించారు. తాను తలపెట్టిన ఏ పనినైనా అంకితభావంతో పనిచేసే గుణం గల గొప్ప సాహిత్యవేత ఐలయ్యదని చెప్పాలి.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్
కాకతీయ విశ్వవిద్యాలయం

# గుజరాత్‌లో మోడీకి చుక్కలు చూపించిన ఐపీఎస్ ఆఫీసర్ సంజీవ్ భట్!

***సంజీవ్ భట్ ఈ పేరు వింటేనే దేశంలోనే అత్యంత శక్తివంతమైన పదవుల్లో ఉన్న రాజకీయ నాయకులు మోడీ అమిత్ షా లకు కంటిమీదకునుకు ఉండదు. ఇతని జీవిత చరిత్ర ఏ పోలీస్ స్టోరీ సినిమా కంటే తక్కువ కాదు. 2002 లో మోడీ సీఎంగా ఉన్నపుడు జరిగిన అల్లర్ల లో మోడీ పాత్రకు ప్రత్యేక్ష సాక్షిగా ఉన్నారు. గోద్రా ట్రైను దుర్ఘటన తర్వాత మోడీ తన ఇంటివద్ద పోలీసు ప్రముఖులుతో ఏర్పాటు చేసిన సమావేశంలో హిందువులు తమ కోపాన్ని మైనార్టీల పై చూపించ నివ్వండి మీరు ఎవరు అపొద్దు అని మోడీ చెప్పడం తాను విన్నానని కోర్టు ముందు నిర్భయంగా చెప్పారు . సరిగ్గా దాని తర్వాతే గుజరాత్ వ్యాప్తం గా మతగార్షణలు జరిగాయి. ఈ అల్లర్లలో 2000 కు పైగా అమాయకులు చనిపోయారు అందులో 90% మైనార్టీలే కావడం గమనార్హం. ఇదే విషయాన్ని అప్పటి హెూం మంత్రి హరెన్ పాండే కూడా చెప్పారు కాగా ఆతరువాతే ఆయన హత్య జరుగుతుంది.***



సంజీవ్‌భిభట్ నీ సబర్మతి జైలు సూపరిటెండెంట్ గా మర్చినపుడు అక్కడి ఖైదీలలో ఆయన పై విపరీతం గా ఆదరణ పెరిగింది హరిన్ పాండే ను చంపిన నిందితుల్లో ఒకరుతో సంజీవ్ భట్ కలవడం జరిగింది హెూం మంత్రి హరిన్ పాండే ను కన్సీరాం చపినట్లు అతను తెలిపారు అనూహ్యంగా ఆ తరువాత కంన్సిరాం హత్యకు గురి అవుతాడు . జైలు సూపరంటెండెంట్ గా అయిన కొద్ది నెలలకే సంజీవ్ భట్ ను మళ్లీ ట్రాన్స్ ఫర్ చెయ్యడం జరుగుతుంది . దీనికి కారణం గుజరాత్ అల్లర్లు హరున్ పాండే హత్య కేసుకు సంబంధించిన అన్ని ఫైల్ లను క్లోజ్ చెయ్యమని బీజేపీ అమిత్ షా కోరడం. దాన్ని నిరాకరించి నందుకే ఆయనను సుపెరిండెంట్ పోస్టు నుండి బదిలీ చేశారని మహేష్ భట్ ఆరోపించారు. ఆయన బదిలీకి వ్యతిరేకంగా 2000 కు పైగా ఖైదీలు నిరాహార దీక్ష చేశారు.

మరో పక్క 1990లో జాంనగర్‌లో జరిగిన మతఘర్షణాలను ఆపేందుకు అప్పుడు ఎస్పీగానున్న సంజీవ్ భట్ 150 మందిని అదుపులో తీసుకున్నారు. అందులో ఒకడు అనారోగ్యంతో చనిపోగా అతని సోదరుడు పోలీసులపై కేసు పెడ్డటం ఆ కేసులో 8 మంది పోలీసులపై ఆరోపణలు ఉండగా అందులో సంజీవ్ భట్ పేరు ఉండటం తో సంజీవ్ భట్ ను ఇందులో లాగి ఈ రోజు ఆయనను యావజ్జీవ శిక్ష వేయించడం లో కేంద్రం సఫలమైంది . దీనిపై అతనిది ఏ తప్పూ లేదని 1990 లో వినతి పత్రాన్ని పెట్టిన అప్పటి గుజరాత్ ప్రభుత్వమే 2011 లో ఆయన మోడీ అమిత్ షా కు వ్యతిరేకంగా అఫిడవిట్ పెట్టిన తర్వాత తన వినతి పత్రాన్ని వెనక్కు తీసుకోవడం గమనించ వలసిన విషయం దాంతో ఆయన పై పోలీస్ విచారణలు ముమ్మరం గా జరిగాయి .

మరో పక్క ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రశ్నిస్తున్నందుకు ఆయన్ను విధి నుండి తొలగించడం జరిగింది దీనికి ప్రభుత్వం చెప్పిన కారణం కేవలం ఆయన డ్యూటీ లో లేనప్పుడు అఫీషియల్ వాహనం వాడటం, తనకు సంబంధం లేని కేసుల్లో తలదుర్చడమే. సంజీవ్ భట్ ఒక నిజాయితీ గల పోలీస్ అధికారి ఏ రాజకీయ ప్రలోభాలకు లొంగలేదు ఆయనకు తోడుగా ఉన్న 6 గురూ ప్రత్యేక్ష సాక్షులలో 4 గురూ మాట మార్చగా ఇద్దరు అదే మాట పై కట్టుబడి ఉన్నారు.

2011లో ఒక సంస్థ ఆయనను సమ్మనానికి పిలిచినప్పుడు ఆయన దీనికి నిరాకరించారు కారణం ఆ సంస్థ కి చెందిన సభ్యులలో ఒకరు సిక్కుల ఊచకోత లో నిందితుడు అయ్యి ఉండటమే దీన్ని బట్టి ఆయన వ్యక్తిత్వం ఎలాంటిదో తెలుసుకోవచ్చు. గుజరాత్ అల్లర్లలో 100 మందిని చంపానని స్వయంగా చెప్పిన బాబు బజరంగీకి బైల్ లభించింది కానీ ఒక పోలీసు అధికారికి నిజాయితీగా ఉన్నందుకు బహుమానంగా బైల్ నిరాకరణ. మన న్యాయవ్యవస్థ యలా ఉందో దీన్ని బట్టి చెప్పవచ్చు . అందుకు భయపడే ఇప్పుడు డిల్లీ అల్లర్లపై వీళ్ళను ప్రశ్నించడానికి ఏ ఐపీఎస్ అధికారి ముందుకు రావడం లేదు.

**- ఓమర్ షేక్**

## చంద్ర శేఖర్ ఆజాద్

స్వేచ్ఛ కోసం పోరాడిన ధీర యోధుడు!
చంద్ర శేఖర్ ఆజాద్, మన భరత భూమి పై ఉదయించిన సూర్యుడు.!!
బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగాఆయన పోరాటం ఒక మహా యుద్ధం!
హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపకుడు
భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన ధైర్యశాలి!!
కాకోరి రైలు దోపిడీ, భగత్ సింగ్ తో పాటు ధైర్య సాహసాలు ప్రదర్శించి బ్రిటిష్ వారితో పోరాడిన వీరుడు!
ఆజాద్ అనే పేరుకు తగినట్లుగాస్వేచ్ఛ కోసం ఎల్లప్పుడూ స్వేచ్ఛగా ఎగిరిన ధీరోదాత్తుడు!!
ఆయన త్యాగం మనకు స్ఫూర్తిగా నిలుస్తుంది!
భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాన్ని తృణ ప్రయంగా త్యాగం చేశాడు!!
చంద్ర శేఖర్ ఆజాద్, మన భారతదేశ హీరో!
ఆజాద్ పేరు ఎల్లప్పుడూ భారత ప్రజల హృదయాల్లో ఉంటుంది.



**పూసపాటి వేదాద్రి**
**కవి సాహితీ విశ్లేషకులు**
**9912197694**

# జై కిసాన్

రైతుమాట ఇది భంగపడ్డ
రైతుబాట ఇది
కడుపు ఎండితే గుండె మండితే
రైతుభాష ఇది
దెబ్బ మీద దెబ్బ తగిలి విలవిల్లాడిన
రైతుఘోష ఇది
అధికారం కోసం దేవులాట కాదు
సింహాసనం కోసం పాకులాట కాదు
హామి జూటైతే
నిప్పు రాజేసారు
గత ప్రకటన అబద్దమైతే
చెలరేగారు పోరు
పంట గిట్టుబాటు ధరకై
నెత్తినోరు మొత్తుకుంటున్న రైతుకి
నిపుణుల హెచ్చరికలు ఖాతరుచేయని
ప్రజాప్రతినిధికి పోరు రైతుకి
స్వామినాథన్ సిఫార్సులు పట్టించుకోనీ
ప్రభుత్వానికి ఉత్తపోరు కాదు ఉత్తమపోరు
సుఖబోగాలకో అష్టైశ్వర్యాలకో పోరు కాదిది
ఉనికి చాటుకోవడానికి
ఊపిరి నిలబెట్టుకోవడానికి
రైతునాడి ముందు
రైతువాడి ముందు
ఎవరైతేనేం రైతు
తక్కువస్థాయి కాదు
లోకువస్థాయి కాదు
దేశానికి రైతు సారధి
ప్రజల ప్రయోజనాలే పరమావధి
అడిగేస్తారు కడిగేస్తారు
రైతు దమ్ముఏమిటో చూస్తారా
రైతు దుమ్మురేపితే ఎలావుంటుందో
అనుభవిస్తారా
కూలబడ్డవారు లేస్తారు
మూలబడ్డవారు తుఫానులై వీస్తారు
కరకుదనం వెనుక బాధలెన్నో
మొరటుదనం చాటున గాధలెన్నో
అడుగడుగు అశాంతితో ముఖాముఖి ఇది
సమస్యలు పట్టించుకోని నిర్లక్ష్యానికి
సమాధానమిది
కాలయాపనకి రణక్షేత్రమిది
మోహరించిన ఖాకీలు వాళ్ళకి సరిపోవు
ఎత్తిన లాఠీలు లెక్కలేదు
బ్యాక్టీరియాతో బాధలేదు
తెగుళ్లను సవాళ్లుగా ఎదుర్కొన్నారు
చీడపీడల నివారణలో
చిక్కులను చికాకులను చేధించారు
నిబద్ధతలేని నీతిమాలిన వ్యవస్థతో పోరు
అసమ్మతి అంతర్భాగమైన బహిరంగ పోరు
విలువలకి చాపచుట్టేసి దుర్నీతి ధోరణులపై పోరు
లోపభూయిష్ట వ్యవసాయ విధానాల
రూపకల్పన ప్రక్రియపై పోరు
దొంగరాజకీయం దొరతనంగా సాగుతుంటే
మూకుమ్మడి పోరు
చేసిన బాసలు చెల్లని కాసులైతే ఓపిక నశించి
రైతు మహాబలి అవతారంలో కుళ్ళి కృశించి
రైతు బాహుబలి రూపంలో
చెంపచెళ్లు మనిపిస్తారు
చతకిలవేస్తారు
రైతు కర్తవ్యనిష్టని తప్పుపడ్తారా
రైతు శాసనకర్తని ఒప్పుకోరా
భూమికి అధిపతి వాడే
భూమికి జగజ్జేత వాడ్జే
ఈ పోరు రైతు అచంచల విశ్వాసానికి
తిరుగులేని సంకేతం
కండువ మార్చినా పార్టీ ఫిరాయించినా
ఓటమి నమోదు చేసుకో
ఆకాశపు సరిహద్దును కూడా దాటిపోయేంత
పైరునిచ్చి
తప్పుచేసినవాడిలా పాతాళం లో దాక్కుంటావా
కొత్తభావాలు కొత్తవూహలు కొత్తదృశ్యాలు
రైతులోకానికి ఇప్పుడు కావాలి
చిరుదివ్వెలు వెలగాలి.. సిరినవ్వులు విరియాలి
రైతు నొసటిపైన అగ్నినేత్రం వికసిస్తే
ఎవరైనా భస్మం
గళం విప్పిన ఓ సమూహమా నీకు సలాం
కదం తొక్కిన ఓ సమూహమా నీకు గులాం
నోరెళ్ళబెట్టి చూడడానికి ఇది నాటకం కాదు
కళ్ళార్పకుండా వీక్షించడానికి ఇది సినిమా కాదు
నాగలి గట్టెక్కినప్పుడు
నాగరికత మెట్టెక్కుతుంది.. జై కిసాన్

**(ఢిల్లీ కోట ముట్టడికి రైతు ప్రయత్నం)**

**- కోటం చంద్రశేఖర్**
**9492043348**

# రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి

## సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసుల దాడి.. కొకైన్ స్వాధీనం.. పలువురు ప్రముఖులపై కేసు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** పార్టీ ముసుగులో మాదకద్రవ్యాల వినియోగం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ ఎస్ఓటి విభాగం పోలీసులు ఓ హోటల్ పై దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. ఈ మేరకు సోమవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మంజీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద్ తన మిత్రులైన సయ్యద్ అబ్బాస్ అలీ జాఫరీ, నిర్భయ్, కేదార్ లతోపాటు మరో ఆరుగురికి ఈనెల 25 వ తేదీన రాడిసన్ బ్లూ హోటల్లోని తన గదిలో పార్టీని ఏర్పాటు చేశాడు. అయితే పార్టీలో మాదకద్రవ్యాలను వినియోగించాలని భావించి కొకైన్ ను అందుకోసం




సిద్ధం చేసుకోగా విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ ఎస్ఓటి విభాగం పోలీస్ అధికారులు, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా హోటల్ పై దాడిచేసి గజ్జల వివేకానంద్ గదికి వెళ్లి చూడగా అక్కడ మాదకద్రవ్యాల వినియోగం కనిపించింది. దీంతో పోలీసులు వారి వద్ద నుండి మూడు గ్రాముల కొకైన్ కవర్లను, డ్రగ్గును వినియోగించడానికి ఉపయోగించే వైట్ కలర్ పేపర్ ను, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని వైద్య పరీక్షల నిమిత్తం గజ్జల వివేకానంద్ ను పంపించి కేసును దర్యాప్తు చేస్తున్నారు. వైద్య పరీక్షలలో మాదకద్రవ్యం కొకైన్ ను వినియోగించినట్లు రూఢీ అవుతే మాదకద్రవ్యాల నిరోధక చట్టంకింద కేసులను నమోదు చేసి కేసును దర్యాప్తు చేయనున్నట్టు పోలీసులు తెలిపారు.



# అంగన్వాడీ కేంద్రాలకు అండగా హెచ్‌బిఎల్ సంస్థ

**శామీర్‌పేట్ (జనంసాక్షి):** అంగన్‌వాడి కేంద్రలను బలోపేతం చేసే దిశగా హెచ్ బిఎల్ అలియాబాద్ కంపెనీ అధికారులు అడుగు ముందుకేస్తున్నారు. సోమవారం రోజు మండల కేంద్రం షామిర్ పేట గ్రామ పంచాయతీ వద్ద 4 అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు అంగన్ వాడి కే0ద్రాల్లో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. హెచ్ బిఎల్ సంస్థ సౌజన్యంతో చిన్నారులకు 2 జతల యూనిఫామ్ లు, పాలు, అరటిపళ్ళు పంపిణీ చేశారు. పలకలు, వేయింగ్ మిషన్ పిల్లలకు పాలు తాగేందుకుగాను కప్పులు, కూర్చున్నెందుకు చాపలతో పాటు అవసరమైన వస్తువులను అందచేశారు. అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం అందించే పౌష్టికహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ బిఎల్ పిఏ మేనేజర్ శ్రీకాంత్, కో ఆర్డినేటర్ విజయ లక్ష్మి, ఎంపీడీఓ మమత భాయి, ఎంపిపీ ఎల్లు భాయి, జడ్పీటీసీ అనిత, ఎంపీటీసీ సాయి బాబ, అంగన్వాడీ సూపర్ వైజార్ పద్మ,కార్య దర్శి మౌనిక,అంగన్వాడీ టీచర్లు రమాదేవి, నిర్మల,శకుంతల,పావని , సిఎస్సార్ అసోసియేటర్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువై.. సేవ చేసుకుంటాం

## మాపై నమ్మకం పెట్టిన అందరికీ కృతజ్ఞతలు

## డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కాంగ్రెస్‌లోకి తమను సాదరంగా ఆహ్వానించిన కాంగ్రెస్ తెలంగాణ పార్టీ ఇన్‌చార్జి దీప దాస్ మున్షి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అంబర్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదమ్ సంతోష్, మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్‌కు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు మోతె శోభన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి వచ్చిన, సహకరించిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత చేరువై సేవ చేసుకుంటామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

**మీడియా అకాడమీ చైర్మన్‌కు శుభాకాంక్షలు**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా జర్నలిస్టుల ఉద్యమ నాయకుడు, ఐజేయూ అధ్యక్షుడు కె. శ్రీనివాస్‌రెడ్డి నియమితులవ్వడం హర్షణీయమని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి వాటిని పరిష్కరించేవిధంగా ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు.

# యువతకు వేద జ్ఞానంలో మిళితమైన సంపూర్ణ విద్య

## ఘనంగా ఎన్ఐఓఎస్ 6వ వార్షికోత్సవ వేడుకలు

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** మాడుగుల శశిభూషణ సోమయాజి నేతృత్వంలో ఉన్నతాశ యం, ఉన్నత లక్ష్యంతో నడిచే విద్యారణ్యం నేషన ల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్(ఎన్ఐఓఎస్) 6వ వార్షి కోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మాత్రమే గాకుండా శాస్త్రీయ సంగీతం, క్రీడలు, అథ్లె టిక్స్, ఆటలు, మార్షల్ ఆర్ట్స్, అవసరమైన జీవిత నైపుణ్యాలతో సహా వివిధ కార్యకలాపాలలో నిమ గ్నమై, సంపూర్ణ వృద్ధిని సాధించేందుకు ఇక్కడ వి ద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ముఖ్య అతిథులుగా శాంత బయోటెక్ వ్యవస్థాపకులు కె.వరప్రసాద్ రెడ్డి, అఖిల భారతీయ ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలె శ్యామ్ కుమార్, దక్కన్ ల్యాండ్ వ్యవస్థాపకులు, పర్యావరణవేత్త, విద్యావేత్త డా.వే దకుమార్ మణికొండ, ఋగ్వేద ఘనాపాఠి, నరేంద్ర కప్రే, విరించి హాస్పిటల్స్ చైర్‌పర్సన్, భరతనాట్యం నర్తకి కె.మాధవి లత, సిగ్నిటీ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సివి.సుబ్రహ్మ ణ్యంతో హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులను సత్కరించారు. విప్రో, క్యాప్‌జెమినీ, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి ప్రముఖ కార్పొరేట్‌లకు చెందిన నిపుణులు శ్రీ సోమయాజి ఉన్నతాశయం కోసం తమ సమయాన్ని, నిబద్ధతను అందజేస్తున్నారన్నారు.

# మెరుగైన ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు



## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా మెరుగైన ఆరోగ్యం, మెరుగైన వైద్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. ఏ మేరకు శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ...చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రహేజా గ్రూప్ సంస్థ ప్రతినిధులు శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధునీకరణకు 42 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. సామాజిక సేవ కార్యక్రమాల బాధ్యతలో భాగంగా చేవెళ్ల ఎంపీ ప్రోద్బలం మేరకు రహేజా గ్రూప్ సంస్థ స్వచ్ఛందంగా ముందుకువచ్చి ఏకంగా 42 లక్షల రూపాయల నిధులను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధునీకీకరణకు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. సదరు నిధులతో నిర్మించిన అదనపు భవనాన్ని ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రాగంతో కలిసి ప్రారంభించడం జరిగింది. నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా కొంతమేర మౌలిక వసతుల కల్పన అవసరమన్న విషయాన్ని గుర్తించిన ఎంపీ రంజిత్ రెడ్డి రహేజా గ్రూప్ సంస్థ ప్రతినిధులతో కూలంకషంగా చర్చించి సామాజిక బాధ్యతలో భాగంగా శేర్లింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరిస్తే నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిన వారవుతారని చెప్పడంతోపాటు నిరంతరం ఆ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్లడంతో శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరించి అదనపు నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొని రావడంద్వారా పేద ప్రజలకు ఎంతో ఉపశమనం లభించిందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కలిపించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో తీర్చిదిద్ది ప్రజలకు అదనపు సేవలు అందించే విధంగా హాస్పిటల్ ను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సమయాభావం జరిగినప్పటికీ సోమవారం అదనపు నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని, వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, అతి తక్కువ సమయంలో భవనం నిర్మించి నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చాలా అభినందనియం అని ఎమ్మెల్యేపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, విరేశం గౌడ్, రాజేశ్వరమ్మ, శేరిలింగంపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# ఉందానగర్ రూపురేఖలు మారబోతున్నాయ్..

## మున్సిపల్ చైర్మన్ సుష్మారెడ్డి హర్షం

## పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులకు వినతి

**శంషాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** రైల్వే స్టేషన్లలో దేశవ్యాప్తంగా నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఉందానగర్ రైల్వే స్టేషన్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణు, రైల్వే అధికారులు అనూప్ కుమార్, గోవిందరావు, మున్సిపల్ చైర్మన్ సుష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి రైల్వే అధికారులకు ఉందానగర్‌ని శంషాబాద్ రైల్వే స్టేషన్‌గా మార్చాలని వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధిలో భాగంగా శంషాబాద్ రైల్వే స్టేషన్‌లో అత్యాధునిక సదుపాయాలు ఉంటాయన్నారు. ఉందానగర్ రూపు రేఖలు మారబోతున్నాయి. అభివృద్ధికి స్వాగతిస్తున్నాం.. అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామన్నారు. పక్కనే ఉన్న కూరగాయల మార్కెట్ కి లగేజ్ సదుపాయాలు కలిగించాలని అధికారులను కోరారు. బిజెపి నాయకులు మరికొన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు శ్రీకాంత్ యాదవ్, అజయ్ కుమార్, అయిల్ కుమార్, జాంగిర్ ఖాన్, వెంకటేష్ గౌడ్, బిజెపి నాయకులు పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బుక్క వేణుగోపాల్, వై శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్, మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, జగన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, రాజు రెడ్డి, గొల్లపల్లి స్వామి, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## దాదాపు 200 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**చేవెళ్ల, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ భారీ షాక్ తగిలింది. మండలంలోనే మల్కాపూర్ బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. కాంగ్రెస్ పార్టీ కంచుకోటను బద్దలుకొట్టింది. మల్కాపూర్ గ్రామంలో దాదాపు 200 మంది బీఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామేన భీం భరత్, చింపుల సత్యనారాయణ రెడ్డి, ముడిమ్యాల సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, బక్క రెడ్డి యాదిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ శివరాజు, చాకలి వెంకటేష్,సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో చేవెళ్ల నియోజకవర్గంల్లో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నచ్చి పెద్ద ఎత్తున పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. నాయకుల భవిష్యత్తు కాంగ్రెస్తోనే ఉంటుందని నమ్మకంతో పార్టీలోకి పెద్ద ఎత్తున వస్తున్నారని చెప్పారు. గత పదివేల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు, ఆ పార్టీ కార్యకర్తలు పడ్డ ఇబ్బందులను తమకు చెప్పి బాధ పడుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగుండదని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ యాదయ్య, వార్డు మెంబర్ అశోక్ గౌడ్, బైండ్ల శంకరయ్య, బక్కరెడ్డి మల్లారెడ్డి, బక్కరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఉమర్, చామంతి జంగయ్య, కె యాదగిరి గౌడ్, రవీందర్ రెడ్డి, సిహెచ్ శ్రీశైలం, సిహెచ్ మల్లేష్, కే మల్లేష్ గౌడ్, ఎం మహేందర్ గౌడ్, ఎన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీపీలను ట్రయల్ రన్‌కి సిద్ధం చేయండి

## జలమండలి అధికారులకు ఎండీ సుదర్శన్ రెడ్డి ఆదేశం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** జలమండలి నిర్మిస్తున్న పలు ఎస్టీపీలను ఎండీ సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఫతేనగర్, ఖాజాకుంట, మియాపూర్ పటేల్ చెరువు దగ్గర నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాల్ని ఆయన.. జలమండలి అధికారులతో కలిసి సందర్శించారు. ఎండీ మాట్లాడుతూ.. ఎస్టీపీల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ట్రయల్ నిర్వహించాలన్నారు. ట్రయల్ రన్ అనంతరం ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మిగతా ప్రాంతాల్లో నిర్మాణంలో తుది దశలో ఉన్న ఎస్టీపీలను సైతం త్వరగా పూర్తి చేయాలన్నారు. చిన్నచిన్న సివల్ వర్క్స్, గార్డెనింగ్, పెయింటింగ్ లాంటి పనుల్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వాటిని కూడా ట్రయల్ రన్ కు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం పద్మజ, ఇతర అధికారులతో పాటు.. నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడి కుటుంబానికి ముజీబ్ సాయం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** నమస్తే తెలంగాణ రిపోర్టర్ రాజేష్ అకాల మరణం కారణంగా వారి కుటుంబ సభ్యులను టీఎస్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ ఆన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ మజీదుల్లాహ్ హుస్సేని (ముజీబ్) పరామర్శించారు. ఈ సందర్భంగా 21వేల చెక్కును కీర్తిశేషులు రాజేష్ భార్యకు అందజేశారు. రాజేష్ కుమారుడు, కుమార్తె చదువుల బాధ్యత తీసుకుంటానని, ఆయన భార్యకు అతి త్వరలో ఉద్యోగం కల్పించడంలో తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు, జిల్లా సభ్యులు కేఆర్ రాజకుమార్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక్ శాస్త్ర, బొలిగిద్ద శంకర్, ముస్తఫా షరీఫ్‌ల్గొన్నారు.

# బుద్వేల్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** అక్రమ కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రాజేంద్రనగర్ ఆర్డిఓ కె.వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం విశ్వసనీయ సమాచారం మేరకు ఆర్డీవో ఆదేశాలతో రాజేంద్రనగర్ తహసీల్దార్ బి. రాములు రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ గ్రామ సర్వే నెంబర్ 424 లో 4 అక్రమ ఇండ్ల నిర్మాణాలను జెసిబి తో కూల్చివేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల కబ్జాలు చేసిన అక్రమ కట్టడాలు కట్టిన కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అయితే సర్వేయర్ అందుబాటులో లేదని, త్వరలో సర్వే జరిపిస్తామని రాజేంద్రనగర్ తహసిల్దార్ బి.రాములు తెలిపారు. టీఎన్జీవోస్‌లోని సర్వే నెంబర్ 156లో ప్రభుత్వ భూముల్లో బోర్లు వేయడంపై ఆయన వివరణ కోరగా.. తమకు సమాచారం అందిన వెంటనే ఆదివారం జరుగుతున్న బోర్ పనులను వెంటనే నిలిపివేశామన్నారు. మూసీ ప్రాక్షలన విధుల్లో భాగంగా అందుబాటులో లేరని,మరి కొన్ని రోజుల్లో సర్వేయర్ రాగానే సర్వే చేయించి ప్రభుత్వ భూమా? సొసైటీ భూమా? అని నిర్ధారించి ప్రభుత్వ భూమి అయితే పెన్సింగ్ చేపడతామని సొసైటీ భూమి అయితే రిజిస్టర్‌కు రాస్తామని వెల్లడించారు.

# అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ శశాంక



**చేవెళ్ళ, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ పట్టణంలో మంగళవారం జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో జిల్లా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. ముఖ్యమంత్రి చేవెళ్ళ పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టర్ శశాంక ఫరా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ముఖ్య మంత్రి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు హెలికాప్టర్‌లో చేవెళ్ళ పట్టణానికి చేరుకుని హెలిప్యాడ్ నుంచి నేరుగా ఫరా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చేరుకుని, ఆరు గ్యారంటీల అమలులో భాగంగా 200 యూనిట్లు వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ ప్రారంభించే కార్యక్రమాలను పూర్తి చేసుకుని తిరిగి వెళ్ళే దాకా ఎవరెవరికి అప్పగించిన బాధ్యతలను వాళ్ళు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. అవసరమైతే సోమవారం రాత్రి వరకు స్టాల్స్ ను ఏర్పాటు చేసుకోవాలని డిఆర్డిఏ అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కలెక్టర్ శశాంక హెలిప్యాడ్, స్టేజ్ ఏర్పాటు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ ఆర్డీఓ సాయిరాం, జెడ్పి సీఈవో కృష్ణ రెడ్డి, డిప్యూటీ సీఇఓ రంగరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి, అసోసియేషన్ సభ్యులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు.సోమవారం కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అపర్ణ పామ్ గ్రూప్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ అపర్ణ పామ్ గ్రూప్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా నియమితులైన సంగీతభాస్కర్ రెడ్డి , కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు .వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యులు చేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి గోపాలరావు, కోశాధికారి జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు బాలరాజ్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ శంకర్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం..!

- తడి చెత్త ,పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి
- రాబోయే కాలంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు
- మహిళలకు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్, ఫిబ్రవరి 26(జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా తడి చెత్త ,పొడి చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..పారిశుద్ధంలో భాగంగా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యాలను కాపాడుకోవచ్చు అనీ సూచించారు. చాలాకాలంగా తడి చెత్త ,పొడి చెత్త వేరువేరుగా సేకరించే విధానాన్ని మున్సిపాలిటీ గ్రామ పంచాయతీల్లో అమలు జరుగుతుందనీ గుర్తు చేశారు.మనం స్వతహాగా డబ్బులు పెట్టి డబ్బాలు కొనుక్కోమనే ఉద్దేశంతో ప్రభుత్వమే మున్సిపాలిటీ ద్వారా డబ్బాలు అందిస్తుందనీ ప్రభుత్వ అందించే చెత్త డబ్బాను ప్రతి ఒక్కరు వినియోగించాలని అన్నారు. హుస్నాబాద్ లో మౌలిక సదుపాయాలు , అంతర్గత రోడ్లు, ఉపాధి పెరుగుదల రాబోయే కాలంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో మహిళా సంఘాలకు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీ లేని రుణాలు ఎంతగానో ఉపయోగపడ్డాయనీ, అది గత ప్రభుత్వంలోనే కనుమరుగైందని అన్నారు. ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి మంత్రులంతా కలిసి మళ్ళీ ఆ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. చేవెళ్లలో మహిళలకు సంబంధించి 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రారంభం కాదని,ఇల్లు లేని వారికి 5 లక్షల చొప్పున ముందుగా నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున మొదటి దశలో ఈ ఆర్థిక సంవత్సరంలో అందిస్తున్నట్లు ప్రకటించారు. పూర్తిగా నిరాశ్రయులైన వారికి మాత్రమే మొదట ఇల్లు అందించనున్నట్లు, మన ఊరు మనం పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరికీ ఆరోగ్యకరం అవుతుందని, జనవరి 30 గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న సిబ్బందిని సన్మానించుకోవడం జరిగిందని గుర్తు చేశారు.



## వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం నోటీస్

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి26 (జనం సాక్షి)**

వనపర్తి మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పై బిఆర్ఎస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌ను కలిసి అవిశ్వాసం నోటీస్ అందజేశారు. మునిసిపల్ చట్టం 2019 సెక్షన్ 37 ప్రకారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. బిఅరెస్ కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, పుట్టపాకుల మహేష్, ఆధ్వర్యంలో 15 మంది బిఅరెస్ కౌన్సిలర్లు, 8 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతుతో అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా కలెక్టర్‌కు నోటీసును అందజేశారు. గత కొంత కాలంగా చైర్మన్, వైస్ చైర్మన్ పలుమార్లు చెప్పిన వినకుండా ఒంటెద్దు పోకడతో ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలకు ప్రాధాన్యత నిచ్చి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై ప్రజావాణిలో ప్రజలు నుండి స్వీకరించిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందచేసిన అర్జీల పరిష్కారంపై ఆన్ లైన్‌లో మున్సిపల్ కమిషనర్, జడ్చర్ల, మహ బూబ్ నగర్ అర్బన్ తహశీల్దార్‌లతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.

# ఈనెల 27న జిల్లా కేంద్రంలో ‘2 కె వాక్’

### జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి మార్చి 1 వరకు నిర్వహిస్తున్న ‘ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల’ సందర్భంగా మంగళవారం (ఫిబ్రవరి 27) జిల్లా కేంద్రంలో ‘2కె వాక్’ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు. ఈ 2 కె వాక్ కలెక్టర్ బంగ్లా దగ్గర ఉన్న ఎస్సి, డిగ్రీ, ఇంటర్మీడియట్ హాస్టల్ నుండి ఉదయం 6.30 గంటలకు ప్రారంభ మవుతుందని ఆయన తెలిపారు. ఎస్సి, హాస్టల్ నుండి కోర్టు కాంప్లెక్స్, తెలంగాణ చౌరస్తా, నవోదయ హాస్పిటల్, ఓల్డ్ బస్ స్టాండ్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ మీదుగా తిరిగి ఎస్సి, హాస్టల్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఆర్థిక అక్షరాస్యత అంశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కలిగించాలి. విద్యార్థులకు, యువతకు ఆర్థిక అక్షరాస్యత అంశాలపై అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో ప్రజా వాణి కార్యక్రమంలో ఈ నెల 26 నుండి మార్చి 1 వరకు “ చేయండి సరైన ఆరంభం,అవ్వండి ఫైనాన్సియల్లీ స్మార్ట్ ‘అనే అంశంతో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పై రూపొందించిన పోస్టర్‌లను, వీడియోలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని, బ్యాంక్ ఖాతా తెరవడం, విద్యా రుణం బ్యాంక్ నుండి పొందే అంశాలపై పోస్టర్‌లు, వీడియోలు రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా అన్ని పాఠశాలలు, గురు కులాలు, కళాశాలల్లో ఆర్థిక అక్షరాస్యత అంశాలపై పాఠశాల ప్రార్థన వేళల్లో ప్రత్యేకంగా ఒక ఉపాధ్యాయుని ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కలిగించాలని అన్నారు. డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవి కుమార్, జడ్‌పిసిఈ. ఓ రాఘవేంద్ర రావు, డిఆర్‌డిఓ నర్సింహులు, ఎల్‌డియం భాస్కర్, ఎస్‌బిఐ రీజియనల్ మేనేజర్ అనిల్ కుమార్, ఏపిజివిబి రీజియనల్ మేనేజర్ రవి కిషోర్ రెడ్డి, యుబిఐ ఏజియం మూర్తి, పిఎన్‌బి మేనేజర్ అనిల్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ విజయ ప్రభ, తదితరులు పాల్గొన్నారు.





## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**కృష్ణ ఫిబ్రవరి 26 (జనం సాక్షి)**

మండలం రైతు వేదిక భవనంలో మంగళవారం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తహసిల్దార్ దయాకర్ రెడ్డి మరియు ఎంపీడీవో జానయ్య ,ఎంపీపీ పూర్ణిమ వారి చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న మొత్తం 121 లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులు వేగం పెంచారన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతు ందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలో కచ్చితంగా నెరవేరుస్తామని ఇచ్చిన ప్రతి ఒక్క ఆమలు కూడా నెరవేరుస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రాజప్ప గౌడ్, పల్లె సురేష, ఆనంద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, రైతులు, తదితరులు మహిళలు, పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల దుబ్బాకలో అభివృద్ధి కుంటుపడింది
- పలు అభివృద్ధి పనుల నిమిత్తం మండలానికి రెండు కోట్ల ముప్పై మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు..

**దౌల్తాబాద్ ఫిబ్రవరి 26(జనం సాక్షి)**

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి 91 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరి గోడ, షాపింగ్ కాంప్లెక్స్, సిసి రోడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్ల, కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు అయ్యాయన్నారు. మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ చెప్పినట్టుగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కల్పించామని, నేటి నుండి పేదల ఇంట వెలుగులు పంచేందుకు 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, సామాన్య ప్రజలకు గుది బండగా మారిన గ్యాస్ సిలిండర్‌లను 500 రూపాయలకే గ్యాస్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీటిసి ఆది వనిత వేణుగోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బందారు లాలు, నాయకులు దశరత్ రెడ్డి, ఏర్రయ్య, సూరంపల్లి ప్రవీణ్, పడాల మల్లేశం, పంజా రమేష్, మల్లా రెడ్డి, సంపత్ రెడ్డి, భద్రయ్య, లలిత కృష,ఆంజనేయులు గౌడ్, బ్యాగరి రాజు, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల చేతిలో అక్షరం బంధి

### జర్నలిస్ట్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు జాదవ్



**కోహెడ ఫిబ్రవరి 26 జనం సాక్షి:**

మండల కేంద్రంలోని కోహెడ ప్రెస్ క్లబ్ పత్రికా సమావేశంలో జర్నలిస్టు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు జాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరం అక్రమార్కుల చేతుల్లో బందీగా మారిందని అన్నారు. ఆధునికరణను అడ్డుపెట్టుకొని పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న పత్రికలు, చానళ్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొద్దిమంది అక్రమార్కులు డిజిటల్ పేపర్ అని ,ఈ పేపర్ అని మరి ఎన్నో రకాల పేర్లతో వ్యవహరిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా పత్రిక విలువలకు తెలియదు తన ఇష్టానుసారంగా ఏమీ తెలియని వ్యక్తులను జర్నలిస్టుగా నియమిస్తూ భావవ్యక్తీకరణ స్వేచ్ఛ అనే ముసుగులో చట్టాన్ని అగౌరవపరుస్తూ తన ఇష్టానుసారం వ్యవహరించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ సంస్థలు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ సంస్థ గాని ఎంప్యానల్ బోర్డు గాని స్థానికంగా డిపిఆర్వోలు కానీ ఈ నకిలీ పత్రికలపై అలాగే యూట్యూబ్ ఛానల్లుగా వ్యవహరిస్తున్న సంస్థలపై గాని నియంత్రణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎంతో మంది జర్నలిస్టులు అహర్నిశలు కష్టపడి ఎన్నో రకాల వ్యాయప్రయాసాలకు వోర్చి వార్త సేకరణ చేసి అన్ని రకాల అనుమతులు గల పత్రికలలో ప్రచురిస్తే ఆ పత్రికల నుండి సమాచారాన్ని తస్కరిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రచురిస్తూ తమ సంస్థని నిజమైనదని నమ్మబల్కుతూ పబ్బం గడుపుకుంటున్నాయి. నిజమైన విలేకరులు ఎక్కడో గుర్తింపు లేకుండా మూలన పడి ఉంటే నకిలీ విలేఖరులు కొందరు వివిధ వ్యక్తులు సంస్థలను మేమే నిజమైన విలేకరులమని చెప్పుకుంటూ తన పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కొందరు పత్రికా కష్టపడ్డ విలేకరులకు కాకుండా, ఆర్థికంగా ఉపయోగపడ్డ వారికి మాత్రమే అక్రిడేషన్ కార్డులను విక్రయిస్తూ నిజమైన జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. సంక్షేమ పథకాల్లో అక్రిడేషన్ ప్రామాణికంగా ప్రభుత్వం ప్రకటించడంతో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని తద్వారా వారు మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారని, నిరాశ ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం నిజమైన జర్నలిస్టులను గుర్తించి సంక్షేమ ఫలాలలో వారికి ప్రాధాన్యత నివ్వాలని జర్నలిస్టు చైతన్య వేదిక పత్రిక ముఖంగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుందని అన్నారు.



## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి

### బిజిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

సివిల్ కేసులను కోర్టు ద్వారానే పరిష్కరించు కావాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 13 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ ఎస్సీలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా,భద్రత కల్పించాలని సూచించారు.ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



### బహుజన సమాజ్ పార్టీ

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఫిబ్రవరి 26(జనంసాక్షి):**

బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ)ఆధ్వర్యంలో స్థానిక డా.అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగాన్ని రక్షించు కుందాము అనే నినాదంతో గోడ పత్రికలు విడుదల చేశారు. భారత రాజ్యాంగమే మేనిఫెస్టోగా కలిగిన ఏకైక పార్టీ బిఎస్పీ అనీ అన్నారు. దేశంలో కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత వివక్షలు అసమానతలు ఎన్ని ఉన్న దేశాన్ని భారత రాజ్యాంగమే కాపాడుతుందని కొనియాడారు. భారత రాజ్యాంగంలో దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం వంటి ఎన్నో గొప్ప అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తున్న రాజ్యాంగం భారత రాజ్యాంగం అనీ అన్నారు. ఎన్నో విశిష్టతలు కలిగి ఉన్న భారత రాజ్యాంగాన్ని కొన్ని సంస్థలు, పార్టీలు భారత రాజ్యాంగంపై విష ప్రచారం చేయడాన్ని బిఎస్పీ పార్టీ ఖండిస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే పోరాటంలో బిఎస్పీ పార్టీ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాజ్యాంగ రక్షణకై ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. బిఎస్పీ పార్టీకి ఓటు వేయడం ద్వారానే భారత రాజ్యాంగం కాపాడుకోవచ్చని ప్రజలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జ్ లు బీసమోళ్ళ యోసేఫ్, అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, కార్యదర్శి రాంచందర్, మండల అధ్యక్షులు వెంకటేష్, లక్ష్మణ్, నాయకులు మోగులాల్, బాలరాజు, నాగరాజు, అంజీ, రాము, అశోక్, జగన్, నాగార్జున్, మల్లేష్, శివ, కురుమూర్తి, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ వైఎస్సార్‌టిపి కాంగ్రెస్‌లో విలీనం

### ఎమ్మెల్యే అన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా వైఎస్సార్ టిపి ప్రదాన కార్యదర్శి మహ్మద్ వాజిద్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహ్మద్ హైదర్ ఆలీ, మండల అధ్యక్షుడు జహంగీర్, నాయకులు, కార్యకర్తలు సోమవారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మహబూబ్ నగర్ వైఎస్ఆర్ టి పి పార్టీ కాంగ్రెస్ పార్టీ లో విలీనమైనట్లేనని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైయస్సార్ టీపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ టిపి పార్టీ సహకరించిందని, ఈ మధ్యనే వైఎస్ ఆర్‌టి పార్టీని ఆ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈరోజు మహబూబ్ నగర్ జిల్లాలోని వైఎస్ ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, వీరి చేరికతో పార్టీకి బలం చేకూరుతుందని ఆయన చెప్పారు. అందరినీ కలుపుకొని క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.






## ధర్మారెడ్డికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాళులు

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 30వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్ ధర్మారెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న మాజీ, మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి పార్థీవ దేహాన్నికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిరంజన్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్, కౌన్సిలర్ కంచె రవి, కోళ్ల వెంకటేష్, ఉంగ్లమ్ తిరుమల్ ఉన్నారు



## అథ్లెటిక్స్‌లో పేట క్రీడాకారిణి బ్రౌంజ్ మెడల్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలో నారాయణపేట క్రీడాకారుడు రవి బ్రౌంజ మెడల్ సాధించారు.ఈనెల 25న గౌడియం స్పోర్తోపియా స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2024 పోటీల్లో నారాయణపేట జిల్లా క్రీడాకారుడికి 400 మీటర్స్ పురుషుల భాగంలో రవి కుమార్ బ్రౌంజ్ మెడల్ సాధించాడు. ఈ మోడల్‌ను ద్రోణాచారి అవార్డు గ్రహీత నాగపూర్ రమేష్ చేతుల మీదుగా అందించడం జరిగిందని నారాయణపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ రమణ తెలియజేశారు. ఈ సందర్భంగా రవిని పలువురు అభినందించారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న



**జైనథ్ ఫిబ్రవరి 26 జనంసాక్షి :** జైనథ్ మండలంలోని దేవాలయాలలో ప్రసిద్ధిగాంచిన మరియు అన్నదాన కార్యక్రమాలు ఒక్క సంవత్సరంలో ఎన్నో అన్నదాన కార్యక్రమాలు చేస్తున్న లక్ష్మీపూర్ గ్రామ శ్రీ సీతారామ ఆంజనేయ మందిర పూజా కార్యక్రమానికి మాజీమంత్రి జోగురామన్న హాజరయ్యారు. లక్ష్మీపూర్ గ్రామంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి లక్ష్మీపూర్ యొక్క ప్రత్యేకతను తెలియజేశారు లక్ష్మీపూర్ లో ఎన్నో దేవతల మందిరాలు ఉన్నాయని మండలంలో ఏ గ్రామంలో కూడా జరగని అన్నదాన కార్యక్రమాలు లక్ష్మీపూర్ లో జరుగుతాయని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రామస్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు తమ ప్రభుత్వం హయాంలో ఉన్నప్పుడు ఈ మందిరానికి 16 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని ఈ గ్రామానికి మా వంతు సహాయం చేశామని అదేవిధంగా బంగ్లా షెడ్డు బుద్ధ మందిర్ ఇప్పుడు రామ మందిర్ తదితర కార్యక్రమాలు తమ ప్రభుత్వం హయాంలో జరిగాయని ఎంతో సంతోషించారు తమతో లక్ష్మీపూర్ గ్రామస్తులు ఎప్పుడు తోడు ఉంటారని వారి సేవలు మరువరానివని గుర్తు చేశారు తమ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఉంటే ఈ రోడ్డు తప్పకుండా వేసేవాళ్లమని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ గ్రామ ప్రజలు అందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎంతో సంతోషించేనామని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ ఆడప తిరుపతి గోడం గంగారాం. యువజన నాయకులు దాసరి ప్రభాకర్ మెట్టుపల్లి రాజేశ్వర్ మొన్నటి వరకు కొనసాగిన ఉప సర్పంచ్ గాజంగుల స్వామి తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించినందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ మంత్రి జోగు రామన్న తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత భాగం పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలువునిచ్చారు. సోమవారం ఆర్థిక వారోత్సవాలు భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరం లో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ ,డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి బ్యాంకు అధికారుల సమక్షంలోఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2024- గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగించుటకు భారతీయ రిజర్వు బ్యాంక్ ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలోఅక్షరాస్యత నిర్వ హిస్తోందన్నారు. ప్రతి మనిషి తమ ఆర్థిక స్వీయ నియంత్రణకు బడ్జెట్ వేసుకొని, తమ సంపాదనలో కొంత భాగం సాధారణ ఖర్చుల కోసం, మరికొంత భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు అలవాటు చేసుకోవాలని తద్వారా ఆర్థిక ఇబ్బందుల బారిన పడకుండా ఉంటారన్నారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం విద్యార్థులకు చేరాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.సురక్షితమైన బ్యాంకింగ్ విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. డిజిటల్ చెల్లింపులతో పాటు, సైబర్ నేరాల బారిన పడకుకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇతరులకు ఏటీఎం పిన్ నంబరు, బ్యాంక్ వివరాలు చెప్పకూడదన్నారు. అందరూ డిజిటల్ లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు విద్యాలక్ష్మి పోర్టల్ ద్వారా తకణమే రుణాలు మంజూరు. చేసేలా బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.



## రాష్ట్రంలో రైల్వేలను మరింత అభివృద్ధి చేస్తాం

### వర్చువల్ పద్దతిలో ప్రారంభించిన ప్రధాని

**బాసర, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** రాష్ట్రంలో రైల్వే లను మరింత అభివృద్ధి కోసం పాటుపడతామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.సోమవారం వర్చువల్ పద్దతిలో బాసర రైల్వే స్టేషన్ లో జరిగిన అమృత్ భారత్ స్టేషన్స్ స్కీమ్‌లో భాగంగా రైల్వే స్టేషన్లను ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దాలనేది ప్రధాని ప్రారంభించారు.ఈ పథకంలో భాగంగా బాసర 11.33 కోట్లతో రైల్వేస్టేషను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది.2014-15లో తెలంగాణ రైల్వే బడ్జెట్ లో 2024-25 నాటికి రూ.258 కోట్ల కేటాయింపులను రూ.5,070 కోట్లకు 20 రెట్లు పెంచడం తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను రైలు సౌకర్యం లేని తదితర ప్రాంతాలకు కేంద్రం కొత్త రైలు సౌకర్యం కల్పించిందన్నారు.స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా ఇటీవలే జరిగిందని స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైల్వేలో అపూర్వమైన అభివృద్ధిని సాధించేందుకు మరింత కృషి చేస్తామని, రాష్ట్రంలోని రైల్వే రూపు రేఖలను సమూలంగా మారుస్తామని తెలియజేసారు.అంతకు ముందు బాసర లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు శ్రీ నాగభూషణ, హంసవాహిని పాఠశాలకు చెందిన విద్యార్థులు నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావ్,సెంట్రల్ రైల్వే బోర్డ్ సివిల్ ఇంజనీర్ సచిన్,డీఎంఓ కవిత, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు,మాజీ సర్పంచులు,మండల ప్రెసిడెంట్లు,బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,రైల్వే ప్రయాణికులు,తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళల అభివృద్ధికి కృషి

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**భీమిని, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళలకు అభివృద్ధి కొనసాగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు, సోమవారం కన్నెపల్లి మండలంలోని రైతు వేదిక లో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందించారు, భీమిని మండలానికి చెందిన 9 మంది కి, కన్నె పెల్లి మండలానికి చెందిన 24 చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమ అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు, టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందన్నారు, కేవలం స్వార్థ రాజకీయాల కోసం పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మభ్య పెట్టారు అన్నారు, టిఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు బెల్లంపల్లి నియోజకవర్గం గ్రామాల అభివృద్ధి పట్టలేదన్నారు, హయాంలో భూకబ్జాలకు కేరాఫ్ గా మారిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో త్రాగునీరు, రహదారులు మౌలిక సదుపాయాలు ఏర్పాటు కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంది అన్నారు, ఉన్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు, అనంతరం వెంకటాపూర్ గ్రామంలో ఇటీవల బెల్లంపల్లి ఎన్ హెచ్ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన కోట. తిరుపతి, తిరుపక్క, అంజి, కుటుంబ సభ్యులను కన్నెపల్లి మండల ఎంపీటీసీ మాధవరావు సృజన, నర్సింగ్ రావుల తో కలిసి పరామర్శించారు, కుటుంబానికి ఆర్థిక సహాయం 15000 అందించారు, అనాథగా మిగిలిన కూతురు అనూష కు ధైర్యం అందించారు, ప్రభుత్వం అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు, ఈ కార్యక్రమంలో భీమిని జడ్పిటిసి పోతురాజుల గంగక్క, కన్నెపల్లి ఎం.పీ.పీ మాధవరావు. సృజన నర్సింగరావు, వైస్ ప్రెసిడెంట్ రాకేష్ శర్మ, ఎంపీటీసీ. నెండుగురి. భారతి సంతోష్, భీమిని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదం లక్ష్మి నారాయణ బీమినీ కన్నేపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వెంకటేష్, కిషన్, జూనియర్ అసిస్టెంట్ తిరుమల రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ..

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు
- నూతన ఆర్ఓబి ప్రారంభం

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** అభివృద్ధి అనేది నిరంతర ప్ర క్రియ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు సోమవారం కాజీపేట హసన్పర్తి రైల్వే స్టేషన్ల మధ్యలో వడ్డేపల్లి సమీపంలో నూతన ఆర్ఓబి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డేపల్లి ఉనికి చర్ల నిరూప నగర్ తండా మొదలైన ప్రాంత వాసుల చిరకాల కోరిక తీరిందన్నారు ప్రధానంగా ఈ ప్రాంతవాసుల కాకుండా ఇటువైపుగా వెళ్లే వచ్చేవారు నిరంతరం రైల్వే గేటు వేసి ఉండడం వల్ల రాకపోకలకు ఇబ్బంది పడేవారన్నారు ప్రస్తుతం ఆ సమస్య నుంచి నూతన ఆర్ఓబి నిర్మాణం వల్ల స్థానిక ప్రజలు బయటపడ్డారు ప్రస్తుతం ఉద్యోగస్తులు విద్యార్థులు రైతులు స్థానిక గృహవాసులు ఆర్వోబి మీదుగా ఏ ఆటంకం లేకుండా రాకపోకలు సాగించుకునే అవకాశం కలిగింద న్నారు. రూపాయలు 40 కోట్లతో నిర్మించిన ఈ తోపాటు దేశవ్యాప్తంగా 1500 బ్రిడ్జ్ లను ప్రధానమంత్రి మోడీ ఈరోజు ప్రారంభించడం సంతోషదాయకం అన్నారు. దీని ఉద్దేశించి విద్యార్థులకు డ్రాయింగ్ వ్యాసరచన పోటీలను నిర్వహించడం విజేతలకు బహుమతులు అందించడం సంతోషమన్నారు, అదేవిధంగా విద్యార్థులు అంబేద్కర్ చెప్పినట్లు ప్రపంచాన్ని శాసించే దిశగా దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సి ఈ ఓ సాగర్, సీనియర్ సి సి టి సి పి .ఆనందం తోపాటు సజ్జన్లాల్, ఇతర రైల్వే అధికారులు సిబ్బంది, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్తో కలిసి అర్జీ దారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 84 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయం తో పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తా

### ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లిలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కల్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా చెక్కులను అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, అలాగే బెల్లంపల్లిలో మంచినీరు అందించడానికి ఆడా ప్రాజెక్టు నుండి వచ్చే నీళ్ల కాకుండా గోదారి నుండి స్వచ్ఛమైన నీళు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల చేత శ్రీధర్, ఆర్డిఓ హరికృష్ణ, తాసిల్దార్ కె వై ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామ్ చందర్, కౌన్సిలర్లు రాముల నాయక్, సురేష్, రేణుక, నాయకులు గట్టు మల్లేష్, ఉయ్యాల మల్లికా, బొలిశెట్టి సుధాకర్, మల్లేష్ ,చిలుముల శ్రీనివాస్, జాడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించండి

### జనగామ బస్ డిపో మేనేజర్ కు విజ్ఞప్తి

### నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్




**బచ్చన్నపేట ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 28 నుండీ ప్రారంభం కానున్న సంధర్భంగా రాష్ట్రంలో సుమారు 9 లక్షల పై చిలుకు విద్యార్థులు పరీక్షలు ఉదయం 9 నుండీ మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి, పరీక్ష కేంద్రాలు జనగామ జిల్లా కేంద్రంలో ఉన్నందున జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో చాలా గ్రామాలు జనగమకు దూరంగా ఉండటం వలన ఉదయాన్నే వెళ్ళవలసి ఉంటుంది కాబట్టి ఉదయం జనగామ డిపో నుంచి వచ్చే బస్సులు పరీక్షలు ఉన్నా అన్నీ రోజులూ క్రమం తప్పకుండా వచ్చి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను సరైన సమయంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని జనగామ నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ శ్రీ జంగిటి నరేష్ జనగామ డిపో మేనేజర్ నూ చరవాని ద్వారా కోరడం జరిగిందన్నారు,సోమవారం ఆయన మాట్లా డుతూ. విద్యార్థులు గ్రామాలకు వచ్చే బస్సుల పైన ఆశలు పెట్టుకునీ ఉన్నందున బస్ డ్రైవర్స్ మారీయు కండక్టర్స్ గమనించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చూసి సహకరించాలని ఆర్టీసీ మేనేజర్ నూ సిబ్బంది కోరడం జరిగింది అన్నారు.

## అనారోగ్య పాలవుతున్నాము

# క్రషర్ను ఆపి వేయండి

### ఎమ్మార్వో కు బాధితుల విన్నపం



**బచ్చన్నపేట ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో శ్రీ విజయలక్ష్మి స్టోన్ క్రషర్ వారు బోరు బావులు వేసే భారీ యంత్రాల) ద్వారా డ్రిల్లింగ్ చేసి బ్లాస్టింగ్ చేయడం వల్ల బసిరెడ్డిపల్లి గ్రామ ఎస్.సి కులాలకు చెందిన ఇళ్లు ధ్వంసం అవడంతో పాటు వాటి నుండి వచ్చే శబ్దాల వల్ల గుండెపోటు రావడం, రాళ్ళను కంకరగా మర్చే క్రమంలో సన్నటి దుమ్ము రేణువులు గాలిలో కలుస్తాయి, వాటిని సిలికా అని పేర్కొంటారు, సిలికాతో కూడిన గాలిని పీలుస్తే ఊపిరితిత్తుల పాడయ్యే ప్రమాదం ఉంది కాబట్టి క్వారీ పనులు ఆపి తమ ఆరోగ్యాలను కాపాడాలని మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామస్తులు స్థానిక ఎమ్మార్వో విశాలాక్షికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ. మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో క్రషర్ల ఇష్టారాజ్యం, ఇళ్ళకు దగ్గర్లోనే క్రషర్ నడుపుతున్నందున వచ్చిపోయే వాహనాల వారికి కనిపించని రోడ్లు రాత్రి అయితే చాలు క్వారీల నుంచి భారీగా శబ్దాలు రావడంతో శబ్దాల వైబ్రేషన్స్ వల్ల %బాజ% కులస్తులకు చెందిన ఇళ్ళు పగుళ్ళ భారిన పడుతున్నాయి. అలాగే %దీజ% కాలనీలో బుర్ర శ్రీనివాస్ ఇంటితో సహా మరికొందరి ఇండ్లు పగుళ్ళు పడుతున్నాయి. శ్రీ విజయలక్ష్మి స్టోన్ క్రషర్ వారు రాతిని భారీ యంత్రాలు ఉపయోగించి బ్లాస్టింగ్ చేయడం వలన ప్రక్కనే ఉన్న బసిరెడ్డిపల్లి గ్రామ కాలనీ వాసులకు ఆ యొక్క శబ్దాల వలన ఇళ్ళకు పగుళ్ళు రావడం, ప్రజలకు గుండెపోటు రావడం జరుగుతుంది. (నల్ల మల్లయ్య తండ్రి చంద్రయ్య అనే వ్యక్తికి గత కొద్దిరోజుల క్రితం భారీ బ్లాస్టింగ్ శబ్దాల వలన గుండెపోటు రావడం జరిగింది. గ్రామంలో అస్తమా వ్యాధిగ్రస్తులు ఉన్నారు) చెప్యాల లక్ష్మయ్య తండ్రి ఒక్క మల్లయ్య వ్యవసాయ పొలం క్వారీ ప్రక్కనే ఉన్నందున బోరుబావి దెబ్బతినడమే కాకుండా పంట దిగుబడి రావడం లేదు. మరికొందరి ప్రక్క రైతుల పంట చేల్లల్లో రాళ్ళు, దుమ్ము, ధూళి పథం వలన సరియైన దిగుబడి రావడం లేదు.

ఎస్.సి కులానికి చెందిన చెప్యాల బాలసిద్దులు తండ్రి మల్లయ్య నల్ల కిష్టయ్య తండ్రి చంద్రయ్య, నల్ల మల్లయ్య తండ్రి చంద్రయ్య, గజ్జల సిద్ధిమల్లయ్య తండ్రి పోషయ్య చెప్యాల కిష్టయ్య తండ్రి చెంద్రయ్య చెప్యాల ఎల్లయ్య తండ్రి రామయ్య, చెప్యాల యాదగిరి తండ్రి రామయ్య, చెప్యాల భాస్కర్ తండ్రి చెంద్రయ్య చెప్యాల యాదగిరి తండ్రి ఒక్క మల్లయ్య చెప్యాల బుచ్చమ్మ భర్త వెంకటయ్య చెప్యాల కిష్టయ్య తండ్రి ఎల్లయ్య చెప్యాల లక్ష్మయ్య తండ్రి ఒక్క మల్లయ్య, మరియు బి.సి ఇతర కులాలకు సంబంధించిన చీకోటి అంజయ్య తండ్రీ మీనయ్య స్తంబాల నర్సింహులు తండ్రి సిద్దిలింగం, స్తంబాల లక్ష్మీ భర్త సిద్ధిలింగం, పుప్పాల సిద్దులు తండ్రి మల్లయ్య, పుప్పాల రాములు తండ్రి మల్లయ్య పుప్పాల బాపు తండ్రి మల్లయ్య పంజాల కర్ణాకర్ తండ్రి అంజయ్య పంజాల శ్రీను తండ్రి అంజయ్య పంజాల శ్రీకాంత్ తండ్రి అంజయ్య ల అందరి పంట పొలాలతో పాటు భూములు నాశనం అవుతున్నాయి. రైతులు వెళ్ళే కెనాల్ కాలువ నుండే అత్యంత భారీ వాహనాల ద్వారా రవాణా చేసే క్రమంలో కాలువ దారి మొత్తం ధ్వంసం కావడంతో పాటు దేవాదుల సిసి కూడా ధ్వంసం అయింది. పరిమితికి మించి తవ్వకాలు, సామర్థ్యానికి మించి రవాణా ఎక్కడా అమలు కానీ నిబంధనలు ఇవి బసిరెడ్డిపల్లి గ్రామ ప్రాంతంలో క్వారీ యొక్క నిర్వహణ తీరు, నిర్మాణ రంగం పుంజుకోవడంతో కంకరకు డిమాండ్ పెరిగింది. క్వారీల్లో తవ్వకాలు ఎక్కువయ్యాయి. బసిరెడ్డిపల్లి గ్రామ పక్కన క్వారీ నుంచి రాయి వెలికితీత క్రషర్ ద్వారా కంకరగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ క్రమంలో నిర్దేశిత ప్రమాణాలను తుంగలో తొక్కడం పర్యావరణానికి హానికరంగా మారింది నిత్యం వందలాది వాహనాల్లో రాయి,కంకర, డస్ట్ రవాణా చేస్తున్నందున బసిరెడ్డిపల్లి గ్రామ ప్రాంతం మొత్తం దుమ్ము ధూళితో నిండిపోతుంది. దాంతో పరిసర ప్రాంతాల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. కాబట్టి అధికారులు విచారణ జరిపి స్టోన్ క్రషర్ యజమానులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటూ క్రషర్ను మూసివేయవలసింగా స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం అందించడం జరిగిందని అన్నారు.

## విజ్ఞప్తులు సత్వరమే పరిష్కరించాలి..

### జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య..



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్యఅధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి వచ్చే ఫిర్యాదీదారులతో మమేకమై వారి సమస్యలను సావధానంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. పరిష్కరించుటకు వీలులేని పక్షంలో తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా సూచనలు అందించాల న్నారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 60 విజ్ఞప్తులను అదనపు కలెక్టర్ డిఆర్డిఏ పిడి కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ కృష్ణ వేణి లతో కలిసి స్వీకరించారు. అందులో 28 రెవెన్యూ శాఖకు, 4 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, 3 డి సి ఎస్ ఓ, 3 డిపిఓ, 2 డిఆర్డిఓ, 3 వ్యవసాయ శాఖ, 4వైద్య ఆరోగ్య శాఖ, 4 జిల్లా ఉపాధి కార్యాలయం, 2 డి డబ్ల్యు,ఓ, ఎటునాగారం ఐటిడిఏ, ఎల్డీఎం, డి సి ఓ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఆరోగ్య శ్రీ, జిల్లా పరిశ్రమల శాఖలకు ఒకటి చొప్పున దరఖాస్తు వచ్చి నట్లు తెలిపారు.ఈ ప్రజావాణి లో జిల్లా పంచాయతీ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, సంబంధిత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో అక్షరాస్యత వారోత్సవాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30 గం?లకు జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు చేపట్టనున్న 2కె రన్ కార్యక్రమంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఈ నెల 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం
- ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరు



**జనగామ బ్యూరో (జనంసాక్షి ):** ఇంటర్మీడియేట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్య అధికారి శాఖ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరట్ లోని డీఐఈవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్మీడియేట్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. జిల్లాలో (మొదటి, రెండవ) సంవత్సరం కలిపి మొత్తం 9140 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. కావున మొదటి సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు మొత్తం 3166, వొకేషనల్ విద్యార్థులు 1197 మంది పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. అదే విధంగా రెండవ సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు 3578, వొకేషనల్ విద్యార్థులు 1198 మంది పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే హాల్ టికెట్, పెన్, పెన్సిల్, రబ్బర్, ఎగ్జామ్ ప్యాడ్, మాథెమాటికల్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు వివరించారు. నోటు బుక్కులు, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. జిల్లాలో జనగామ మండలానికి (10,) నర్మెట్ట కు ఒకటి, స్టేషన్ ఘనపూర్ కు 3, జాఫర్గడ్ కు ఒకటి, పాలకుర్తి కి ఒకటి, కొడకండ్ల కు ఒకటి, దేవరుప్పుల కు ఒకటి మొత్తం (18) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. https://tsbie.cgg.gov.in వెబ్ సైట్‌లో నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం పరీక్షల కోసం విద్యార్థులు పడే మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు (14416) టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా నిపుణులు తగు సలహాలు, సూచనలు అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | మంగళవారం 27 ఫిబ్రవరి 2024

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### జిల్లా ఎస్పి చందన దీప్తి

**బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి**



**నల్గొండటౌన్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు, వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

**పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్**

**నిమిషం ఆలస్యం అయితే పరీక్ష కేంద్రానికి నో ఎంట్రీ**



**రామన్నపేట,ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 28వ తేదీ నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరిండెంటెట్ శివకోటి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఏ.మురళి సోమవారం తెలిపారు. పరీక్షలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం 28న, ద్వితీయ సంవత్సరం 14 నిర్వహించే పరీక్షలకు 289 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో ప్రథమ సంవత్సరం 138, ద్వితీయ సంవత్సరం 151 మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 8:45 గంటల వరకు విద్యార్థులు కేంద్రాల్లోకి చేరుకోవాలని తెలిపారు.

# టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్




**ఖమ్మం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)** పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలపై విద్యాశాఖ ఇతర శాఖల జిల్లా అధికారులుతో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంత వాతావరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని, జిల్లాలో మొత్తం 70 పరీక్షా కేంద్రాలలో 36578 మంది విద్యార్థులు పరిక్షలు వ్రాయనున్నారని అన్నారు. అలాగే మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఇందుకోసం జిల్లాలో 97 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కేంద్రంలో సి.సి.కేమేరాల నిఘాలో పరీక్షలు కొనసాగుతా యని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించా లన్నారు. మారుమూల గ్రామాలనుండి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయా రూట్లలో అవసరమైన బస్ లను నడపాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలని, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, అలాగే పరీక్షా సమయం పూర్తి అయినా తరువాతనే విద్యార్థులను బయటకు పంపాలన్నారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాలలో అనుమతించరాదనీ సూచించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలనీ ఆదేశించారు. పటిష్ట బందోబస్తు మధ్యన ప్రశ్న, జావాబు పత్రాలను సంబంధిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పరీక్షా సమయాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని, కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలనీ అన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలను నిర్వహించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా?సుబ్బారావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వినోద్, డివిజనల్ పంచాయితీ అధికారి ప్రభాకర్, ఏసిపి సాంబయ్య, వైరా, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్లు సి.హెచ్.వేణు, రవిబాబు, పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ బి.రవికుమార్, ఆర్టిసి డివిజనల్ మేనేజర్, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు సాధించడం ఖాయం..

**సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదు..**

**పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదు..**

**శాసనసభ్యులు మందుల సామేలు**



**తుంగతుర్తి ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని. స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 72 లక్షల నిధులతో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 పైగా పార్లమెంటు స్థానాలు గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం తప్పదన్నారు. ఇప్పటికీ టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఇష్టాను రీతిగా మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వ కూలిపోతుందని మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతాడని చెప్తున్నారని ఇది ఎలా సాధ్యమవుతుందని అన్నారు. ప్రజా బలం కలిగిన ఉమ్మడి నాయకత్వం కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే దమ్ము టిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ప్రభుత్వ కూల్చడానికి ప్రయత్నాలు చేస్తే టిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేటీఆర్ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాదని అంటున్నారని. కేటీఆర్నే ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రిగా కేటీఆర్ ఉంటాడని ముందే ప్రకటిస్తే 39 సీట్లలో 9 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం ధ్యేయంగా పని చేస్తూ ముందుకు పోతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ. రిటినేని ర శ్రీనివాసరావు . మడ్డి కృష్ణమూర్తి. తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు కటకం వెంకన్న. దీప్లా నాయక్ ముత్యాల వెంకన్న. వ్యవసాయ మార్కెట్ డిఎంఓ కేఎన్ శర్మ డి ఈ కరుణాకర్ రెడ్డి. ఏఈ అశోక్ కుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సురేష్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ తెలిపారు. ఈ నెల 26 నుండి మర్చి -2 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా పొదుపు చేయడం అలవాటు చేసుకోండి, ఆర్థిక లాభాలను ఆర్జించండి, సైబర్ స్మార్ట్ అవ్వండి అనే వాల్ పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో లీడ్ బ్యాంక్ మేనేజర్, శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.వినోద్, డి.ఐ.ఇ.ఓ. రవిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుబ్బారావు, ఏసీపీ సాంబయ్య, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## గురుకులాలలో కేజీబీపీ హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలి..

- పరీక్ష సమయంలో హాల్ టికెట్లు ఆపుతున్న
- ప్రైవేటు కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం

**ఖమ్మం ఆర్సి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)** ఈరోజు పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుకులాలు చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్ష సమయంలో ఫ్రీ బస్సులు కల్పించాలి హాల్ టికెట్స్ దగ్గర ఇబ్బంది పెడుతున్న ప్రైవేటు కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగబోతోంది పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులు ఫీజు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని ప్రైవేట్ కార్పొరేట్ యజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారు ఇబ్బందులు పెట్టే కళాశాలపై చర్యలు తీసుకోవాలని వారన్నారు గురుకులం మరియు కేజీవిపి హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలి పరీక్షల సమయంలో విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలి వారు కోరారు అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ విద్యా సంస్థను బలపేతం చేయాలి పకిడిబందిగా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోకుండా ఉంటే పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి జిల్లా నాయకులు జి గోపి రాకేష్ సాగర్ పాల్గొన్నారు.

## బాధితుల ఫిర్యాదుల నుండి ఫిర్యారులను స్వీకరించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రివేన్స్ కార్యక్రమం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు , కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు , భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్దాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ,అధికారులకు ఆదేశించారు.

# మత్స్యకార సొసైటీల బలోపేతానికి కృషి

### నియోజక వర్గాల వారీగా సమావేశాల నిర్వహణ : జిల్లా కలెక్టర్ వెంకట్రావు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో మత్స్యకారుల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంక్ రుణాలు మంజూరుకు సంఘ ప్రతినిధులు, బ్యాంక్ అధికారులను సమన్వయం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులను మత్స్య శాఖకు బదలాయింపు చేయడం వలన అన్ని జిపిలకు ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని జిపి లకు ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. జిపి లలో ఎండిపోయిన చెరువుల రకం లీజు నిబంధనల మేరకు మాఫీ చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని నియోజకవర్గాల్లో మత్స్యకారుల సొసైటీల బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడ కూడా చెరువులు కబ్జాలు కాకుండా ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంఘాల చీఫ్ ప్రమోటర్ బి.శ్రీనివాస్, వివిధ మండలాల సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

### 2కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద 2కె రన్ ను లీడ్ బ్యాంక్ మేనేజర్ చింతల బాపూజీతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుండి సద్దుల చెరువు వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 26 నుండి మార్చి 2 వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తుందని తెలిపారు. పొదుపు ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, సైబర్ క్రైమ్ ల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పలు కార్యక్రమాలు చేపట్టనున్నారని తెలిపారు. ఈ వారంలో ప్రజలకు ఎక్కువగా సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనపరిచే విధంగా బ్యాంక్ అధికారులు పలు కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ మాట్లాడుతూ బ్యాంకులలో గల పలు పథకాలను,పొదుపు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,యువత, ఉద్యోగులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మార్చి 3వ తేదీన జిల్లాలో పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని అనుబంధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 0%--%5 సంవత్సరాల వయస్సు చిన్నారులకు మార్చి 3వ తేదీ వేయనున్న పల్స్‌పోలీయో ఇమ్యున్కెజేషన్ ఏర్పాట్లపై సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 92,511 మంది 5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించడం జరిగిందని,మార్చి 3వ తేదీన వీరందరికి పల్స్‌పోలీయో ఇమ్యున్కెజేషన్ కొరకు 4984 మంది సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 30 అర్బన్ ప్రాంతాల్లో 252, రూరల్ ప్రాంతాల్లో 843, ట్రైబల్ ప్రాంతాల్లో 151 మొత్తం 1246 కేంద్రాలు, 70 మొబైల్ పాయింట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటితో పాటు బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్, జనసమూహాలు అధికంగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి పోలీయో చుక్కలు వేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 3 వ తేదీన జరిగే ఇమ్యున్కెజేషన్ కార్యక్రమంలో మిగిలిన చిన్నారులకు మరుసటి రోజు ఇంటింటికి తిరిగి పోలీయో చుక్కలను వేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డా?సుబ్బారావు, డా?సైదులు, డా?ప్రమీల, డాక్టర్ ప్రశాంత్, జిల్లా పరిషత్ సి.ఇ. వినోద్, డి.ఇ.ఓ. సోమశేఖర్ శర్మ, డి.డి. సోషల్ వెల్ఫేర్ సత్యనారాయణ, ఎస్.ఇ. ట్రాన్స్కో సురేందర్, బి.సి.వెల్ఫేర్ అధికారి జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# “గ్రీవెన్స్ డే”లో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్




**ఖమ్మం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** “గ్రీవెన్స్ డే”లో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి సత్వర చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సత్వర పరిష్కారం కలిగిన దరఖాస్తులు కల్లూరు మండలం ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన తుమ్మల గంగాధరరావు తనకు గల వ్యవసాయ భూములు ఎ.3.13 కుంటలు, నిషేదిత భూములుగా ఉన్న వాటిని తొలగింపుకు సమర్పించిన దరఖాస్తును, తుమ్మల ఝా స్వీకుమారికి సంబంధించిన 38 కుంటల వ్యవసాయ భూమిని నిషేదిత జాబితా నుండి తొలగించాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును, కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగు గ్రామంకు చెందిన పి.గోవిందరావు తనకు గల 18 కుంటల వ్యవసాయ భూమి మిస్సింగ్ జాబితాలో గలదని సమర్పించిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి వెంటనే పరిష్కారం చూపారు. ఖమ్మం నగరం 59వ డివిజన్‌కు దానవాయిగూడెంకు చెందిన వెన్ను సుమతి తాము దానవాయిగూడెం కాలనీ ఇం.నెం.12-3-158/1760/40 నందు నివాసం ఉంటున్నామని తమకు జి.ఓ 58 క్రింద క్రమబద్దీకరించి, ఇంటి పట్టా మంజూరు చేయబడలేదని, దాని కారణంగా విద్యుత్ మీటరు కూడా ఇవ్వడంలేదని ఇంటిపట్టా, విద్యుత్ మీటరు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ మండల తహశీల్దారును ఆదేశించారు. తల్లాడ మండలం కేశవాపురం గ్రామస్తులు తమ గ్రామంలో ఎస్సీ మాదిగ కులముకు చెందిన మాగంటి కమల భర్త ఆదాము కడు బీదవారని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారు తల్లాడను ఆదేశించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంకు చెందిన మండెపూడి బాబు, మండెపూడి సుధాకర్, అన్నదమ్ములు తమకు పాతర్లపాడు రెవెన్యూ సర్వేనెం.183/అ1లో య.3%--%20 కుంటల భూమి తమ తండ్రిగారి నుండి వారసత్వంగా వచ్చినదని, అట్టి భూమి ధరణిలో 0.50 గుంటల భూమి మాత్రమే నమోదు కావడం జరిగినదని, అట్టి భూమిని సర్వేచేసి, తమ భూమికి పట్టాదారు పాస్ బుక్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారును ఆదేశించారు. కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంకు చెందిన పెద్ది కేశవరావు తనకు గట్టుసింగారం రెవెన్యూ నందు సర్వేనెం.332/4 లో ఎ 1.500 కుంటల భూమి రికార్డులో ప్రోహిబ్కెటెడ్ ల్యాండ్‌గా నమోదు కావడం జరిగినదని, అట్టి నిషేధిత జాబితా నుండి తొలగించగలరని సమర్పించిన దరఖాస్తును దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారును ఆదేశించారు. కొణిజర్ల మండలం రాజ్యాతండాకు చెందిన తెజావత్ శోభన్ బాబు, తేజావత్ నాగరాజు తన తండ్రి గారి వద్ద నుండి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు రెవెన్యూలో సర్వేనెం.160అ/2లో ఎ.26 గుంటలు భూమి వచ్చినదని అట్టి భూమిని తమ పేరున వారసత్వ రిజిస్ట్రేన్ చేయాల్సిందిగా కోరగా ఇబ్బందులకు గురి చేయడం జరిగినదని ఇట్టి భూమిని తమపేరున రిజిస్ట్రేషన్ చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మ అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంకు చెందిన యడవల్లి నరేష్‌కుమార్ తనకు తన తండ్రి నుండి వారసత్వంగా మండలపాడు రెవెన్యూ నందు సర్వేనెం.244 నందు ఎ110 కుంటలు భూమి వచ్చినదని అందులో 0.34 కుంటలు విక్రయించగా మిగిలిన 0.16 కుంటలు ఉండగా 0.14 కుంటలు మాత్రమే ఇచ్చియున్నారని సర్వే చేయించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం పెనుబల్లి తహశీల్దారను ఆదేశించారు. “గ్రీవెన్స్ డే”లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సిగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టాటా గ్రూప్ నుంచి మరో ఐపీఓ?




**ముంబయి ఫిబ్రవరి 26 జనం సాక్షి:**
టాటా గ్రూప్ మరో ఐపీఓకి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. విద్యుత్తు వాహన తయారీ కంపెనీ 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్‌ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా 1-2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ 'బిజినెస్‌లైన్' వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపీఓ ఉండొచ్చని సమాచారం. టాటా మోటార్స్‌కు అనుబంధంగా పనిచేస్తున్న టీపీఈఎం దేశంలో అతిపెద్ద విద్యుత్తు వాహన తయారీ సంస్థగా కొనసాగుతోంది. నెక్సన్, టియాగో వంటి వాటిల్లో ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతానికి ప్రయాణికుల వాహన విభాగంలో దేశీయంగా ఈ కంపెనీదే 80 శాతం మార్కెట్ వాటా. 2023 జనవరిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ టీపీజీ నుంచి టీపీఈఎం 1 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. అప్పటికి కంపెనీ విలువ 9.5- 10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే లక్ష్యంలో భాగంగా ఈ మొత్తం సమకూర్చుకుంది. 2023-24లో టాటా మోటార్స్ 53,000 విద్యుత్తు కార్లను విక్రయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష వాహనాల వరకు అమ్ముడవుతాయని అంచనా. 2024 జనవరిలో కంపెనీ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 69 శాతం పుంజుకొని 6,979 యూనిట్లకు చేరాయి. వచ్చే 3 - 4 ఏళ్లలో మొత్తం 10 మోడళ్లలో విద్యుత్తు కార్లను తీసుకురావాలని యోచిస్తోంది. టాటా నెక్సాన్.ఈవీ ధర ఇప్పుడు రూ.14.49 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. టియాగో.ఈవీ రూ.7.9 లక్షల నుంచి లభిస్తోంది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు తగ్గగా.. టియాగోపై రూ.70,000 వరకు రాయితీ ఇస్తోంది. గత ఏడాది టాటా టెక్ ఐపీఓకి వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ గ్రూప్ నుంచి వచ్చిన పబ్లిక్ ఇష్యూ ఇది. అంతా ఊహించినట్లుగానే దీనికి భారీ స్పందన లభించింది. రూ.3042 కోట్ల సమీకరించేందుకు వచ్చిన ఈ ఇష్యూలో 4.5 కోట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా.. 69.4 రెట్ల స్పందన లభించింది. ఒక్కో షేరు ఇష్యూ ధరను రూ.500గా నిర్ణయించగా.. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో రూ.1,200 దగ్గర లిస్టయ్యింది. సోమవారం (2024 జనవరి 26) మధ్యాహ్నం 12:33 గంటలకు షేరు విలువ రూ.1,101 దగ్గర ట్రేడవుతోంది.




## రోజంతా నష్టాల్లోనే సూచీలు

**ముంబయి ఫిబ్రవరి 26 జనం సాక్షి:**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో రోజంతా సూచీలు నష్టాల్లోనే కొనసాగాయి. నిఫ్టీ 21,150 స్థాయిని కోల్పోయింది. సెన్సెక్స్ ఉదయం 73,044.81 పాయింట్ల (క్రితం ముగింపు 73,142.80) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 72,666.82 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 352.67 పాయింట్ల నష్టంతో 72,790.13 వద్ద ముగిసింది. నిఫ్టీ 90.65 పాయింట్ల నష్టంతో 22,122.05 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎల్అండ్‌టీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. పేటీఎం షేరు ఇవాళ 4.99 శాతం మేర లాభంతో రూ.428.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.89గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.19 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2042 వద్ద ట్రేడవుతోంది.

## బైజూస్ విషయం త్వరగా తేల్చండి

### అధికారులకు కేంద్రం ఆదేశం




**దిల్లీ ఫిబ్రవరి 26 జనం సాక్షి:**
ఓ వైపు ఆర్థిక కష్టాలు.. మరోవైపు వాటాదారుల ఒత్తిడితో సతమతమవుతున్న బైజూస్ విషయంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ కంపెనీ ఖాతా పుస్తకాల తనిఖీకి ఆదేశించిన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ..ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. వీలైనంత త్వరగా నివేదిక సమర్పించాలని పేర్కొన్నట్లు ఓ ఉన్నతస్థాయి అధికారి తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. బైజూస్ పేరిట ఎడ్‌టెక్ సంస్థను నడుపుతున్న థింక్ అండ్ లెర్న్ ప్రైవేటు లిమిటెడ్ ఖాతా పుస్తకాలను తనిఖీ చేయాలని హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్‌కు గతేడాది జులైలో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆర్థిక ఫలితాల వెల్లడిని ఆలస్యం చేయడం, కంపెనీ ఆడిటర్‌గా ఉన్న డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్ రాజీనామా వంటి పరిణామాల నేపథ్యంలో అప్పట్లో ఈ ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఆదేశించినట్లు సదరు ఉన్నతాధికారి పేర్కొన్నారు. తనిఖీలకు సంబంధించిన వివరాలను మాత్రం వెల్లడించలేదు. మరోవైపు ఇప్పటికే బైజూస్ ఇతర చిక్కులు ఎదుర్కొంటోంది. కంపెనీ సీఈఓగా ఉన్న రవీంద్రన్‌తో పాటు, బోర్డులో ఉన్న కుటుంబసభ్యులను తొలగించాలని మెజారిటీ వాటాదారులు అసాధారణ సమావేశంలో తీర్మానం చేశారు. వాటాదారులు లేకుండా జరిగిన ఈ సమావేశం చెల్లుబాటు కాదని కంపెనీ పేర్కొంటోంది. ఈజీఎం నిర్ణయం అమల్లోకి రాకుండా కర్ణాటక హైకోర్టు స్టే విధించింది. మార్చి 13 తర్వాత ఈ వ్యవహారంపై ఓ స్పష్టత రానుంది.

# పేటీఎం ఫాస్టాగ్ వాడుతున్నారా..?

**ముంబయి ఫిబ్రవరి 26 జనం సాక్షి:**
పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన ఫాస్టాగ్ వాడుతున్నారా? అయితే, త్వరలో మీరు కొత్తది కొనుగోలు చేయాల్సిందే. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో ఆ ఫాస్టాగ్‌లను మార్చి 15 తర్వాత రీఛార్జి చేయడానికి కుదరదు. అందులో నగదు పూర్తయ్యే వరకే వినియోగించే వెసులుబాటు ఉంది. ఇప్పటికే భారతీయ రహదారుల నిర్వహణ కంపెనీ .. ఫాస్టాగ్ జారీ చేసే అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను తొలగించింది. కాబట్టి పేటీఎం ఫాస్టాగ్స్‌ను వాడుతున్నవారు.. కొత్త వాటికి మారాల్సి ఉంటుంది. కొత్త ఫాస్టాగ్‌కు తొలుత జాయినింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కొంత మొత్తం సెక్యూరిటీ డిపాజిట్ కింద చెల్లించాలి. ఫాస్టాగ్ వద్దనుకున్నప్పుడు ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. ఆపై ఫాస్టాగ్‌ను ఎప్పటికప్పుడు రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది.

### ప్రత్యామ్నాయాలు ఇవీ..

**ఫాస్టాగ్:** జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ స్వయంగా ఫాస్టాగ్‌లను జారీ చేస్తోంది. ఇది ప్రత్యేకంగా ఏ బ్యాంకుకూ అనుసంధానమై ఉండదు. టోల్ ప్లాజాలు, పెట్రోల్ పంపులు వద్ద వీటిని కొనుగోలు చేయొచ్చు. 'మై ఫాస్టాగ్' యాప్ ద్వారా లేదా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ సంస్థల నుంచి కూడా కొనుగోలు చేయొచ్చు.

**ఎస్‌బీఐ ఫాస్టాగ్ :** ప్రభుత్వరంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఫాస్టాగ్‌ను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతుల్లో తీసుకోవచ్చు. ఇందుకోసం వన్‌టైమ్ ఫీజు కింద రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. రూ.200 సెక్యూరిటీ డిపాజిట్ కింద చెల్లించాల్సి ఉంటుంది. రూ.100తో కనీస రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. గరిష్ఠంగా రూ.లక్ష వరకు రీఛార్జి చేసుకోవచ్చు.




**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫాస్టాగ్:** ప్రైవేటు రంగానికి హెచ్‌డీఎఫ్ సైతం ఫాస్టాగ్‌లను జారీ చేస్తోంది. రూ.100 వన్‌టైమ్ ఫీజు కింద చెల్లించాలి. మరో రూ.100 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. రూ.100 నుంచి రూ.లక్ష వరకు ఎంతైనా రీఛార్జి చేసుకోవచ్చు. బ్యాంక్ వెబ్‌సైట్ లేదా దగ్గర్లోని బ్యాంక్ శాఖకు వెళ్లి పొందొచ్చు.

**ఐసీఐసీఐ బ్యాంక్ ఫాస్టాగ్:** ఐసీఐసీఐ ఫాస్టాగ్‌ను బ్యాంక్ వెబ్‌సైట్ ద్వారా గానీ, బ్రాంచ్‌లో గానీ పొందొచ్చు. ఈ బ్యాంక్‌లో జాయినింగ్ ఫీజు రూ.100, సెక్యూరిటీ డిపాజిట్ రూ.200గా ఉంది.

**యాక్సిస్ బ్యాంక్ ఫాస్టాగ్:** ఇతర బ్యాంకుల మాదిరిగానే ఫాస్టాగ్‌కు యాక్సిస్ బ్యాంక్‌లో తొలిసారి రూ.100 చెల్లించాలి. ఆపై సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.200 చెల్లించాలి. బ్యాంక్ వెబ్‌సైట్, బ్యాంక్ శాఖ వద్ద ఫాస్టాగ్‌ను పొందొచ్చు. ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ రూ.100 చెల్లిస్తే ఫాస్టాగ్ జారీ చేస్తుంది. సెక్యూరిటీ డిపాజిట్ రూ.150 చెల్లించాలి. ఇవికాకుండా బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా, ఐడీబీఐ, కోటక్ మహీంద్రా, ఇండస్ ఇండ్, పంజాబ్ నేషనల్ వంటి కమర్షియల్ బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఫాస్టాగ్‌లను జారీ చేస్తున్నాయి. ఆయా బ్యాంక్ వెబ్‌సైట్లలోకి వెళ్లి ఫాస్టాగ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు అన్ని బ్యాంకులూ ఇదే తరహా ఫీజును వసూలు చేస్తున్నాయి.

## పక్షవాతానికి గురైన జెరోదా సీఈఓ నితిన్ కామత్


**దిల్లీ ఫిబ్రవరి 26 జనం సాక్షి:**
ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జెరోదా సహ వ్యవస్థాపకుడు, కంపెనీ సీఈఓ నితిన్ కామత్ అనారోగ్యానికి గురయ్యారు. కొద్ది వారాల క్రితం తనకు పాక్షిక పక్షవాతం వచ్చినట్లు సోమవారం ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 'దాదాపు ఆరు వారాల క్రితం అనూహ్యంగా నేను స్వల్ప పక్షవాతానికి గురయ్యాను. మా నాన్న మరణం, నిద్రలేమి, తీవ్ర మానసిక అలసట, డీహైడ్రేషన్, పనిఒత్తిడి.. వీటిల్లో ఏదైనా నా అనారోగ్యానికి కారణం కావొచ్చు. దీనివల్ల నా ముఖం వంకర తిరిగి చదవడం, రాయడం వంటివి కూడా చేయలేకపోయా. ఇప్పుడు కాస్త నయమైంది. పూర్తిగా కోలుకోవడానికి 3 నుంచి 6 నెలలు పడుతుంది. ఆరోగ్యం, ఫిట్‌నెస్ గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకునే నాకు ఇలా ఎలా జరిగిందని ఆశ్చర్యపోయా. పని ఒత్తిడిని ఎప్పుడు తగ్గించుకోవాలో తెలుసుకోవాలని వైద్యులు చెప్పారు. కాస్త అనారోగ్యంగా ఉన్నా ట్రెడ్‌మిల్‌పై రన్నింగ్ చేయగలుగుతున్నా" అని 44 ఏళ్ల నితిన్ కామత్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫొటోను షేర్ చేశారు. ఆయన ఆరోగ్యం గురించి తెలియగానే ప్రముఖ వ్యాపారవేత్త అష్నీర్ గ్రోవర్ స్పందించారు. "డ్యూడ్.. కాస్త జాగ్రత్తగా ఉండండి. నాకు తెలిసి మీ తండ్రి మరణమే మీ ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపించిఉంటుంది. మా నాన్న చనిపోయినప్పుడు కూడా నాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. కాస్త బ్రేక్ తీసుకోండి" అని సూచించారు. వ్యాపార రంగానికి చెందిన పలువురు ప్రముఖులు కూడా నితిన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.




## ఆ ఉద్యోగ ప్రకటన ఫేక్ నమ్మొద్దు: కేంద్రం


**దిల్లీ ఫిబ్రవరి 26 జనం సాక్షి:**
రైల్వే శాఖలో 4,660 ఉద్యోగాలంటూ చక్కర్లు కొడుతున్న ఓ ప్రకటనపై కేంద్రప్రభుత్వం స్పందించింది. ఆ ఉద్యోగ ప్రకటన నకిలీదని స్పష్టం చేసింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్‌లో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి రైల్వేశాఖ ఏప్రిల్ 15 నుంచి మే 14వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుందని పేర్కొంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాన్ని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఖండించింది. అలాంటి నోటీసు ఏదీ రైల్వే మంత్రిత్వశాఖ విడుదల చేయలేదని పీఐబీ స్పష్టం చేసింది. ఎప్పుడూ వ్యక్తిగత/ ఆర్థికపమైన సమాచారాన్ని షేర్ చేయొద్దని ప్రజలకు సూచించింది. ఆర్‌పీఎఫ్‌లో 452 ఎస్సై, 4,208 కానిస్టేబుల్ పోస్టుల సంఖ్య, వేతనం, వయో పరిమితి, విద్యార్హతలు, ఉద్యోగ నియామక ప్రక్రియ, దరఖాస్తు రుసుం తదితర అంశాలతో కూడిన ఈ నకిలీ ప్రకటనను ఎవరూ నమ్మొద్దని పేర్కొంది.

## జాబిల్లిపై రాత్రిని తట్టుకొని నిలిచిన జపాన్ స్లిమ్..!



జపాన్ మూన్ ల్యాండర్ మరో మైలురాయిని దాటింది. జాబిల్లిపై రాత్రిని తట్టుకొని నిలిచింది. సోమవారం ఉదయం జపాన్ స్పేస్ ఏజెన్సీ (జాక్సా) ఈ విషయాన్ని ఎక్స్‌లో వెల్లడించింది. నిన్న రాత్రి స్లిమ్‌కు ఒక కమాండ్ పంపించగా, దానికి స్పందన వచ్చింది. అది రాత్రి వేళ కూడా కమ్యూనికేషన్ సామర్థ్యాన్ని కాపాడుకున్నట్లైంది అని పేర్కొంది. ఇక్కడ మధ్యాహ్నం వేళ ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతుండటంతో కమ్యూనికేషన్ పరికరాలు వేడెక్కుతాయి. దీనిని దృష్టిలోపెట్టుకొని వాటిని తాత్కాలికంగా నిలిపివేశారు. వేడి తగ్గిన తర్వాత తిరిగి యాక్టివేట్ చేసేందుకు సన్నాహాలు చేశారు. ఈ గ్రహంపై రాత్రి సమయం 14 రోజులు ఉంటుంది. ఆ సమయంలో ఉష్ణోగ్రతలు-200 డిగ్రీలకు పడిపోతాయి. ఎండ అందకపోవడంతో సౌర ఫలకాలు నిరుపయోగంగా మారతాయి. దీంతో బ్యాటరీలు పనిచేయవు. వాస్తవానికి స్లిమ్ జనవరిలో చంద్రుడిపై ఇబ్బందికరంగా ల్యాండ్ అయింది. దీనిని హార్ష్ ల్యాండింగ్‌కు అనువుగా తయారుచేయలేదు. గతంలో చందమామ పైకి వెళ్లిన ల్యాండర్లు 10కి.మీ. వెడల్పైన జోన్‌ను లక్ష్యంగా పెట్టుకోగా.. స్లిమ్ కేవలం 100 మీటర్ల వెడల్పైన ల్యాండింగ్ జోన్‌ను లక్ష్యంగా విధించుకొని, ఆ పరిధిలోనే దిగింది. దీంతో జాబిల్లిని చేరుకున్న అయిదో దేశంగా జపాన్ అవతరించింది. అయితే స్లిమ్ మామూలు స్థితిలో కాకుండా.. తలకిందులుగా ల్యాండ్ అయింది. ఫలితంగా సోలార్ ప్యానెళ్లపై ఎండ పడని స్థితి నెలకొంది. కానీ, ఆ తర్వాత సూర్యుడి గమనం మారడంతో వీటిపై వెలుగు పడటం మొదలైంది. దీంతో కొన్ని ఫొటోలను తీసి భూమికి పంపింది. ఏకంగా 10 శిలలను అది శోధించింది. ఆ తర్వాత మళ్లీ జాబిల్లిపై రాత్రి మొదలుకావడంతో తిరిగి నిద్రావస్థలోకి జారుకొంది. ఇక గతవారం జపాన్ అంతరిక్ష పరిశోధనలో మరో అడుగు ముందుకేసింది. దాని హెచ్3 రాకెట్ విజయవంతంగా చిన్న, మైక్రో ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది.

## అంటార్కిటికా ప్రధాన భూభాగంలో బర్డ్‌ఫ్లూ తొలి కేసు



అంటార్కిటికా ఖండం ప్రధాన భూభాగంలో తొలిసారి బర్డ్‌ఫ్లూ కేసు నమోదైంది. ఈ విషయాన్ని శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. ఇది పర్యావరణ విపత్తుకు దారితీయొచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు. పక్షుల్లో తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యే ఈ వ్యాధి వైరస్‌ను ఫిబ్రవరి 24న అక్కడి శాస్త్రవేత్తలు గుర్తించారు. మృతి చెందిన రెండు స్కువా పక్షుల్లో ఈ లక్షణాలు బయటపడ్డాయి. మనుషుల్లో దాని వ్యాప్తిని నిరోధించేందుకు తగిన రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా(ఏఐ)కు చెందిన టైప్-ఏ వైరస్ 'బర్డ్ ఫ్లూ'గా ప్రాచుర్యం పొందింది. ఇన్‌ఫ్లూయంజా టైప్-ఏలో డజనుకుపైగా రకాలు ఉండగా హెచ్5ఎన్8, హెచ్5ఎన్1 రకాలకు చెందిన బర్డ్ ఫ్లూ మాత్రం పౌల్ట్రీ ఉత్పత్తులైన కోళ్లు, బాతులతో పాటు టర్కీలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. పక్షుల్లో ప్రాణాంతకమైన ఈ హెచ్5ఎన్1 రకాన్ని తొలిసారిగా 1997లో ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. కొన్ని పరిస్థితుల్లో ఇది ఇతర పక్షులు, జంతువులతో పాటు మానవులకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం లేదని తెలిపారు. ఒకవేళ మానవులకు వైరస్ సోకితే సాధారణ ఫ్లూ లక్షణాలే కనిపిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లో బర్డ్ ఫ్లూ వ్యాప్తిని తొలిసారిగా 2006లో గుర్తించారు.

## జాతీయం అంతర్జాతీయం

## యుద్ధం వేళ..పాలస్తీనా ప్రధాని రాజీనామా



పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా చేశారు. గాజాతో పాటు వెస్ట్ బ్యాంకులో హింస తీవ్రమవుతున్న నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌కు రాజీనామా లేఖను అందజేశారు. "గాజా స్ట్రిప్‌పై దురాక్రమణకు సంబంధించి చోటుచేసుకుంటున్న పరిణామాలు, వెస్ట్‌బ్యాంక్, జెరుసలేంలలో హింసాత్మక ఘటనలు తీవ్రమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నా. రాజీనామాను అధ్యక్షుడికి అందజేశాను' అని పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే పేర్కొన్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరు ముగిసిన తర్వాత.. ఇక్కడ రాజకీయ ఏర్పాట్ల గురించి పాలస్తీనియన్లలో ఒక ఏకాభిప్రాయం ఏర్పడటానికి వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అయితే, రాజీనామా ఆమోదంపై అధ్యక్షుడి నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. పాలస్తీనా ఇన్వెస్టిమెంట్ ఫండ్ ఛైర్మన్‌గా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను నూతన ప్రధానిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది. యుద్ధం ముగిసిన తర్వాత గాజా ప్రాంతాన్ని పాలించే రాజకీయ వ్యవస్థ నిర్మాణంపై ఇప్పటికే ప్రయత్నాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందుకోసం పాలస్తీనా అథారిటీని పునర్వ్యవస్థీకరించాలని అమెరికా భావిస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే అంశంపై పాలస్తీనా అధ్యక్షుడిపై అగ్రరాజ్యం నుంచి తీవ్ర ఒత్తిడి ఉందనే వాదన ఉంది. పాలస్తీనా అథారిటీలో సంస్కరణలు చేపట్టాలంటే అనేక అడ్డంకులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ప్రధాని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# పంజాబ్ ప్రావిన్సు తొలి మహిళా సీఎంగా మరియం నవాజ్

**లాహోర్ ఫిబ్రవరి 26 జనం సాక్షి:**
పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సు తొలి మహిళా ముఖ్యమంత్రిగా మరియం నవాజ్ (50) ఎన్నికయ్యారు. పాక్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ కుమార్తె అయిన మరియం..జనాభాపరంగా, రాజకీయంగా ఎంతో కీలకమైన పంజాబ్ ప్రావిన్సు సీఎంగా బాధ్యతలు చేపట్టడం విశేషం. ప్రస్తుతం ఆమె పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం కోసం పంజాబ్ అసెంబ్లీలో ఓటింగ్ జరిగింది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీ మద్దతు కలిగిన సన్నీ ఇత్తెహాద్ కౌన్సిల్ చట్టసభ సభ్యులు వాకౌట్ చేయడంతో పీఎంఎల్ఎన్ తరఫున మరియం విజయం ఖాయమైంది. అనంతరం గవర్నర్ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పంజాబ్ ముఖ్యమంత్రిగా ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. తండ్రి నవాజ్ షరీఫ్, బాబాయ్ షెహబాజ్ షరీఫ్‌ల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. 'దేశ చరిత్రలో మొదటిసారి పంజాబ్ ముఖ్యమంత్రిగా ఓ మహిళ ఎన్నికయ్యారు. పంజాబ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా మరియం నవాజ్ షరీఫ్ రికార్డు సృష్టించారు' అని పేర్కొంటూ పీఎంఎల్ఎన్ పార్టీ ట్వీట్ చేసింది. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మరియం మాట్లాడుతూ.. తన తండ్రి (నవాజ్ షరీఫ్) గతంలో కూర్చున్న స్థానంలో తాను కూర్చోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళా నాయకత్వం భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆకాంక్షించిన ఆమె.. ఎవరిపైనా తాను ప్రతీకారం తీర్చుకోనని అన్నారు.



ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో టీమిండియా ఘనవిజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. 192 పరుగుల లక్ష్య చేధనలో ఒకానొక దశలో 120 పరుగులకే సగం వికెట్లు కోల్పోయినప్పటికీ యువ బ్యాటర్లు శుభ్‌మాన్ గిల్(52), ధృవ్ జురేల్(39) అద్వితీయ పోరాటంతో టీమిండియాకు విజయాన్ని అందించారు. కెప్టెన్ రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ విజయంతో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1 తేడాతో రోహిత్ సేన కైవసం చేసుకుంది. అంతేకాకుండా స్వదేశంలో వరుసగా 17వ టెస్ట్ సిరీస్ విజయాన్ని నమోదుచేసింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి టీమిండియాను గెలిపించిన ధృవ్ జురేల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ విజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో టీమిండియా తమ రెండో స్థానాన్ని పదిలపరచుకుంది.

# సాత్విక్-చిరాగ్ శెట్టి జోడీకి గోల్డ్!

దుబాయ్‌లో జరుగుతున్న బ్యాడ్మింటన్ ఏషియా చాంపియన్‌షిప్స్-చిరాగ్ శెట్టి జోడి సరికొత్త చరిత్ర సృష్టించింది. అల్ నసర్ క్లబ్‌లో షేక్ రషీద్ బిన్ హమ్దాన్ ఇండోర్ హాల్‌లో జరిగిన ఫైనల్‌లో ప్రపంచ నంబర్ 8 ర్యాంకర్లయిన మలేసియాకు చెందిన యెన్ సిన్-టెయో ఈ యి జంటపై ప్రపంచ నంబర్ 6 జోడీ అయిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడి చారిత్రక విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.
బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు ఇది రెండో స్వర్ణం పతకం. అంతకుముందు 1965లో దినేశ్ ఖన్నా పురుషుల సింగిల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. మళ్లీ ఇన్ని దశాబ్దాల తర్వాత భారత్ స్వర్ణం కైవసం చేసుకుంది. చారిత్రక విజయం సాధించిన ఈ జోడీపై భారత బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు హిమంత బిశ్వ శర్మ ప్రశంసల జల్లు కురిపించింది. ఈ జోడీకి రూ. 20 లక్షల ప్రైజ్‌మనీని ప్రకటించారు.

# సొంతగడ్డపై జైత్రయాత్ర




## అదరగొట్టిన గిల్, జురెల్..

- హైదరాబాద్ టెస్టులో ఓడినా, వరుసగా 3 టెస్టుల్లో విజయం
- ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం
- అదగొట్టిన భారత యువ ఆటగాళ్లు

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా కైవసం చేసుకుంది. నాలుగో టెస్టులో 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విజయానికి మరో 70 పరుగులు అవసరమైన దశలో 5 వికెట్లు కోల్పోయిన భారత్‌ను.. శుభ్‌మన్ గిల్, ధ్రువ్ జురెల్‌ను ఆదుకున్నారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టుకు విజయాన్ని అందించారు. దీంతో ఐదు మ్యాచ్‌లు సిరీస్‌లో భారత్.. నాలుగు మ్యాచ్‌లు ముగేసి సరికే 3-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి మ్యాచ్‌లో భారత్ గెలిచినా, ఓడినా, డ్రా చేసుకున్నా సిరీస్ వశమైనట్లే. నాలుగో టెస్టులో బాధ్యయుతంగా ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఆటగాడు, వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.
ఓవర్ నైట్ స్కోరు 40/0తో నాలుగో రోజు ఆట ప్రారంభించిన టీమిండియా.. ఓ దశలో 84/0తో నిలిచింది. అయితే స్వల్ప వ్యవధిలో రోహిత్ శర్మ (55), యశస్వి జైశ్వాల్ (37), రజత్ పటీదార్ (0), రవీంద్ర జడేజా (4), సర్ఫరాజ్ ఖాన్ (0)లు ఔట్ కావడంతో 120 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. విజయానికి ఇంకా 72 పరుగులు అవసరమైన దశ అది. మిగిలిన స్పెషలిస్టు బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, ధ్రువ్ జురెల్‌లు మాత్రమే. దీంతో వీరిద్దరి ఔట్ చేసి మ్యాచ్‌ను లాగేసుకోవాలని ఇంగ్లాండ్ భావించింది. కానీ, ఇంగ్లాండ్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ.. ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. అబేధ్యమైన 6వ వికెట్‌కు 72 పరుగులు జోడించిన ఈ యంగ్ బ్యాటర్లు.. టీమిండియాకు సిరీస్ విజయాన్ని అందించారు. శుభ్‌మన్ గిల్ (52), ధ్రువ్ జురెల్ (39) నాటౌట్‌లుగా నిలిచారు. సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టు మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా ప్రారంభం కానుంది. ఇప్పటికే సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది. దీంతో ఈ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది.

**జట్టు స్కోర్లు:**
ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: 353 ఆలౌట్
భారత్ తొలి ఇన్నింగ్స్: 307 ఆలౌట్
ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్: 145 ఆలౌట్
భారత్ రెండో ఇన్నింగ్స్: 192/5

సొంతగడ్డపై తమకు తిరుగలేదని భారత జట్టు మరోసారి చాటింది. రాంచీలో జరిగిన నాలుగో టెస్టులో రోహిత్ సేన అద్భుత విజయం సాధించింది. హ్యాట్రిక్ విజయంతో టీమిండియా టెస్టు సిరీస్ కైవసం చేసుకుంది. దాంతో, స్వదేశంలో రికార్డు స్థాయిలో 17వ టెస్టు సిరీస్ ఖాతాలో వేసుకుంది. బజ్ బాల్ ఆటతో ప్రత్యర్థులను వణికించిన ఇంగ్లండ్‌కు రాంచీలో భారత జట్టు తొలి సిరీస్ ఓటమిని రుచి చూపించింది. టర్నింగ్ పిచ్‌పై యువ ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్(52 నాటౌట్), ధ్రువ్ జురెల్(39 నాటౌట్)లు స్టోక్స్ సేనకు పరీక్ష పెట్టారు. క్రీజులో పాతుకుపోయిన ఈ ఇద్దరూ కీలక ఇన్నింగ్స్ ఆడడంతో 192 పరుగుల ఛేదనలో 5 వికెట్ల తేడాతో భారత్ విజయ ఢంకా మోగించింది. ఉప్పల్ టెస్టు ఓటమి తర్వాత పుంజుకున్న రోహిత్ బృందం సంచలన ప్రదర్శనతో వరుసగా మూడు మ్యాచుల్లో బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లండ్‌కు చెక్ పెట్టింది. స్వదేశంలో వరుసగా 17వ సిరీస్ విజయం నమోదు చేసింది. మ్యాచ్ గెలిచిన అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో కోచ్ రాహుల్ ద్రవిడ్, జట్టు సభ్యులంతా సంబురాల్లో మునిగిపోయారు. వరుసగా మూడో విజయంతో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పట్టికలో టీమిండియా రెండో స్థానం పదిలం చేసుకుంది.

# రెండో మ్యాచ్‌లో అయినా బోణీ కొడతరా?

### యూపీతో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో తొలి మ్యాచ్‌ను పరాజయంతో ప్రారంభించిన ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్‌లు ఈ సీజన్‌లో తొలి విజయం నమోదుచేయడం కోసం బరిలోకి దిగాయి. గత సీజన్ రన్నరప్‌గా బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడగా, మరోవైపు యూపీ వారియర్స్ సైతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో ఆఖర్లో తడబడి సీజన్‌ను ఓటమితో ఆరంభించింది. ఈ రెండు జట్లు నేడు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. యూపీ వారియర్స్ ఫస్ట్ బ్యాటింగ్ చేయనుంది. యూపీ సారథి అలిస్సా హీలి, ఢిల్లీ సారథి మెగ్ లానింగ్ ఇద్దరూ ఆస్ట్రేలియాకే చెందినవారు కావడం గమనార్హం. ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో ఆఖరి బాల్‌కు ఐదు పరుగులు చేయాల్సి ఉండగా ఢిల్లీ క్యాపిటల్స్ ఆల్ రౌండర్ అలీస్ క్యాప్సీ వేసిన బంతిని సజన సాజీవన్ సిక్సర్ కొట్టడంతో విజయం సాధించింది. ఇక ఆర్సీబీతో మ్యాచ్‌లో స్వల్ప లక్ష్యాన్ని (158) ఛేదించే క్రమంలో 17 ఓవర్ల దాకా తమ వైపు (127-4)నకే ఉన్న మ్యాచ్‌లో యూపీ బ్యాటర్లు తడబడ్డారు. మూడు ఓవర్లలో ఆ జట్టు ఆలౌట్ అయి ఓటమిని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో మాత్రం అలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూసుకోవాలని ఢిల్లీ, యూపీ భావిస్తున్నాయి.



### స్టార్ ఆల్ రౌండర్ రీఎంట్రీ

భారత క్రికెట్ అభిమానులకు శుభవార్త. వన్డే వరల్డ్ కప్ సందర్భంగా గాయపడ్డ టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా.. నాలుగు నెలల విరామం తర్వాత మళ్లీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు.. ఐపీఎల్ - 2024 ఆరంభానికి ముందు అతడు.. ముంబై వేదికగా జరుగుతున్న డీవై పాటిల్ టీ20 కప్ -2024లో రీఎంట్రీ ఇచ్చాడు. వన్డే వరల్డ్ కప్ - 2023లో భాగంగా పూణే వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తూ కాలికి గాయమైన హార్దిక్.. కీలక సిరీస్‌లకు దూరమైన విషయం తెలిసిందే. ఎడమ కాలి మడమకు గాయం కావడంతో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకున్న పాండ్యా..

# అది నేనే..! నువ్వేం పీకలేవు పో..

### విహారితో గొడవపడిన క్రికెటర్ రియాక్షన్..




ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)లో మరోసారి రాజకీయం రచ్చ మొదలైంది. రంజీ ట్రోఫీలో ఆ జట్టును క్వార్టర్స్‌కు చేర్చిన సీనియర్ క్రికెటర్ హనుమా విహారి రాజీనామాతో ఏసీఏ మరోసారి చర్చనీయాంశమైంది. జన్మలో మళ్లీ ఆంధ్రా క్రికెట్ జట్టు తరఫున ఆడనని విహారి చెప్పడం.. 17వ ఆటగాడి పైన తాను అరిచానని అతడిపై ఏసీఏ తీసుకున్న చర్యలపై ఆవేదన వ్యక్తం చేస్తూ విహారి కెప్టెన్సీ పగ్గాలతో పాటు ఆంధ్రా జట్టు నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించాడు. అయితే ఇంతకీ విహారితో గొడవపడ్డ క్రికెటర్ ఎవరబ్బా..? అని నెటిజన్లు వెతుకుతుండగా ఆంధ్రా యువ క్రికెటర్ కె.ఎన్. పృథ్వీరాజ్.. ఈ సస్పెన్స్‌కు తెరదించుతూ 'అది నేనే.. మీరు వెతుకుతున్న మనిషిని నేనే' అంటూ స్టేటస్ పెట్టాడు. ఇందులో పృథ్వీరాజ్ విహారిపై 'నువ్వు ఏమీ పీకలేవు మిస్టర్ సో కాల్డ్ ఛాంపియన్' అంటూ నిప్పులు చెరిగాడు.
విహారి పోస్టు వైరల్ అయిన కొద్దిసేపటికే పృథ్వీరాజ్ ఇన్‌స్టా వేదికగా స్పందిస్తూ.. 'అందరికీ హలో.. మీరు కామెంట్ బాక్స్‌లలో వెతుకుతున్న వ్యక్తిని నేనే. అయితే మీరు విన్నది మాత్రం వాస్తవం కాదు. ఆట కంటే ఎవరూ ఎక్కువ కాదు. నా వరకు అన్నింటికంటే గౌరవం ముఖ్యం. వ్యక్తిగత దాడులు, అభ్యంతరకర భాషను ఎవరూ సహించరు. ఆ రోజు ఏం జరిగిందో అందరికీ తెలుసు. నువ్వు ఇంతకుమించి ఏమీ పీకలేవు మిస్టర్ సో కాల్డ్ ఛాంపియన్.. ఈ సింపతీ గేమ్స్ ఎన్ని కావాలనుకుంటే అన్ని ఆడుకో..' అని స్టేటస్‌లో రాసుకొచ్చావు. అయితే ఈ స్టేటస్ తర్వాత విహారి కూడా ఆరోజు (విహారి - పృథ్వీరాజ్‌ల వివాదం జరిగిన రోజు) ఏం జరిగిందో టీమ్ మొత్తానికి తెలుసు' అని అందరు ప్లేయర్లు సంతకాలు చేసిన పేపర్‌ను షేర్ చేయడం గమనార్హం.

# దయచేసి నాపేరు వాడుకోకండి

### రాజకయీ నేతలకు మోహన్‌బాబు సూచన

నటుడు మోహన్‌బాబు ఎప్పుడూ ముక్కుసూటిగా ఉంటారు. నిర్మొమమాటంగా మాట్లాడుతారు. ఏ రాజకీయ పార్టీ వారైనా తన పేరును స్వప్రయోజనాల కోసం వాడుకోవద్దని సీనియర్ నటుడు ఎం.మోహన్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో తన పేరును రాజకీయంగా కొందరు వినియోగించుకుంటున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మోహన్ బాబు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. 'మనం అనేక రకాల భావాలున్న వ్యక్తుల ప్రపంచంలో జీవిస్తున్నాము. ఎవరి అభిప్రాయాలు వారివి. అది వారి వారి వ్యక్తిగతం. చేతనైతే నలుగురికి సాయపడటంలోనే మనం దృష్టి పెట్టాలిగానీ సంబంధం లేని వారిని రాజకీయ పార్టీలలోకి వారి వారి అనుబంధం సంస్థల్లోకి తీసుకురావడం బాధాకరం. నాకు అందదండగా ఉన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తూ శాంతి సౌభ్రాతృత్వాన్ని వ్యాపింపజేయడంలో అందరూ బద్ధులై ఉందామని కోరుకుంటున్నాను. నా విజ్ఞప్తిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరిస్తున్నాను' అని మోహన్ బాబు లేఖలో పేర్కొన్నారు.

# మారిషస్‌లో ఎంజాయ్ చేస్తున్న అనుపమ

టాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని మలయాళ కుట్టి అనుపమ పరమేశ్వరన్.తన కర్లీ హెయిర్‌తో, చబ్బీ లుక్స్‌తో టాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులు, ఫాలోవర్లను సంపాదించుకుంది. కార్తికేయ 2తో బ్లాక్ బస్టర్ హిట్టు ఖాతాలో వేసుకున్న ఈ భామ.. ఇటీవలే ఈగల్ సినిమాలో నటించి మెప్పించింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ సినిమాలు చేస్తుంది. ఇక త్వరలో టిల్లు స్క్వేర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ భామ.. షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి వెకేషన్‌కు చెక్కేసింది. తాజాగా మారిషస్ టూర్‌కు వెళ్లిన వీడియోను అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మారిషస్ అడవుల్లో రోప్ డైవింగ్, సైకిల్ తొక్కడం, కార్ రేస్, బోటింగ్, బీచ్‌లు సెలయేళ్ల వద్ద ఫుల్ గా ఎంజాయ్ చేస్తూ సాహసాలు చేసింది. అంతేకాకుండా అడవిలో ఉన్న జంతువులను పలకరిస్తూ.. ప్రకృతిని ఆస్వాదించింది. తాజాగా ఈ అడ్వెంచర్‌నంతా వీడియో రూపంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. కాగా ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# 1న విడుదల కాబోతున్న మా ఊరి రాజారెడ్డి



నిహాన్, వైష్ణవి కాంబ్లే జంటగా రవి బాసర దర్శకత్వంలో ఆర్ ఎస్ మూవీ మేకర్స్ పై రజిత రవీందర్ , ఎర్ర, సునీత వెంకటరమణ అయిత నిర్మాతలుగా నిర్మిస్తున్న చిత్రం మా ఊరి రాజారెడ్డి. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ కి మంచి స్పందన లభిస్తోం ది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. మార్చ్ 1న గ్రాండ్‌గా ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ.. మా ఊరి రాజారెడ్డి అనే సినిమా స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిని గుర్తుకు చేసేలా ఉంటుం ది. ఆయన అంచలంచెలుగా రాజకీయాల్లో ఒక నిష్ణాతుడైన ముఖ్యమంత్రిగా ఎదిగిన కథను మన ముందుకు తీసుకొస్తున్నారు. ఆయన మంచిత నానికి నిదర్శనంగా ఈ చిత్రాన్ని నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించిన వాళ్లు, సాంకేతిక నిపుణులం తా నిర్మల్ ప్రాంతం వాళ్ళవడం నిజంగా ఆనందదాయకం అన్నారు. నేడు తెలంగాణలో నిర్మల్, అదిలాబాద్, వరంగల్ లాంటి ప్రదేశాల్లో చాలా అద్భుతమైన లొకేషన్స్, వాటర్ ఫాల్స్, అటవీ ప్రాంతాలు ఉన్నాయన్నారు. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత వెంకటరమణ మాట్లాడుతూ.. మా ఊరి రాజారెడ్డి సినిమాని నిర్మల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో చిత్రీకరించామని, ఖచ్చితంగా ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుందని, ప్రేక్షకుల ఆశీస్సులు మాపై ఉండాలన్నారు. హీరోయిన్ వైష్ణవి మాట్లాడుతూ.. ఇది నాకు మొదటి సినిమా అని.. మా పేరెంట్స్ ని నెమ్మదిగా ఒప్పించి ఇండస్ట్రీలోకి వచ్చానని.. నన్ను ఈ క్యారెక్టర్‌కి సెలెక్ట్ చేసుకున్నందుకు కృతజ్ఞతలని, కచ్చితంగా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంద ని.. మీ అందరి ఆశీస్సులు మాపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. కో డైరెక్టర్ రవీంద్ర సిద్దార్థ మాట్లాడుతూ.. నేను పూరి జగన్నాథ్ గారికి వీరాభిమానినని.. మా డైరెక్టర్ ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ చేసి మధ్యలో వదిలేస్తే. సెకండ్ షెడ్యూల్ నేను పూర్తి చేశానన్నారు. హైదరాబాదులో ఉండే వాళ్ళకే కాకుండా టాలెంట్ అన్నిచోట్ల ఉంటుందని.. మేం నిర్మల్ నుంచి వచ్చామన్నారు. మాలాంటి దర్శకులని ప్రోత్సహించాలని కోరుకుంటున్నా అన్నారు. మీ అందరి సపోర్ట్ ఎప్పుడు మాపై ఉండాలని ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.



సినిమా

## యానిమల్ విజయాన్ని ఆశ్వదించలేకపోయా

'యానిమల్' సినిమా నటిగా కూడా రష్మికను మరో మెట్టుపైన నిలబెట్టింది. ఆ సినిమా సాధించిన విజయం కూడా సామాన్యమైన విజయం కాదు. దాదాపుగా వెయ్యికోట్ల రూపాయలు గ్రాస్ వసూళ్లను రాబట్టింది. బాలీవుడ్‌లో విజయాలను అందుకోవడం చాలామంది హీరోయిన్ల కల. మరి ఆ కల నిజమైనా.. ఆ ఆనందాన్ని ఆస్వాదించలేక పోవడంపై రష్మిక ఇటీవల సోషల్‌మీడియాలో మాట్లాడింది. 'మా'యానిమల్' పై ప్రశంసలు కురిశాయి. డబ్బులు కూడా అంతకంటే బాగా కురిశాయి. అయితే.. ఆ విజయాన్ని ఎంజాయ్ చేయలేకపోయాను. కనీసం ప్రమోషన్స్‌లో కూడా ఎక్కువగా పాల్గొనలేకపోయాను. దానికి కారణం ఒప్పుకున్న ప్రాజెక్టులే. నేను చేస్తున్న సినిమాలన్నీ ప్రతిష్టాత్మకమైనవే. ఆ సినిమాల షూటింగులకోసం రాత్రింబవళ్లూ ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి. అందుకే 'యానిమల్' టీమ్‌తోపాటు అభిమానుల్ని కూడా మిస్ అయ్యాను. ఆ లోటును నా రాబోయే సినిమాలు భర్తీ చేస్తాయని భావిస్తున్నాను. అభిమానుల ప్రేమ ఇచ్చేంత సంతోషం నాకు ఏదీ ఇవ్వదు' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా..

# సైన్స్ ఫిక్షన్ మూవీగా ప్రభాస్ కల్కి




సలార్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా టైటిల్‌పై ఇంట్రెస్టింగ్ న్యూస్ పంచుకున్నాడు దర్శకుడు నాగ్ అశ్విన్. ఈ సినిమాకు 'కల్కి 2898 ఏడీ' అని పెట్టినప్పటినుంచి ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ టైటిల్ 'కల్కి 2898 ఏడీ' అని పెట్టడానికి గల కారణాన్ని నాగ్ అశ్విన్ వెల్లడించారు.
ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తవుతుంది. గతంతో మొదలై ఫ్యూచర్‌తో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టాం. ఈ సినిమాలో మొత్తం 6000 ఏండ్ల మధ్య జరిగే కథను చూపించబోతున్నాం. దానికి తగ్గట్లు ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. అంటూ నాగ్ అశ్విన్ వెల్లడించాడు. ఈ సినిమా మే 9న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. అత్యంత భారీ బ్జడెట్‌తో వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్, దీపిక పదుకొణెళి, దిశా పటానీ, పశుపతి లాంటి సూపర్‌స్టార్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# 22న వస్తోన్న రోటి కపడా రొమాన్స్




టాలీవుడ్ యువ నటులు హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్ నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోటి కపడా రొమాన్స్' . ఈ సినిమాకు విక్రమ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావ ుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ పెయిన్ ఆఫ్ 'రోటీ కపడా రొమాన్స్' పేరిట ఫిబ్రవరి 27న స్పెషల్ వీడియో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రం మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, వంటి యూత్ ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన లక్కీ మీడియా సంస్థ అధినేత బెక్కెం వేణుగోపాల్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. సృజన్ కుమార్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు.

## సోనీ ఝులక్ దిఖలా జాలో శ్రీరామచంద్ర

ఇండియన్ ఐడల్(2010) విన్నర్ శ్రీరామ చంద్ర గురించి తెలియని వారు లేరు. సంగీతమే శ్వాసగా కెరీర్ ప్రారంభించిన ఆయన ఎనిమిదేళ్ల వయసు నుంచే పాడటం ప్రారంభించారు. ఎన్నో సంగీత పోటీల్లో పాల్గొని ట్రోఫీలు అందుకున్నారు. తెలుగులో విజయవంతమైన చిత్రాలకు పాటలు పాడిన ఆయన 2010లో ఇండియన ఐడల్ కాంపిటీషన్లో పాల్గొని విజేతగా గెలిచి తెలుగు వారి సత్తా చాటారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
27 ఫిబ్రవరి 2024

# క్రైస్తవులపై దాడులు రాజ్యాంగ విరుద్ధం

- మత మైనారిటీలకు రక్షణ కల్పించాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**గద్వాల, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** రామరాజ్యం పేరుతో మతోన్మాద గుండాలు క్రైస్తవులపై దాడులకు పాల్పడడం రాజ్యాంగ విరుద్ధమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. జన్వాడలో క్రైస్తవులపై జరిగిన దాడిని ఖండిస్తూ వాయిస్ ఆఫ్ ఆల్ క్రిస్టియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం గద్వాలలో ఏర్పాటు చేసిన నిరసనసభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఒకవైపు రామరాజ్యం పేరుతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూనే మరోవైపు బిజెపి అనుబంధ సంస్థలైన ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ లాంటి మతోన్మాద గుండాలు క్రైస్తవులపై పాశవికంగా దాడులు చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. రాముడు అందరి దేవుడు అయితే దేశంలో మత మైనారిటీలపై ఎందుకు దాడులు జరుగుతున్నాయన్న ఆయన రాజ్యాంగం లేకుంటే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేవాడా అని ప్రశ్నించారు. జన్వాడలో ఒక వర్గంపై ఆర్ఎస్ఎస్ మూకలు మతం పేరుతో క్రైస్తవులు, దళితులపై వ్యూహాత్మకంగానే దాడులకు పాల్పడ్డార న్నారు. జన్వాడలో క్రైస్తవులపై జరిగిన దాడి చుండూరు, కారంచేడు లాంటిదేనని అన్నారు. ప్రజాస్వామ్య,లౌకిక దేశంలో కుల, మతపరమైన దాడులు క్షమించరాని నేరంగా పరిగణించారు. రాజ్యాంగంలో అధికరణ 25 ద్వారా కల్పించిన మతపరమైన హక్కులకు కాపాడి, మైనారిటీలకు రక్షణ కల్పించాలన్నారు. జన్వాడలో క్రైస్తవులపై పాశవిక దాడులు జరిగి 18 గంటలైనా నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదని విమర్శించారు. దాడుల్లో తీవ్రంగా గాయపడిన బాధితులపై జాలి చూపించాల్సిన పోలీసులు అక్కడ నిందితులపై చూపారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. క్రైస్తవులపై జరిగిన దాడులను ఏ పార్టీ నేతలు ఖండించలేదన్నారు. దాడులపై అసెంబ్లీలో చర్చ జరగలేదన్నారు.మత మైనారిటీలపై జరిగే అన్ని దాడులు రాజ్యాంగ వ్యతిరేకమన్న ఆయన గుడి,చర్చి, మసీద్ మత ప్రచారకులపై జరిగే దాడులను ఎస్పీ బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రార్థన మందిరలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ సుదర్శన్ అబ్రహం, బిషప్ ఎం వసంత కుమార్ బీఎస్పీ నాగర్ కర్నూలు పార్లమెంట్ ఇంఛార్జి ఎం.సి కేశవరావు, జిల్లా అధ్యక్షుడు అధికుర్ రెహమాన్ పాస్టర్లు శేషగిరి రావ్,చంద్రశేఖర్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిలిండర్‌కు ముందుగా పూర్తి డబ్బులు చెల్లించాల్సిందే!



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చినప్పుడు ఆ మొత్తాన్ని వినియోగదారులు ఖాతాల్లో జమ చేసిన విధంగానే గృహలక్ష్మి పథకం (రూ.500కే గ్యాస్ సిలిండర్) కింద ఎంపికైన లబ్దిదారులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) పద్ధతిలో రీయింబర్స్ చేయనుంది. లబ్దిదారులకు ఇచ్చే సబ్సిడీని లెక్క కట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (ఓఎంసీ)లకు అందజేస్తే, సిలిండర్ రీఫిల్ సమయంలో లబ్దిదారులు డబ్బులు మొత్తం చెల్లించిన తర్వాత ఆయిల్ కంపెనీలు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా డేటాబేస్ ప్రకారం రూ 500 పోను మిగిలిన మొత్తాన్ని నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.

అలాగే తెల్ల రేషన్ కార్డ్ ఉండి, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. దీనికి నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను ఖరారు చేసింది. దీని ఆధారంగా లబ్దిదారులను గుర్తిస్తారు. అర్హత గల కుటుంబం గత మూడేళ్లలో వినియోగించిన సిలిండర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటారు. దాని ఆధారంగానే లెక్క కట్టి ఆ మేరకు సబ్సిడీ ఇస్తారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు, తెల్లరేషన్ కార్డుల ఆధారంగా ప్రభుత్వం 40 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించింది. వీరు మూడేళ్లలో వినియోగించిన సిలిండర్ల సగటు ఆధారంగా ఏటా మూడు నుంచి ఐదు సిలిండ పథకం వర్తించనుంది. కాగా రాష్ట్రంలో కోటి 20 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. రాష్ట్రంలో ఉజ్వల పథకం కింద ఇప్పటికే సుమారు 10 లక్షల కుటుంబాలకి కేంద్ర ప్రభుత్వం నెలకు సుమారు రూ.300లకు పైగా సబ్సిడిఅందిస్తోంది. ఇప్పుడు వీరిని కూడా మహాలక్ష్మి పథకం కిందికి తీసుకురానున్నట్టు సమాచారం.

# పారా ట్రాక్ సైక్లింగ్‌లో భారత్‌కు నాలుగు స్వర్ణాలు

- 16కు చేరిన పతకాల సంఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** న్యూఢిల్లీలోని ఐజీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న 43వ సీనియర్, 30వ జూనియర్ ఏషియన్ ట్రాక్, 12వ పారా ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగో రోజు నాలుగు బంగారు పతకాలు, ఒక రజతం, కాంస్య పతకాలు సాధించారు. ఈరోజు విజేతలు అర్షద్ షేక్ (సీ2 కేటగిరీ) 2 బంగారు పతకాలు, మూడు కిలోమీటర్ల పర్స్యూట్‌లో ఒకటి, ఓన్మియమ్‌లో ఒకటి గెలుపొందారు. జ్యోతి గదేరియా (సీ2 కేటగిరీ) రెండు బంగారు పతకాలు, మూడు కిలోమీటర్ల పర్స్యూట్‌లో ఒకటి, ఓన్మియంలో ఒకటి, ఆర్యవర్ధన్ మూడు కిలోమీటర్ల పర్స్యూట్‌లో ఒక రజతం, ఓన్మియంలో పవన్ కుమార్ కాంస్య పతకం సాధించారు. సోమవారం సాధించిన పతకాలతో ఇప్పటివరకు భారత్ సాధించిన పతకాలు 16కు చేరాయి. ఇందులో ఎనిమిది స్వర్ణాలు, ఆరు రజతాలు, రెండు కాంస్య పతకాలున్నాయి.





# స్త్రీ శక్తి అత్యంత శక్తివంతమైనది

- అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** స్త్రీ శక్తి అన్ని శక్తులలో అత్యంత శక్తివంతమైనదని, ఈ శక్తి ఇంటిని, సమాజాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని, ప్రపంచాన్ని మార్చగలదని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్‌లోని సన్ సిటీలోని కేకే కన్వెన్షన్‌లో సోమవారం మహిళా శక్తి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ మహిళలు నాయ కత్వం వహించే చోట ఫలితాలు స్థిరంగా, సానుకూలంగా ఉంటాయ న్నారు. ఇవి మానవాళికి ఎంతో ప్రయోజన కరంగా ఉంటాయని చెప్పారు. ఇంట్లో మహిళలు ఉల్లాసంగా ఉంటే, ఆ ఉత్సాహం కుటుంబం అంతా ఉంటుందన్నారు. ఆ శ్రేయస్సు, వివేకం భౌతిక సంపదను మించిన సంపద అవుతుందన్నారు. గత ఏడాది భారతదేశం జీ20 సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చిందన్నారు. జీ20 అతి ముఖ్యమైన అంశం జీ20 ఎంపవర్ అని, ఇది మహిళలపై దృష్టి సారించిందని తెలిపారు. జీ20 దేశాలలో మహిళా సాధికారత సమూహాలు ఉన్నాయని చెప్పారు. మహిళా శ్రామిక శక్తిని మెరుగుపరచడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. జీ20 సాధికారతకు చైర్‌గా ఉన్నానన్నారు. మొదటి సమావేశంలో మహిళలు ఇంటి వద్ద లేదా కార్యాలయంలో దాదాపు 24/7 ఎక్కువ భాగం పనిలో ఉంటారన్న వాస్తవాన్ని చెప్పానన్నారు. కష్టపడి పనిచేసే మహిళలను ఆదుకోవడం సమాజం బాధ్యత అన్నారు. ప్రస్తుతం మహిళలు కార్యాలయంలో కేవలం 23 శాతం మంది మాత్రమే ఉన్నారని చెప్పారు. 5 శాతం కంటే తక్కువ మహిళా సీఈవోలు ఉన్నారన్నారు. పురుషులు, మహిళలు చేసే ఒకే పనికి కూడా స్త్రీకి తక్కువ వేతనం లభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివక్షతను అధిగమించడానికి మహిళలకు సమాన అవకాశాలు, సరసమైన పని వాతావరణం కోసం మద్దతు, ప్రోత్సాహం అవసరమని తెలిపారు.

# క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కోసం ప్రత్యేక దృష్టి

- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ
- జిహెచ్ఎంసి ని సందర్శించిన కేరళ రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌ల బృందం



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా రూపొందించడానికి ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ నగర పాలక సంస్థ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. కేరళ రాష్ట్రం మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్ లు మొత్తం 58 మంది బృందం జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేయడానికి సోమవారం హైదరాబాద్ కు వచ్చారు. ఈ సందర్భంగా వారు జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని, కమిషనర్ రోనాల్డ్ రోస్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్ ప్లానింగ్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా రూపొందించే దిశగా చర్యలు చేపట్టామని, అందులో సత్ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ జిహెచ్ఎంసి అమలు చేసిన వినూత్న పథకాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు నగర అభివృద్ధికి చేపట్టిన ఆయా కార్యక్రమాలను కమిషనర్ వివరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ, సి అండ్ డి వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లు, వేస్ట్ రీసైక్లింగ్ మెటీరియల్, తదితర అంశాలపై వివరించారు. జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ ప్రతిరోజు స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో ఇంటింటి నుండి చెత్తసేకరణ చేస్తున్నారని, ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలిస్తున్నారని, దాంతో వర్మి కంపోస్టు తయారీ అవుతుందన్నారు. ప్యారా నగర్ లో మరొక డంపు యార్డు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భవన నిర్మాణ వ్యర్థాలు (సి అండ్ డి) రెండు ప్లాంట్లను ఏర్పాటు చేశామని, మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు ఆ రెండు ప్లాంట్ లు త్వరలో రీసైక్లింగ్ ప్రారంభం అవుతాయని, అయినప్పటికీ సి అండ్ డి సేకరణ చేస్తున్నట్లు వివరించారు. జిహెచ్ఎంసిలో 6 జోన్లు, 30 సర్కిల్లు ,150 వార్డులు ఉన్నాయని, ముఖ్యంగా జిహెచ్ఎంసి ఆదాయ వనరులను బిల్డింగ్ పర్మిషన్ లు, ఇంటి పన్ను, ప్రకటన లు, ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా ఆదాయం వస్తున్నదని, వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టిన నాలా అభివృద్ధి పనుల ద్వారా వరద ముంపు చర్యలపై వివరించారు. ఎస్ ఎన్ డి పి పథకం అమలు చేస్తూ నిధులు కూడా జిహెచ్ఎంసి సమకూర్చుకొని వరద ముంపు లేకుండా చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. జిహెచ్ఎంసిలో ఎస్ ఎన్ డి పి ప్రాజెక్టు ను మొదటి విడత లో వెయ్యి కోట్లతో ఏర్పాటు చేశామని, రెండో విడత 6 జోన్లకు సంబంధించి ఎస్ ఎన్ డి పి ప్రాజెక్ట్ కు రూ.2141 కోట్లతో ప్రతిపాదించినట్లు తెలిపారు. దేశంలో ఏ మున్సిపాలిటీలో లేని విధంగా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు, వర్షాకాలంలో సంభవించే వరద సమయంలో,అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు నగరంలో ఈదురు గాలులకు చెట్లు విరిగినప్పుడు, భవనాలు కూలిపోయినప్పుడు, ఇతర ప్రమాదాల సమయంలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సేవలు అందిస్తున్నదని తెలిపారు. అర్బన్ బయో డైవర్సిటీ, పార్కుల అభివృద్ధి, ట్రీ పార్క్ లు, కాలనీ పార్కుల ఏర్పాటు తదితరాలను వివరించారు. హైదరాబాద్ నగరానికి శానిటేషన్ లో జాతీయస్థాయిలో అందుకున్న అవార్డుల గురించి తెలిపారు. స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, తదితర విషయాలపై కేరళ బృందం అడిగిన ప్రశ్నలకు మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్ వారికి వివరించారు. అనంతరం కేరళ బృందం జిహెచ్ఎంసి లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేరళ రాష్ట్రంలో జనాభా, ఆర్థిక వృద్ధి, అక్షరాస్యత తో తమ మున్సిపాలిటీలలో చేపట్టే బెస్ట్ ప్రాక్టీసెస్ కార్యక్రమాలను వారు వివరించారు. ఈ సందర్భంగా వారు మేయర్ ను, కమిషనర్, అధికారులను, కౌన్సిల్ సభ్యులను తమ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని ఆహ్వానించారు. హైదరాబాద్ నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఆదాయ వనరులు,బాగున్నాయని, అదేవిధంగా చూడదగ్గ నగరాలలో హైదరాబాద్ నగరం ఒకటని హైదరాబాద్ సందర్శన తమకు ఆనందాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నారు.



# మంథని రైతులకు సాగునీరు అందించాలి

- డి - 83 కెనాల్ నుంచి నీటి విడుదల పెంచాలి
- సీఈ సుధాకర్ రెడ్డి ని ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** ఎస్సారెస్పీ డి- 83 కెనాల్ నుంచి నీటి విడుదల పెంచి ఎస్సారెస్పీ టేలండ్ ప్రాంతమైన తమ మంథని ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని సీఈ సుధాకర్ రెడ్డి ని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. డి - 83 కెనాల్ నుండి గుండారం, కమాన్ పుర్, రామగిరి, ముత్తారం,మంథని మండలాల గ్రామాల రైతుల పొలాలకు వెంటనే మంగళవారం ఉదయం వరకు సాగు అందించాలని చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డిని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డి - 83 పై నుండి వదిలే వాటర్ ను అక్కడక్కడ మోటర్లు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మోటర్లు పెడుతున్నట్లు తెలిసినందున ఎలాంటి పర్మిషన్ లేని మోటర్లకు కరెంట్ కట్ చేసి అయినా తమ మంథని ప్రాంత చివరి ఆయకట్టు రైతులకు నీళ్లు అందించాలని సిఈ ని ఆదేశించారు.

# తెలంగాణలో 17 ఎంపీ సీట్లు గెలిపించండి

- రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం
- బీజేపీది గాడ్ పాలిటిక్స్, రాహుల్‌ది పబ్లిక్ పాలిటిక్స్
- కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి




**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రజలతోపాటు..దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కోరారు. కాంగ్రెస్ పాలనతోనే దేశం ప్రశాంతంగా ఉంటుందన్నారు. గాంధీభవన్‌లో ఆయన సోమవారం మాట్లాడారు. బీజేపీ ది జేబులు నింపే అజెండా.. కాంగ్రెస్ ది పేదల కడుపు నింపే అజెండా అని అన్నారు. బీజేపీ 420 పార్టీ.. ఆ పార్టీపై చిటింగ్ కేసు పెట్టాలని అన్నారు. భారత్ జోడో లో కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకున్నారన్నారు. ఇప్పుడు న్యాయ యాత్ర పేరుతో యాత్ర కొనసాగుతోందన్నారు. బీజేపీ ఎప్పుడూ మతాన్ని రెచ్చగొట్టడమే చేస్తోందని, రాహుల్ గాంధీ ఎప్పుడూ మతాన్ని రాజకీయం చేయరని తెలిపారు. బీజేపీ పుట్టిన తర్వాతనే దేవుళ్ళను మొక్కుతున్నట్టు క్రియేట్ చేస్తోందని, ఇది బీజేపీ దిగజారుడు రాజకీయమని ఉద్ఘాటించారు. దేవుడి గుడి కూడా రాజకీయానికి వాడుకోవాలని బీజేపీ చూస్తోందన్నారు. దేవుడి గురించి మాట్లాడే బీజేపీ నేతలు పెట్రోల్, డీజిల్, నిత్యవసర ధరల గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. ధరల పెరుగుదలపై మాట్లాడే ధైర్యం కిషన్ రెడ్డికి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని కోరారు. 17 ఎంపీ సీట్లు గెలుచుకోవాలన్నారు. హైదరాబాద్ ఎంపీ సీటును కూడా గెలిపించాలని మైనార్టీ సోదరులను కోరారు. అప్పుడే పాతబస్తీ ప్రజలకు మంచిరోజులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేస్తే.. పెట్రో, డీజిల్ ధరలు తగ్గుతాయన్నారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత బీజేపీ ఎప్పుడో విస్మరించిందన్నారు. అయోధ్య గుడి ప్రారంభం.. కూడా ఎన్నికల ముందు పెట్టుకున్నారన్నారు. ఏడాది ముందు ఎందుకు గుడి ప్రారంభం పెట్టుకోలేదని ప్రశ్నింఆచరు. ఓట్ల కోసమే అయోధ్య రామ మందిరం ప్రారంభించారన్నారు.

కాంగ్రెస్ లో సీఎం అభ్యర్థి ని ముందే ప్రకటించే సంప్రదాయం లేదన్నారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే సీఎం ఎంపిక జరుగుతుందన్నారు. కేటీఆర్ తండ్రి చాటు కొడుకని, కాంగ్రెస్ గురించి ఆయనకేం తెలుసునని ప్రశ్నించారు.

# ఎంపీగా పోటీ చేస్తా

- పార్టీ కోసం కష్టపడ్డా
- ఖమ్మం నుంచి పోటీ చేయాలని క్యాడర్ కోరుతోంది



**హైదరాబాద్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** ఎంపీగా పోటీ చేస్తానని, పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని పీసీసీ మాజీ చీఫ్ వి.హనుమంత రావు అన్నారు. గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నానని తెలిపారు. ఖమ్మం ప్రజలపై జరిగిన ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేశానని తెలిపారు. ఖమ్మం నుండి పోటీ చేయాలని అక్కడి క్యాడర్ తనను అడుగుతున్నారని, పార్టీ కోసం తన కంటే ఎక్కువ కష్టపడ్డ వాళ్ళు ఉన్నారా? అని ప్రశ్నించారు. ఇండియాలో నాకంటే ఎక్కువ తిరిగే నాయకుడు ఉన్నారా? అని ప్రశ్నించారు. రేవంత్ పై తనకు నమ్మకం ఉందన్నారు. తానేం తప్పు చేశానో, తనను ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలని కోరారు. కొత్తగా వచ్చిన వాళ్ళు టికెట్లు అడిగితే నా లాంటి సీనియర్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులన్నీ తొలగించాలని, లాస్ట్ టైం కూడా తనకు అన్యాయం జరిగిందని తెలిపారు.

మోదీకి సముద్రం లోపలికి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైం లేదని, ఏం ఉద్దరించారని సంకల్ప యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. రాముడ్ని తామే పుట్టించామని సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారని, దేవుడి పేరుపై ఓట్లు సంపాదించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని తెలిపారు. బీజేపీ నేతలు భాష మార్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రధాని మణిపూర్ వెళ్ళాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని గుడికి రానివ్వడం లేదు. గుడులు మీ అయ్య జాగీర్లా? అని ప్రశ్నించారు.

# అడ్మిన్ అడిషనల్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రవి

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ అదనపు డీసీపీ గా ఎన్. రవి సోమవారం భాద్యతలు చేపట్టారు. జోగులాంబ గద్వాల్ అడిషనల్ గా విధులు నిర్వహిస్తున్న అదనపు డీసీపీ రవి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ గా బాధ్యతలు స్వీకరించారు. 1991 పోలీస్ విభాగంలో చేరి ఎస్. ఐ, సి. ఐ గా మెదక్ జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించగా, డి ఎస్ పి గా సంగారెడ్డి, హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో పనిచేసారు. గత ఏడాది అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు.సిపి ని మర్యాద పూర్వకంగా కల్సిన అదనపు డీసీపీ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన రవి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు.



Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105